అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

మంగళవారం 31-1-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 30 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

బీబీసీ డాక్యుమెంటరీ నిషేధంపై పిటిషన్లు విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పైనా, 2002లో గుజరాత్ అల్లర్లపైనా రూపొందించిన బీబీసీ డాక్యుమెంటరీని దేశంలో నిషేధించడంపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులతో ఇచ్చిన ట్వీట్లను తొలగించడాన్ని సవాల్ చేస్తూ సీనియర్ జర్నలిస్ట్ ఎన్ రామ్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ...5లో

అదానీ జాతీయవాద దోపిడి



అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ తీవ్ర విమర్శలు

- మోసాన్ని దాచి పెట్టలేరని వ్యాఖ్య
- సుప్రీంకోర్టు పర్యవేక్షణలో అత్యున్నత విచారణ జరపాలి : సీపీఐ(ఎం)

న్యూఢిల్లీ : అదానీ గ్రూపు జాతీయవాదాన్ని అడ్డుపెట్టుకుని దోపిడికి పాల్పడుతుందని అమెరికన్ సంస్థ హిండెన్‌బర్గ్ విమర్శలు గుప్పించింది. అదానీ తన సంపద పెరుగుదలను భారత విజయానికి ముడిపెడుతున్నారని తెలిపింది. హిండెన్‌బర్గ్ గత వారం విడుదల చేసిన నివేదికను అదానీ గ్రూపు ఖండిస్తూ.. పలు వివరణలు ఇచ్చే ప్రయత్నం చేసింది. దీనిపై హిండెన్‌బర్గ్ సోమవారం తీవ్రంగానే స్పందించింది. అదానీ గ్రూపు సమాధానంతో ఏకీభవించడం లేదని, అసలు చాలా ప్రశ్నలకు సమాధానమే చెప్పలేదని తెలిపింది. జాతీయవాదంతో తాము లేవనెత్తిన ప్రతీ ప్రధాన ఆరోపణలకు సమాధానం ఇవ్వకుండా కప్పిపుచ్చలేరనీ, మోసాన్ని అడ్డుకోలేరని ఘాటుగా పేర్కొంది. తమ నివేదికలో 82 ప్రశ్నలడిగితే అందులో 62 ప్రశ్నలకు అదానీ గ్రూప్ సమాధానాలు చెప్పలేదని వెల్లడించింది. మరోవైపు అదానీ గ్రూపు ఇచ్చిన వివరణను ఇన్వెస్టర్లు విశ్వసించలేదు. దీంతో వరుసగా మూడో సెషన్‌లో కూడా అదానీ కంపెనీల షేర్లు నేల చూపులు చూశాయి. సోమవారం సెషన్‌లో అమ్మకాల ఒత్తిడితో అదానీ గ్రూపు కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.1.53 లక్షల కోట్లు కరిగిపోయింది.

"భారత జెండాను అడ్డు పెట్టుకుని అదానీ గ్రూపు దేశాన్ని క్రమపద్ధతిలో దోచుకుంటుంది. జాతీయవాదం పేరుతో దేశాన్ని కాజేస్తుంది. అదానీ గ్రూపు తన వేగవంతమైన, ఆకర్షణీయమైన అభివృద్ధి, ఛైర్మన్ గౌతం అదానీ సంపద ...5లో

గవర్నర్ ప్రసంగంతోనే బడ్జెట్ సమావేశాలు

హైకోర్టుకు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం

- బడ్జెట్‌పై ఆమోదముద్రకు గవర్నర్ తరపు న్యాయవాది అంగీకారం
- హైకోర్టులో ఇరువురు న్యాయవాదుల మధ్య ఏకాభిప్రాయం
- పిటిషన్‌ను వెనక్కి తీసుకున్న రాష్ట్ర సర్కారు



నవతెలంగాణ -హైదరాబాద్

గవర్నర్ ప్రసంగంతోనే ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన బడ్జెట్‌పై రాజ్యాంగానికి లోబడి అనుమతులిస్తామని గవర్నర్ తరపు న్యాయవాది అంగీకారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ తరపు న్యాయవాదులు ఏకాభిప్రాయానికి రావడంతో ఈ పిటిషన్‌పై విచారణను ముగిసినట్టు హైకోర్టు ప్రకటించింది. 2023-24 ఏడాదికి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు గవర్నర్ అనుమతిచ్చేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ...2లో

నేటి నుంచి సెంట్రల్ బడ్జెట్

ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం, ఆర్థిక సర్వే

- రేపు నిర్మలమ్మ పద్దు
- అఖిలపక్ష సమావేశానికి కాంగ్రెస్ గైర్హాజరు
- అదానీ వల్ల ఎల్ఐసీకి జరిగిన నష్టాన్ని లేవనెత్తిన ప్రతిపక్షం
- ప్రతి అంశంపై చర్చకు సిద్ధం : కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



న్యూఢిల్లీ : నేటి (మంగళవారం) నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించింది. అఖిలపక్ష సమావేశంలో అదానీ కంపెనీ వల్ల ఎల్ఐసీకి జరిగిన నష్టాన్ని, చైనా అంశాన్ని, బీబీసీ డాక్యుమెంటరీ నిషేధం, కుల ఆధారిత జన గణనకు ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో నిబంధనల ప్రకారం ప్రతి అంశాన్ని చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామనీ, సభా కార్యక్రమాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాల మద్దతును కోరుతున్నామని ప్రభుత్వం కోరింది. అఖిలపక్ష సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, ప్రహ్లాద్ జోషి, పియూష్ గోయల్, అర్జున్ రామ్ మేఘ్ వాల్, వి.మురళీధరన్, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, టీఎంసీ నేతలు సుదీప్ బందోపాధ్యాయ, సుఖేందు శేఖర్ రాయ్, సీపీఐ(ఎం) నేతలు ఎలమారం కరీం, పిఆర్ నటరాజన్, డీఎంకే నేత టిఆర్ బాలు, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా, వైసీపీ నేత వి.విజయసాయి రెడ్డి, బీఆర్ఎస్ నేతలు కె. కేశవరావు, నామా నాగేశ్వరరావు, ఆర్‌జేడీ నేత మనోజ్ ఝా, ఆప్ నేత సంజయ్ సింగ్, జేడీయూ నేత రామ్ నాథ్ ఠాకూర్, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది సహా ప్రతిపక్ష పార్టీలకు చెందినవారు హాజరయ్యారు. అఖిలపక్ష సమావేశంలో 27 పార్టీలకు చెందిన 37 మంది నేతలు పాల్గొన్నారు. అయితే కాంగ్రెస్ రాజ్యసభ, లోక్‌సభ నేతలు జమ్మూ కాశ్మీర్‌లో భారత్ జోడో యాత్ర ముగింపు కార్యక్రమంలో ఉండటంతో సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరూ హాజరు కాలేదు.

సమావేశ అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియాతో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పార్లమెంట్‌లో ప్రతి అంశాన్ని చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సభ సజావుగా సాగేందుకు ప్రతిపక్షాల సహకారం కోరుతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నేత ఎలమారం కరీం, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్, ఆర్జేడి నేత మనోజ్ కుమార్ ఝా, డీఎంకే ఎంపి టిఆర్ బాలు తదితరులు అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికలో ...5లో

ప్రజల జీవనోపాధులపై దాడులను నిరసిస్తూ

ఫిబ్రవరిలో నిరసన కార్యాచరణ

త్రిపురలో స్వేచ్ఛగా ఎన్నికలకై చర్యలు : సీపీఐ(ఎం) పిలుపు



కోల్‌కతా : త్రిపురలో స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు జరిగేలా అక్కడ ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలనీ, త్రిపుర ప్రజలకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ, కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా భారత కమ్యూనిస్టు (మార్క్సిస్ట్) పార్టీ కేంద్ర కమిటీ పిలుపిచ్చింది. ప్రజల జీవనోపాధులపై కొనసాగుతున్న దాడులను నిరసిస్తూ ఫిబ్రవరి చివరి వారంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యాచరణ చేపట్టాలని పిలుపిచ్చింది. ఈ నెల 28, 29 తేదీల్లో కోల్‌కతాలో సమావేశమైన పార్టీ కేంద్ర కమిటీ పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం ఒక ప్రకటన విడుదల చేసింది.

అదానీ గ్రూప్‌పై ఆరోపణలు

అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణలపై ఉన్నత స్థాయి విచారణ తప్పనిసరి. ఈ విచారణను సుప్రీం కోర్టు రోజువారీ ప్రాతిపదికన పర్యవేక్షించాలి. విచారణ పూర్తయి, వాస్తవాలు వెల్లడయ్యేవరకు భారతదేశ, ప్రజల ప్రయోజనాలు పరిరక్షించబడాలి. ఎల్ఐసికి చెందిన ...2లో

గ్రేగోల్డ్ పరిశ్రమలో ప్రమాదం

ఇద్దరు మృతి .. ఒకరికి గాయాలు

- మూడు నెలల్లో రెండో ప్రమాదం
- మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కార్మిక సంఘాల ఆందోళన
- న్యాయం చేస్తామన్న యాజమాన్యం

వివరాలు 5లో..



నా యాత్ర ప్రజల కోసమే

బీజేపీ నాయకులు ఇలా చేయలేరు.. వారికి భయం

- యాత్ర లక్ష్యం నెరవేరింది
- 'భారత్ జోడో' ముగింపు సభలో రాహుల్
- పాల్గొన్న మల్లిఖార్జున ఖర్గే, ప్రియాంక, ప్రతిపక్ష పార్టీల నాయకులు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర ముగింపు సభ కాశ్మీర్‌లో జరిగింది. కాంగ్రెస్ అగ్రనాయకులు మల్లిఖార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా, పలువురు ప్రతిపక్ష పార్టీల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భారీగా మంచు వర్షం కురుస్తున్నప్పటికీ దానిని లెక్క చేయకుండా వేలాది మంది కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు, మద్దతుదారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కురుస్తున్న మంచులోనే ...5లో



కార్మిక వ్యతిరేక విధానాలపై


ఉధృత పోరు

ఆగస్టు 9న రాష్ట్రాల్లో మహా ధర్నా

- 2023 పోరాటాల సంవత్సరం
- ఏడాది చివరిలో జాతీయ సమ్మె
- జాతీయ కన్వెన్షన్‌లో కార్మిక సంఘాల నేతలు పిలుపు



న్యూఢిల్లీ : తీవ్ర స్థాయిలో కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఆందోళనలను ఉధృతం చేసేందుకు కేంద్ర కార్మిక సంఘాలు సిద్ధమయ్యాయి. కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించేందుకు సర్వశక్తులూ ఒడ్డాలని నిర్ణయించాయి. సార్వత్రిక ఎన్నికలకు ఏడాది మాత్రమే సమయం ఉన్నందున 2023 పోరాటాల సంవత్సరంగా మారనుందని స్పష్టం చేశాయి. లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి. ప్రభుత్వ రంగ సంస్థల విక్రయాలను నిలిపివేయాలనీ, కార్మికులకు హాని కలిగించే విధానాలను ఉపసంహరించుకోవాలనీ, ఉద్యోగ స్థిరత్వాన్ని నిర్ధారించాలనీ, సార్వత్రిక పెన్షన్‌ను కోరుతూ ఆందోళనలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నాయి. సోమవారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్ అనెక్స్‌లో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, ఏఐయూటీయూసీ, సేవా, టీయూసీసీ, ఏఐసీసీటీయూ, ఎల్పిఎఫ్, యూటీయూసీ నేతృత్వంలో జాతీయ కన్వెన్షన్ జరిగింది. మహాత్మాగాంధీకి ఘన నివాళులర్పించడంతో కన్వెన్షన్ ప్రారంభమైంది. ఆగస్టు 9న క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయిలో మహాపడవ్‌ను కార్మిక సంఘాలు నిర్వహించనున్నాయని కన్వెన్షన్ ప్రకటించింది. మహా ధర్నాకు ముందు జిల్లా, పంచాయతీ స్థాయిల్లో సమావేశాలు, జాతాలు, పాదయాత్రలు నిర్వహించనున్నారు. ఏడాది చివరిలో జాతీయ సమ్మె కూడా నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు కె. హేమలత (సీఐటీయూ), బినయ్ విశ్వం (ఏఐటీయూసీ), అమిత్ యాదవ్ (ఐఎన్‌టీయూసీ), ...5లో



సీసీటీవీ ట్యాంపరింగ్‌పై కేసు నమోదు

స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

- ఆన్‌లైన్ మూల్యాంకనంతో ఎన్నో ప్రయోజనాలు
- ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిట్టల్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్య కమిషనర్ కార్యాలయం నుంచి డేటా చోరీకి పాల్పడేందుకు సీసీటీవీ ట్యాంపరింగ్ జరిగినట్టు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిట్టల్‌తెలిపారు. సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్ విద్య కమిషనర్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంటర్ పరీక్షల మూల్యాంకనాన్ని కంప్యూటరైజ్‌డ్ చేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలుంటాయని తెలిపారు. తొందరగా ఫలితాలు రావడంతో పాటు రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ కూడా వేగంగా చేయవచ్చని తెలిపారు. తొలి దశలో ఆర్ట్స్, కామర్స్, లాంగ్వేజెస్‌ను ఆన్‌లైన్ మూల్యాంకనం చేపడుతామనీ, రెండేండ్లలో సైన్స్ సబ్జెక్టులను సైతం అందులోకి చేర్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. కొంత మంది అవగాహన లేని, అర్హత లేని వ్యక్తులు చేసే తప్పుడు ప్రచారంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురి కావద్దని ...5లో

ప్రజల జీవనోపాధులపై దాడులను నిరసిస్తూ

ఫిబ్రవరిలో నిరసన కార్యాచరణ



(మొదటిపేజీ తరువాయి)

దాదాపు రూ.80వేల కోట్లు అదానీ కంపెనీల్లో పెట్టుబడులుగా పెట్టారు. అదానీ గ్రూపు జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న అన్ని రుణాల్లో దాదాపు 40శాతం ఎస్‌బీఐ ద్వారా తీసుకున్నవే. కోట్లాదిమంది భారతీయులు తమ భవిష్యత్ భద్రత కోసం జీవితకాలం దాచుకున్న పొదుపు మొత్తాలను ఎల్‌ఐసీ, ఎస్‌బీఐల్లో పెట్టారు. హిండెన్‌బర్గ్ నివేదిక వెలుగు చూసినప్పటి నుంచి స్టాక్ మార్కెట్‌లో అదానీ గ్రూపుల పెట్టుబడుల సమీకరణ ఏకంగా 5వేల కోట్ల డాలర్లకు పైగానే పడిపోయి నందున, ఈ ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రజల జీవితకాలపు పొదుపు మొత్తాలను ధ్వంసం చేయడానికి, ఇది దారి తీయరాదు. సీపీఐ(ఎం) ఇతర లౌకిక ప్రతిపక్ష పార్టీలతో సమన్వయం చేసుకుని రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అదానీ అంశాన్ని లేవనెత్తుతుంది.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ

మాంద్యం ధోరణులు ఉధృతమవుతుండడంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ తడబడడం కొనసాగుతోంది. ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోందని ప్రభుత్వం ప్రచారాలు, ప్రకటనలు చేస్తున్నప్పటికీ, భారతదేశ ఉత్పాదక సామర్థ్యాలను పెంచేలా పెట్టుబడులు పెరగడం లేదు. అంటే ఉపాధి కల్పన స్తబ్దుగా వుందని అర్థమవుతోంది. క్షీణించకపోయినా మరింతగా దారిద్ర్యం, ఇబ్బందులు పెరగడానికి దోహదపడుతోంది.

అభ్యంతరకర రీతిలో అసమానతల విస్తరణ

40శాతానికి పైగా ప్రజల సంపదంతా కేవలం ఒక ఒక్క శాతం మంది దగ్గర పోగు పడిందంటూ 'సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్ : ది ఇండియా సప్లి మెంట్' శీర్షికతో విడుదల చేసిన ఆక్స్‌ఫామ్ నివేదిక పేర్కొంది. దేశంలో 10 మంది సుసంపన్నుల మొత్తం సంపద 2022లో రూ.27.52 లక్షల కోట్లు వుంది. 2021తో పోలిస్తే ఇది 32.8శాతం ఎక్కువ. కిందిస్థాయిలోని 50 శాతం మంది జనాభా వద్ద కేవలం 3శాతం సంపద మాత్రమే నెలకొంది. 2020లో మొత్తం శత కోటీశ్వరుల సంఖ్య 102గా వుండగా, 2022లో ఈ సంఖ్య 166కి పెరిగింది. దీనికి పూర్తి విరుద్ధంగా దాదాపు 23కోట్ల మంది ప్రజలు దారిద్ర్యంలో మగ్గుతున్నారు. ఈ సంఖ్య ప్రపంచంలోనే అత్యధికం. భారతదేశంలోని తిరోగమన పన్నుల వ్యవస్థను ప్రస్తావిస్తూ, అత్యున్నత స్థాయిలోని 10శాతం మందితో పోలిస్తే దిగువున గల 50శాతం మంది జనాభా ఆదాయ శాతంగా పరోక్ష పన్నుపై ఆరు రెట్లు ఎక్కువగా చెల్లిస్తున్నారని ఆ నివేదిక పేర్కొంది. ఆహారం, ఆహారేతర నిత్యావసరాల నుండి వసూలు చేసిన మొత్తం పన్నుల్లో దిగువ 50శాతం మంది 64.3శాతం చెల్లిస్తున్నారు. మోడీ ప్రభుత్వం సంపన్నులకు ఇస్తూ వస్తున్న పన్ను రాయితీలను సవరించాల్సిన సమయం ఆసన్నమైంది. సంపద పన్ను, వారసత్వపు పన్నులను ప్రవేశపెట్టాలి. అన్ని నిత్యావస రాలపై ముఖ్యంగా ఆహార ఉత్పత్తులపై జీఎస్టీని రద్దు చేయాలి.

పదును తేలుతున్న మతోన్మాద ధోరణులు

మతోన్మాద ధోరణులను మరింత పదును తేల్చడానికి వివిధ మార్గాల్లో ఉధృతంగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. తమ రాష్ట్రాల్లో ఉమ్మడి పౌర స్మృతి అమలుతో ముందుకు సాగుతామని బీజేపీ పాలిత రాష్ట్రాలు ప్రకటించాయి. దీని వెనుకనే ముస్లిం పర్సనల్ లాను రద్దు చేయాలంటూ కఠినమైన వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఇప్పటికే లవ్ జిహాద్ లేదా గో సంరక్షణ పేరుతో ముస్లిం మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటూ బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలన్నీ చట్టాలను రూపొందించాయి. స్వచ్ఛందంగా మత మార్పిడి, మతాంతర వివాహాలను నిషేధిస్తూ అందులో షరతులు రూపొందించారు. విద్యా సంస్థల్లో ముస్లిం విద్యార్థులపై ప్రమాదకరమైన రీతిలో విద్వేష ప్రచారం ఉధృతమవుతోందన్న వార్తలు కూడా పెరుగుతున్నాయి. ముస్లిం మైనారిటీల మౌలిక రాజ్యాంగ హామీలను తిరస్కరిస్తూ అభ్యంతరకరమైన రీతిలో మతోన్మాద దృక్పథాన్ని ఉత్తరప్రదేశ్ బీజేపీ ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తోంది. ఇటీవలే, ఉత్తరప్రదేశ్‌లోని బరేలి జిల్లాలో ప్రఖ్యాతి చెందిన ఉర్దూ ప్రార్థనా గీతాన్ని పాడుతున్న పిల్లలను ఆ స్కూలు ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని ఉత్తర బస్తర్ జిల్లాలో క్రైస్తవులపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. బలవంతంగా మత మార్పిడులు జరుగుతున్నాయని సాకుగా చూపిస్తూ దాడులకు పాల్పడ్డారు. కానీ వాస్తవాలు పరిశీలించగా అది నిజం కాదని తేలింది.

బలవంతంగా మత మార్పిడి జరిగిన కేసు ఒక్కటి కూడా లేదని వెల్లడైంది. క్రైస్తవ కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకుని, దాడులకు పాల్పడాలన్న ఎజెండాను వారు ఇక్కడ అనుసరించారని, అలాగే ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీల ప్రాపకంలో బజరంగ్ దళ్ చేపట్టిన 'ఘర్ వాపసీ'ని ఆమోదించేలా వారిపై ఒత్తిడి తీసుకువచ్చారని స్పష్టమవుతోంది. ముఖ్యంగా మహిళలు, పిల్లలపై హింసతో నేరపూరిత దాడులు జరిగాయి. అంతర్జాతీయ టోర్నమెంట్‌ల్లో పతకాలు గెలుచుకున్న మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అటు ప్రభుత్వం లేదా ఇటు పార్టీ ఎవరూ కూడా ఆయనపై ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. బిల్కిస్ బానో కేసులో దోషుల యావజ్జీవ శిక్షను తగ్గించిన వెంటనే 2014 జూన్‌లో పూనేలో మొహిసిన్ షేక్ కేసులో అల్లర్లకు పాల్పడిన 21మంది నిందితులనూ నిర్దోషులుగా విడిచిపెట్టారు. హిందూత్వ శక్తులు ఈ చర్యను స్వాగతించాయి. దీన్ని సవాలు చేస్తూ పై కోర్టులో పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం ఇంతవరకు పిటిషన్ దాఖలు చేయలేదు.

దెబ్బ తింటున్న న్యాయ వ్యవస్థ స్వేచ్ఛ

తమకు అనుకూలంగా వ్యవహరించే న్యాయ వ్యవస్థ వుండాలని కోరుకుంటున్న ప్రభుత్వం, సుప్రీం కోర్టు, హైకోర్టు కొలీజియంలు సిఫార్సు చేసిన వివిధ పేర్లకు ఆమోద ముద్ర వేయడంలో జాప్యం చేయడం లేదా తిరస్కరించడం ద్వారా హైకోర్టులు, సుప్రీం కోర్టుకు న్యాయమూర్తుల నియామకాల్లో జోక్యం చేసుకుంటోంది. అత్యున్నత న్యాయ స్థానం ప్రభుత్వానికి లొంగి వుండాలన్నది మోడీ ప్రభుత్వ లక్ష్యంగా వుంది. రాజ్యాంగ పథకం ప్రకారం, న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యం క్షీణించడమన్నది నియంతృత్వం పూర్తి ఆధిపత్య ధోరణికి అద్దం పడుతుంది.

గవర్నర్ల పాత్ర

సమాఖ్యవాదంపై దాడిని ఉధృతం చేసేలా, బీజేపీ యేతర పాలిత రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు తమ రాజ్యాంగ పదవిని దారుణంగా ఉల్లంఘిస్తూ, పాలక పార్టీ రాజకీయ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళడానికి ప్రయత్నిస్తున్నారు. కేరళ, తెలంగాణా, మహారాష్ట్ర, ఇప్పుడు తమిళనాడు గవర్నర్లు, ఢిల్లీ లక్షద్వీప్, అండమాన్, పుదుచ్చేరి ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు వారి రాజ్యాంగ పదవులను ఘోరంగా దుర్వినియోగం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగ పాత్రను దెబ్బ తీయడానికి, ఫెడరల్ వ్యతిరేక ధోరణిని కొట్టిపారేయడానికి, అధికారాల కేంద్రీకరణకు మొగ్గు చూపడానికి గవర్నర్ కార్యాలయాన్ని ఒక సాధనంగా ఉపయోగిస్తున్నారు.

త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు

భయోత్పాత రాజకీయాలకు, హింసకు పాల్పడుతున్న, ప్రజాస్వామ్యా న్ని, చట్టబద్ధ పాలనను దెబ్బతీస్తున్న బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగించేందుకు గానూ త్రిపురలో అన్ని లౌకికవాద ప్రజాస్వామిక శక్తుల సహకారాన్ని సీపీఐ(ఎం) కోరుతోంది. భయానక, భీతావహ వాతా వరణాన్ని సృష్టించడం ద్వారా స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికల నిర్వహణను దెబ్బ తీసే లక్ష్యంతోనే ఈ హింసాత్మక ధోరణి వుంది. ఇక్కడ ఎన్నికల కమిషన్ తక్షణమే అత్యవసర చర్యలు చేపట్టాల్సి వుంది. త్రిపురలో స్వేచ్ఛ గా, సక్రమంగా ఎన్నికలు జరిగేలా చూసేందుకు తక్షణమే క్రియాశీల జోక్యం చేసుకోవాల్సిన అవసరం వుంది. త్రిపురలో స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు జరగాలంటే అక్కడ ప్రజాస్వామ్యం, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించబడాలి.

కేంద్ర కమిటీ పిలుపు

1.త్రిపురలో స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు నిర్వహించేందుకు గానూ ముందుగా అక్కడ ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధరించేందుకై ప్రజలకు, లౌకికవాద ప్రజాస్వామిక శక్తులకు సంఘీభావం ప్రకటించాలి. సంఘీభావాన్ని ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా సీపీఐ(ఎం) కార్యక్రమాలను నిర్వహించాలి

2. పెరుగుతున్న నిరుద్యోగం, దారిద్ర్యం, అసమానతలతో ప్రజల జీవనోపాధులపై దాడులు కొనసాగడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి చివరి వారంలో 22 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యాచరణ చేపట్టాలి.

2023-24 కేంద్ర బడ్జెట్‌లో లేవనెత్తే అంశాలతో పాటూ, ఈ నిరసన కార్యాచరణ ప్రచారాలు ఈ క్రింది డిమాండ్లను ప్రస్తావించాలి.

- ఉపాధి అవకాశాలను సృష్టించే మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెరగాలి.
- 5కిలోల ఉచిత ఆహార ధాన్యాలతో పాటూ 5కిలోల సబ్సిడీ ఆహార ధాన్యాలను పునరుద్ధరించాలి.
- అధిక వేతనాలతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అపారంగా కేటాయింపులు పెంచాలి.
- సంపద, వారసత్వ పన్నులను విధించాలి
- సంపన్నులకు పన్ను రాయితీలను ఉపసంహరించాలి. అతి సంపన్నులపై పన్ను విధించాలి.- ఆహారం, మందులతో సహా నిత్యావసర వస్తువులపై జీఎస్టీని ఉపసంహరించాలి.

3.ఏప్రిల్ 5న పార్లమెంట్‌కు ర్యాలీని నిర్వహించాలన్న మజ్దూర్-కిసాన్ పిలుపునకు సీపీఐ(ఎం) పూర్తి మద్దతును ప్రకటించింది.మార్చి మాసంలో దేశవ్యాప్తంగా ఈ క్రింది అంశాలపై సీపీఐ(ఎం) రాజకీయ ప్రచారాలు, కార్యకలాపాలను చేపట్టాలి.

(ఎ) సమాఖ్యవాదంపై పెరుగుతున్న దాడులతో, ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బీజేపీ చేపట్టే విధానాలను నిరసిస్తూ, ఫెడరల్ నిర్మాణాన్ని నాశనం చేస్తూ, ఏకీకృత దేశ నిర్మాణాన్ని ప్రజలపై రుద్దేందుకు జరుగుతున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ

(బి) న్యాయ వ్యవస్థ స్వేచ్ఛను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు నిరసించేలా ప్రచారాలు. అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వానికి విధేయంగా వ్యవహరించేం దుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న యత్నాలకు వ్యతిరేకంగా న్యాయ వ్యవస్థ యొక్క రాజ్యాంగ పాత్రను సమర్థించుకోవడానికి అన్ని ప్రజాస్వామిక శక్తులను సమీకరించాలి.

గవర్నర్ ప్రసంగంతోనే బడ్జెట్ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్‌ను దాఖలు చేసింది. దీన్ని చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ టి.తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. తొలుత చీఫ్ జస్టిస్ కల్పించుకుని రెండు రాజ్యాంగ వ్యవస్థలు ఉత్తర్వుల కోసం కోర్టుకు రావడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇరుపక్షాలు కూర్చుని చర్చించి సమస్య ను పరిష్కరించుకోవాలని సూచిం చారు. రాష్ట్రపతి, గవర్నర్‌లకు ఏ కోర్టు లు కూడా నోటీసులివ్వలేవనీ, ప్రభు త్వం పిటిషన్ వేయడం సబబు కాదని ఈ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానిం చింది రాష్ట్రపతి, గవర్నర్లకు ఎలా నోటీసు ఇవ్వాలో చెప్పాలని కోరింది. రాజ్యాంగం నిబంధనలేమిటో చెప్పాల ని కోరింది. గవర్నర్‌కు తాము నోటీసు ఇవ్వగలమా అని ప్రశ్నించింది. గవ ర్నర్ విధుల్లో కోర్టుల న్యాయ సమీక్ష లకు రాజ్యాంగంలో ఎక్కడ ఆస్కారం ఉందో చెప్పాలంది. నిజంగానే తాము జోక్యం చేసుకుని ఆర్డర్ ఇస్తే కోర్టులు పరిధి దాటాయంటూ కూడా మీరే అంటారని వ్యాఖ్యానించింది. తమిళ నాడులో గవర్నర్ వాకౌట్ చేసినట్టుగా వార్తలు వచ్చాయనీ, సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకుంటే ఏ వివాదమూ ఉండబోదని సలహా ఇచ్చింది. రెండు రాజ్యాంగ వ్యవస్థలు కోర్టుకు రావడం కంటే సంప్రదింపులు మేలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే వాదిస్తూ, గవర్నర్ ప్రసంగంతోనే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ ఉంటుందని తెలిపారు. గతేడాదిలాగా కాకుండా ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసం గంతోనే ప్రారంభమవుతాయన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న గవర్నర్‌కు ప్రభుత్వం నుంచి గౌరవం లభించడం లేదని గవర్నర్ కార్యదర్శి తరఫు న్యాయవాది అశోక్ ఆనంద్ కుమార్ చెప్పగా, ఇకపై అలా జరగబోదనే హామీనిచ్చారు. గవర్నర్ బడ్జెట్ సమా వేశాల ఉభయ సభల్ని ఉద్దేశించి గవర్నర్ చేయబోయే ప్రసంగం కాపీని ప్రభుత్వం సిద్ధం చేస్తుందని చెప్పారు. ఉదయం జరిగిన వాదనల సమయం లో దవే వాదిస్తూ 2023-24 ఏడాది బడ్జెట్‌ను అసెంబ్లీలో పెట్టేందుకు గవర్నర్ అనుమతి విధిగా పొందాలన్నారు.

దీనిపై ఈ నెల 21న గవర్నర్ కు లెటర్ రాస్తే చర్యలు లేవనే విష యాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. గవర్నర్ ఏమీ రాజ్యాంగానికి అతీతు లు కాబోరనీ, వ్యక్తిగత అభిప్రాయాల తో గవర్నర్ ఉండకూడదని వాదించా రు. రాజ్యాంగానికి అనుగుణంగా మంత్రిమండలి, అసెంబ్లీ తీర్మానాలకు గవర్నర్ ఆమోదం చెప్పాలన్నారు. ఇలా చేస్తేనే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజాభీష్టానికి అనుగుణం గా నిర్ణయాలు తీసుకుని అమలు చేయగలవన్నారు. గవర్నర్, రాష్ట్రపతి రాజ్యాంగానికి లోబడే ఉండాలన్నారు. తామేమీ గవర్నర్‌కు వ్యతిరేకం కాద న్నారు. ఇలాంటి సున్నిత సమస్యకు తెరదించాలన్నారు. సుప్రీంకోర్టు కేసు ల్లోని తీర్పుల ప్రకారం గవర్నర్‌కు హైకోర్టు నోటీసులు ఇవ్వొచ్చునని చెప్పారు. విధి నిర్వహణలో నిబంధన లు అమలు చేయకపోయినా, రాజ్యాం గపరమైన ప్రభుత్వ విధుల్ని నిర్వహిం చేందుకు దోహద పడకపోయినా కోర్టులు స్పందించాలని కోరారు. బడ్జెట్ ఆమోదం పొందకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఒక రూపాయి తీసుకునే అవకాశముండ దనీ, జీతాలిచ్చే పరిస్థితులు కూడా ఉండదనే విషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. గవర్నర్ కార్యదర్శి తరఫు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయ వాది అశోక్ ఆనంద్ కుమార్ వాదిస్తూ గవర్నర్ ప్రసంగం లేకుండానే గతే డాది బడ్జెట్ సమావేశాలను నిర్వహిం చారనీ, సంప్రదాయాల ప్రకారం బడ్జెట్ తొలి సమావేశాలు గవర్నర్ ప్రసంగంతోనే జరగాలనే అంశాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రిపబ్లిక్‌డే కార్యక్రమాలనూ ప్రభుత్వం మొక్కుబడిగా నిర్వహించిందని చెప్పారు. వ్యక్తిగతం గా ఆహ్వానించినా ఎట్ హోం కార్యక్రమానికి ముఖ్య మంత్రి హాజరుకాలేదన్నారు. గవర్నర్ విష యంలో నోటికి వచ్చినట్టుగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడారని చెప్పారు. నోటికి ఏదొస్తే అది మాట్లాడినా చర్య లు లేవన్నారు. గవర్నర్ రాజ్యాంగాని కి విరుద్ధంగా వ్యవహరించే యోచన లో లేనేలేరని చెప్పారు. గవర్నర్ పలు విషయాలపై వివరణ కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాస్తే కనీసం అధి కారులు కూడా జవాబు ఇవ్వలేదన్నా రు. ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి గవర్నర్ ప్రసంగం ఉండేలా చేస్తామని, సంప్రదాయాలను అమలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున ప్రభు త్వం వేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకు నేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఇందుకు అనుమతిస్తూ హైకోర్టు రిట్ పిటిషన్‌పై విచారణను ముగించింది.

గవర్నర్‌ను కలసిన మంత్రి వేముల

- అసెంబ్లీ సమావేశాలకు రావాలంటూ ఆహ్వానం
- ప్రసంగ ప్రతి అందజేత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందరరాజన్‌తో... శాసనసభా వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణారావు, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నర్సింహాచార్యులతో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లిన ఆయన... 2023-24 రాష్ట్ర బడ్జెట్‌కు ఆమోదం తెలపాలనీ, దాన్ని ప్రవేశపెట్టేందుకు వీలుగా అనుమతినివ్వాలనీ గవర్నర్‌ను కోరారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించేందుకు రావాలంటూ తమిళి సైని ఆహ్వానించారు. సంబంధిత ప్రసంగ ప్రతిని ఆమెకు అందజేశారు.

అనాథలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



- సమగ్ర చట్టంపై సర్కారు మాటలు ఏమయ్యాయి? : ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

నవతెలంగాణ-అడిక్‌మెట్

అనాథలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలును అమలు చేయాల్సిందేనని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. అనాథ హక్కుల పోరాట వేదిక (ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ) ఆధ్వర్యంలో "అనాథల అరిగోస- 777 మూవ్‌మెంట్" పేరిట సోమవారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్ష సోమవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు మద్దతు పలికారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాట్లాడుతూ.. అనాథలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఏడేండ్ల కింద ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. అనాథ పిల్లల కోసం మొదటి రెసిడెన్షియల్ పాఠశాలను యాదగిరిగుట్టలోనే నిర్మిస్తామని, రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి విఫలమయ్యారన్నారు. దేశం గర్వించే విధంగా అనాథల కోసం సమగ్ర చట్టం తెస్తామని మంత్రి కేటీఆర్ చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నిం చారు. అనాథల కోసం చట్టంపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించి, ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గం ఉప సంఘం చేసిన 8 తీర్మానాల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు. దేశంలో ప్రతి నిర్ణయమూ ఓటు కోసమే అమలవుతున్న దన్నారు. అనాథల చట్టం కోసం రేపటి నుంచే కార్యాచరణ చేపట్టబోతున్నామని, హామీలు ఇచ్చిన సమయంలో కేసీఆర్, కేటీఆర్ వెంట ఎవరెవరు ఉన్నారో వారందరినీ పది మంది అనాథ పిల్లలను తీసుకెళ్లి కలుస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు దీక్ష సమయంలో నిమ్మ రసం ఇచ్చిన ఇద్దరిలో తాను ఉన్నానని, కానీ నేడు ఆయన అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. చట్టం తీసుకురాకపోతే ఇలాంటి దీక్షలు ప్రతి జిల్లా కేంద్రాల్లో నిరంతరం కొనసాగుతాయని చెప్పారు. మంత్రి మల్లారెడ్డిలాంటి ధనవంతులకు కోట్ల రూపాయలు అందే రైతుబంధు రద్దు చేస్తే అనాథ పిల్లలను ఆదుకోవచ్చు కదా అన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. అనాథ పిల్లల కోసం నిర్వహించే ఎలాంటి దీక్షలకైనా సీపీఐ(ఎం) తరఫున మద్దతు తెలుపుతామన్నారు. సీఎం కేసీఆర్ దళితులకు మూడెకరాలు భూమి ఇస్తానని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి మరిచారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధు కూడా సమగ్రంగా అమలు కావడం లేదన్నారు. టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. అనాథ పిల్లలకు ఇచ్చిన మాటను మరిచిపోయే తత్వం కేసీఆర్‌ది అని విమర్శించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, వైఎస్సార్‌టీపీ నాయకుడు ఏపూరి సోమన్న, బీజేపీ నాయకులు విజయ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఇందిరా శోభన్ తదితరులు మాట్లాడారు. సీఎం కేసీఆర్ సచివాలయం పేరుతో, రైతు బంధు పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. అనాథ హక్కుల పోరాట వేదిక కార్యనిర్వాహక అధ్యక్షుడు బి.వెంకటయ్య, ప్రదీప్, రాజు తదితరులు దీక్షలో కూర్చున్నారు.

రాజ్‌భవన్ రాజకీయాలు మానుకోవాలి

- రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ ఓ పార్టీకి వంత పాడతారా?: మంత్రి కేటీఆర్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి/ సిరిసిల్ల క్రైం



రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ ఓ పార్టీకి వంతపాడుతూ రాజ్‌భవన్‌లో రాజకీయం చేస్తున్నారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ గవర్నర్‌నుద్దేశించి మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం పర్యటించిన ఆయన జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చిందని, పార్లమెంట్ సాక్షిగా ఎన్నో వాగ్దానాలు చేసిందని తెలిపారు. ఫిబ్రవరి 1న కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్ చివరిదని, తెలంగాణకి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఉన్న నలుగురు బీజేపీ ఎంపీలు తెలంగాణకు నయాపైసా తీసుకరాలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు రూ.3లక్షల 68వేల కోట్లు పన్నుల రూపేనా కేంద్రానికి చెల్లించారని, కేంద్రం మాత్రం రూ.లక్షా 68వేల కోట్లు మాత్రమే తిరిగి ఇచ్చిందని తెలిపారు. మిగిలిన రూ.2లక్షల కోట్ల తెలంగాణ ప్రజల ఆదాయాన్ని వేరే ప్రాంతంలో వాడుకున్నారని విమర్శించారు.

ఎనిమిదేండ్ల అధికారంలో కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త రైల్వే లైన్ కూడా తెలంగాణకు ఇవ్వలేదని, మనోహరాబాద్ పాత లైన్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. 9ఏండ్ల కిందట మాట ఇచ్చిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు సిల్లీ మాటలు మానుకొని ఢిల్లీకి పోయి బడ్జెట్‌లో రాష్ట్ర ప్రాధాన్యత చూడాలని సూచించారు. దేశంలో రైల్వే నెట్‌వర్క్‌లో తెలంగాణ 3 శాతం మాత్రమే ఉందని, ఇక్కడ పంటలు, ఇతర ఉత్పత్తులు ఎగుమతులు కావాలంటే రైల్వే లైన్ కావాలని అన్నారు. 50 శాతం కేంద్రం ఇస్తే మరో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ కొత్త స్కీమ్ తెచ్చారని చెప్పారు. అయినప్పటికీ తాము రైల్వే లైన్ల కోసం రూ.1904 కోట్లు ఖర్చు చేస్తే.. కేంద్రం నుంచి రూ.1104 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బీఆర్‌ఎస్ ఎంపీలు కొత్త రైల్వే లైన్ల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపారని, ఇక్కడ ఉన్న బీజేపీ సన్నాసులు మాత్రం కనీసం పట్టించుకోవడం లేదని' విమర్శించారు. తెలంగాణకు మెడికల్ కాలేజీ సహా నవోదయలాంటి ఏ ఒక్క కేంద్ర విద్యాలయాలు ఇవ్వలేదని చెప్పారు. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వలేదని, మెగా పవర్‌లూమ్ క్లస్టర్ కోసం అడుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

నవతెలంగాణ న్యూస్ ఎడిటర్‌గా రాంపల్లి రమేశ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నవతెలంగాణ దినపత్రిక న్యూస్ ఎడిటర్‌గా రాంపల్లి రమేశ్ నియమి తులయ్యారు. రమేశ్ ఇప్పటి వరకూ సంపాదకీయ పేజీ బాధ్యతలను నిర్వర్తిం చారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఆయన న్యూస్ ఎడిటర్ బాధ్యతల్లోకి వస్తారు. ఇప్పటి వరకూ నవతెలంగాణ ఆదివారం అనుబంధం 'సోపతి' బాధ్యతలను నిర్వర్తించిన ఎన్. అజయ్‌కుమార్... ఎడిట్ పేజీ ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఈ మేరకు పత్రిక సంపాదకులు ఆర్.సుధాభాస్కర్, సీజీఎం పి.ప్రభాకర్ సోమవారం ప్రకటించారు.

బాల్యం ఒక ఎదురీత..

- రచయిత పి.చంద్రశేఖర్ ఆజాద్
- 'ఎదురీత' బాలల కథలు ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

బాల్యం ఒక ఎదురీతగా మారిపోయిందని సుప్రసిద్ధ కథా, నవలా రచయిత పి.చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన సభలో "ఎదురీత" బాలల కథా సంకలనాన్ని చంద్రశేఖర్ ఆజాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లల కథలంటే పెద్దలకు సంబంధం లేదనే భావన తప్పన్నారు. ఆనందాచారి మాట్లాడుతూ.. శాంతారావు రాసిన ఈ కథలు కేవలం పిల్లలకే కాదు, పెద్దలు కూడా చదవాల్సిన కథలన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ మాట్లాడుతూ.. శాంతారావు నిత్యం పిల్లలతో మమేకమయ్యారని, అందుకే ఇలాంటి కథలు రాయగలిగారన్నారు. పుస్తకాన్ని ప్రముఖ బాల సాహితీవేత్త వీఆర్ శర్మ పరిచయం చేశారు. ప్రముఖ బాలల హక్కుల కార్యకర్త పి.శ్యామల, తెలంగాణ సాహితి రాష్ట్ర నాయకులు తంగిరాల చక్రవర్తి, అనంతోజు మోహన్ కృష్ణ, సలీమ, హైదరాబాద్ నగర కమిటీ నాయకులు శరత్ సుదర్శి, రేఖ, రామకృష్ణ, చంద్రమౌళి, ముజాహిద్దీన్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఇన్‌చార్జి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల భారీ బడ్జెట్! రూ 2.80 లక్షల కోట్లకు పైనే

- ఫిబ్రవరి 3న గవర్నర్ ప్రసంగం...అదే రోజు బీఏసీ
- 6న బడ్జెట్ ప్రతిపాదన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఈఏడాది ఎన్నికల సీజన్. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం భారీ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనుంది. దాదాపు రూ 2.80లక్షల కోట్లతో ఈనెల 6న బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి ప్రతిపాదించనున్నారు. ఇప్పటికే పూర్తి బడ్జెట్ రూపకల్పన ప్రక్రియను పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం...గవర్నర్‌కు వద్దకు ఆమోదం కోసం పంపింది. గవర్నర్ ఆమోద ముద్ర వేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇరుపక్షాలకు చెందిన న్యాయవాదుల అంగీకారంమేరకు ఈనెల 3న ఉభయ సభలనుద్దే శించి గవర్నర్ ప్రసంగించనున్నారు. అనంతరం స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బీఏసీ) సమావేశం కానుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారు చేయనుంది. మరుసటి రోజు గవర్నర్‌కు ధన్యవాదాల తీర్మానాన్ని ఉభయ సభలు ఆమోదించనున్నాయి. అనంతరం బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చ జరగనుంది.


గవర్నర్ వ్యూహమేంటి?

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గవర్నర్ వ్యూహంపై చర్చ మొదలైంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య విబేధాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. గత అసెంబ్లీ బడ్జెట్ సమా వేశాల్లోనూ గవర్నర్ ప్రసంగం లేకుండా సభలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్ 2023-24పై ఆమోద ముద్రవేయకుండా గవర్నర్ వ్యూహాత్మంగా వ్యవహరించారు. చివరికి రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ప్రసంగానికి అంగీకరించింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు ఉన్న వైరం సమసిపోయేలా లేదనే చర్చ జరుగుతున్నది. ఈ సందర్భంగా బీజేపీయేతర పక్షాలు అధికారంలో ఉన్న కేరళ, తమిళనాడు, బీహార్, ఢిల్లీ ప్రభుత్వాలను బీజేపీకి చెందిన గవర్నర్లు ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని పలువురు ప్రస్తావిస్తున్నారు. ఇటీవల తమిళనాడు గవర్నర్ బడ్జెట్ ప్రసంగంలో కొన్ని పేజీలు, కొన్ని పదాలను చదవకుండా ఉద్దేశపూర్వకంగా వదిలేశారనే విమర్శ లొచ్చాయి. అక్కడి గవర్నర్ తీరును పార్టీలకు అతీతంగా సభ్యులందరూ ఎదుర్కొని అసెంబ్లీ సమావేశాల నుంచి బయటకు పంపించారు. ఈ క్రమంలో తెలంగాణ గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు కూడా పలు అనుమానాలకు తావిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు అసెంబ్లీ వేదికగా గవర్నర్ ఏం చేయనున్నారనేది చర్చ కొనసాగుతున్నది.

సాగు ఖర్చులతో రైతులకు ఇబ్బందులు

- అప్పులపాలై అన్నదాతల ఆత్మహత్యలు :

చైతన్య సేద్యం డైరీ ఆవిష్కరణలో టి సాగర్ ఆవేదన



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎరువులు, పురుగుమందుల, విత్తనాలు, వ్యవసాయ పరికరాల ధరలు పెరిగాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పేర్కొన్నారు. పెట్టుబడి ఖర్చులు కూడ రాకపోవడంతో రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సహకారం అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రూపొందించిన 'వ్యవసాయ మాసపత్రిక చైతన్యసేద్యం 2023' డైరీని సాగర్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంద్యాల నర్సింహ్మారెడ్డి, సారంపల్లి మల్లారెడ్డి, చైతన్యసేద్యం ఎడిటర్ అరిబండి ప్రసాదరావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడు తూ తొమ్మిదేండ్ల నుంచి చైతన్యసేద్యం డైరీలు రైతాంగానికి అందుబాటులో తెస్తున్నామన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని కార్పొ రేట్లకు దోచి పెడుతున్నదని విమర్శించారు. రైతాంగ పోరాటం వల్ల ప్రభుత్వం దిగివచ్చిన ఢిల్లీ ఉద్యమంలో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం దారుణమన్నారు. రైతులపై పెట్టిన కేసులు కూడా ఎత్తేయలేదని చెప్పారు. చనిపోయిన 750 మంది రైతు కుటుంబాలకు పరిహారం అందజే యాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యల నివారణకు స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసులను అమలు చేయాలని కోరారు. రైతులకు ఆదాయం కోసం ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో చైతన్యసేద్యం మాసపత్రికలో వచ్చే అంశాలు రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని వివరించారు.

వికలాంగుల సంక్షేమానికి 5 శాతం నిధులు కేటాయించాలి

- జీవో 17ను రద్దు చేయాలి : ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, కార్యదర్శి అడివయ్య
- రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ఎదుట ధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో, మేడ్చల్ కలెక్టరేట్

రాష్ట్ర బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం 5 శాతం నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య అన్నారు. ఆసరా పెన్షన్లకు మంజూరుకు ఆదాయ పరిమితి విధించే జీవో 17ను వెంటనే రద్దు చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేశారు. కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. మేడ్చల్ కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో కె.వెంకట్ పాల్గొనగా, హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద ధర్నాలో అడివయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలుగా బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం నిధులు కేటాయించడం లేదన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.89 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ రూ.10 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆసరా పింఛన్ల మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ 2014లో జారీ చేసిన జీవో నెంబర్ 17ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల వివాహ ప్రోత్సాహం కోసం 2021-22లో 711 మంది దరఖాస్తు చేసుకుంటే 271 మందికే మంజూరు చేశారని తెలిపారు. 2022 ఏప్రిల్ నుంచి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇవ్వాలన్నారు. 2021-2022లో స్వయం ఉపాధి కోసం 829 మంది దరఖాస్తు చేసుకుంటే.. 386 మందికే రుణాలు మంజూరు చేశారని తెలిపారు. బ్యాంకు లింకేజి లేని రూ.50,000 రుణాలను మాత్రమే పంపిణీ చేసి, బ్యాంకు లింక్ చేసిన రుణాలను మంజూరు చేయడం లేదని చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నా రుణాల కోసం దరఖాస్తులు స్వీకరించడం లేదన్నారు.పరికరాల కోసం తెలంగాణ దివ్యాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్‌లో 5000 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలనే నిబంధన సరికాదన్నారు. చదువుతో నిమిత్తం లేకుండా వైకల్య తీవ్రతను బట్టి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ మోటార్ వెహికల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎన్‌పీఆర్‌డీ హైదరాబాద్ అధ్యక్షులు పి.శశికళ, కార్యదర్శి ఆర్.వెంకటేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, హైదరాబాద్ సిటీ నాయకులు కుమార్, రాములు, మేడ్చల్ జిల్లా నాయకులు చంద్ర మోహన్, బాలయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రైళ్ల వేగం పెంచండి

- భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి : ద.మ.రైల్వే జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సాధ్యమైన ప్రాంతాల్లో వేగ నిరోధకాలను తొలగించి, రైళ్ల వేగాన్ని పెంచాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. అదే సమయంలో అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. సోమవారంనాడిక్కడి రైల్ నిలయంలో వివిధ విభాగాల అధిపతులతో రైళ్ల రాకపోకలు-భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయవాడ, గుంతకల్, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్‌ఎంలు) వర్చువల్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎమ్ మాట్లాడుతూ సరుకు రవాణా, పర్యవేక్షణ, పని ప్రదేశాల్లో భద్రతా అవసరాలను తప్పకుండా పాటించేలా క్షేత్ర స్థాయి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లతో సహా భద్రతా సిబ్బందికి క్రమం తప్పకుండ శిక్షణ, కౌన్సెలింగ్ ఇవ్వాలని చెప్పారు. జోన్ పరిధిలో డబ్లింగ్, ట్రిపుల్ లైన్లు, విద్యుదీకరణ, స్టేషన్ పునరాభివృద్ధి పనుల పురోగతి, కోర్టు కేసులను సమీక్షించారు.

డైరీని ఆవిష్కరించిన జీహెచ్‌ఎంసీ కమిషనర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ 2023 సంవత్సరానికి సంబంధించిన డైరీని కమిషనర్ లోకేష్‌కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ దేవేందర్‌రెడ్డి సోమవారం విడుదల చేశారు. అనంతరం వారు అసోసియేషన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుల రాజేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లేశ్వర్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రగతి భవన్ ముందు
దంపతుల ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రభుత్వం తమ భూమిని తీసుకుని నష్టపరిహారం చెల్లించడం లేదంటూ హైదరాబాద్‌లోని ప్రగతిభవన్ ముందు భార్యాభర్తలు ఆత్మహత్యయత్నం చేశారు. ఈ ఘటన కలకలం రేపింది. వివరాలిలా ఉన్నాయి.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన ఐలేశ్ సోమవారం భార్యతో కలిసి ప్రగతిభవన్ వద్దకు చేరుకున్నాడు. అక్కడ ఒక్కసారిగా ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకునేందుకు ప్రయత్నించారు. పోలీసులు అప్రమత్తమై వారిని అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ భూమిని ప్రభుత్వం తీసుకుని నష్టపరిహారం చెల్లించడం లేదని ఐలేశ్ ఆరోపించారు.

టెక్నాలజీతో ఆర్టీసీ నిర్వహణ

- నాల్‌సాఫ్ట్‌తో ఒప్పందం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ నిర్వహణకు టెక్నాలజీని అనుసంధానం చేస్తూ ఆర్టీసీలో కార్యకలాపాలను నిర్వహించనున్నట్టు టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. సంస్థలో ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్(ఈఆర్పీ) అమలు కోసం సోమవారం 'నాల్‌సాఫ్ట్' సంస్థ సీఈవో సీపీ వెంకట నల్లూరితో ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ ఈఆర్పీ సాధ్యం కోసం 9 నెలల్లో అన్ని విభాగాల్లోనూ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసేలా ఒప్పందం జరిగిందని తెలిపారు. అంతర్గత సామర్థ్యం పెంచుకోవడం కోసం ఇది ఉపయోగపడుతుందన్నారు. డిపోలు, జోన్లతో పాటు హెడ్ ఆఫీస్‌లోని ఫైనాన్స్, హెచ్‌ఆర్, ఇంజనీరింగ్ తదితర విభాగాలను ఈఆర్పీ ఏకీకతం చేస్తుందని వివరించారు. 2023 టీఎస్ఆర్టీసీకి ఐటీ సంవత్సరం అని తెలిపారు. నాల్‌సాఫ్ట్ సీఈవో సీపీ వెంకట నల్లూరి మాట్లా డుతూ ఈ ప్రాజెక్టులో ఆపరేషన్లను కేంద్రీకతం చేయడం, మార్గాలను క్రమబద్ధీకరించడం, ఇంధన నిర్వహణ, వ్యక్తి గత, స్టోర్‌లు, వర్క్‌షాప్‌లు, సమర్థవంత ఆదాయ నిర్వ హణ తదితర విషయాలపై దృష్టి పెడతామ న్నారు. దీనికి ఉద్యోగులంతా సహకరించాలని కోరారు. కార్య క్రమంలో టీఎస్ఆర్టీసీ ఎగ్జి క్యూటివ్ డైరె క్టర్లు ముని శే ఖర్, వినోద్ కుమార్, చీఫ్‌మేనే జర్ (ఎఫ్ అండ్ ఎ) విజయ పుష్ప, సి.ఓ (ఐటీ) రాజశేఖర్, నల్సాఫ్ట్ ప్రతి నిధులు అనిరుద్ధ్, అఖిల్, వికాస్, హరి ప్రసన్న, శివరామ కష్ణ పాల్గొన్నారు.

నీరా కేఫ్ పనులను వేగంగా పూర్తిచేయాలి

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నీరా కేఫ్ పనులను వేగంగా పూర్తిచేయాలని మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నీరా కేఫ్ పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో ప్రారంభించనున్న కేఫ్‌ను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, టూరిజం ఎండీ మనోహర్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, సహాయ కమిషనర్ చంద్రయ్య, టూరిజం ఇంజనీరింగ్ అధికారులు వెంకటరమణ, నాగార్జున పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank — ALLAHABAD

హిమాయత్‌నగర్ బ్రాంచ్

పి.బి.నం. 1010, 3-6-150, హిమాయత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500029 ఫోన్ నెం.:040-23222203

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని ప్రొవిజో చూడండి)
స్థిరాస్తుల అమ్మకం యొక్క విక్రయ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం యొక్క విక్రయ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారుడు/లు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి ఇండియన్ బ్యాంక్ వద్ద తనఖా పెట్టబడింది/ఛార్జ్ చేయబడింది. సదరు ఆస్తిని ఇండియన్ బ్యాంక్, హిమాయత్ నగర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తిని భౌతికంగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్ సదరు ఆస్తిని ఇండియన్ బ్యాంక్, హిమాయత్‌నగర్ బ్రాంచ్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం రూ.21,46,820/- (రూపాయలు ఇరవై ఒకటి లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల ఇరవై మాత్రమే) (తేది:25-11-2021 నాటికి భవిష్య వడ్డీ, కాస్ట్, ఇతర చార్జీలు మరియు వ్యయాలను కలుపుకొని) రాబట్టుకునేందుకు "ఎక్కడైతే ఉన్నదో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఎలాగైతే ఉన్నదో అలాగే" అనే ప్రాతిపదికన 30-03-2023 తేదీన విక్రయించనున్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి ఇండియన్ బ్యాంక్, హిమాయత్‌నగర్ బ్రాంచ్ వారికి బకాయి ఉన్నవారు శ్రీమతి మీరాయి హైమావతి(రుణగ్రహీత), ఇంటి నెం.8-7-35/2/4& 5, ఫ్లాట్ నెం.4&5, రాజ రాజేశ్వరి నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, తెలంగాణ-500 015 మరియు శ్రీ జి.మల్లికార్జున రెడ్డి (సహ-రుణగ్రహీత) ఇంటి నెం.8-7-35/2/4& 5, ఫ్లాట్ నెం.4&5, రాజ రాజేశ్వరి నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, తెలంగాణ-500 015.

ఇ-వేలం ద్వారా విక్రయించబడనున్న విక్రయానికి సంబంధించిన ఆస్తి యొక్క వివరాలు దిగువ చూపబడినవి:

ఆస్తి యొక్క వివరాలు:	ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ నివాసం యొక్క నెం.7-35/2 (పాత) ఇంటి నెం.8-7-35/2/4&5 (కొత్త), ఫ్లాట్ నెం.4&5 యొక్క భాగం, సర్వే నెం.12/ఎ,విస్తీర్ణం 139.00చ.గ. లేదా 116.20చ.మీ. పూర్తి విస్తీర్ణం 417.50చ.గ.లేదా 349.03చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 100.00చ.అ. పూర్తి విస్తీర్ణం 200.00చ.అ. ఎసిసి షీటప్పు, "రాజ రాజేశ్వరి నగర్" ఓల్డ్ బోయిన్‌పల్లి, నాటి కూకట్‌పల్లి మున్సిపాలిటీ,ప్రస్తుతం జిహెచ్ఎంసి, కూకట్‌పల్లి సర్కిల్,బాలానగర్ మండలం,రంగారెడ్డి జిల్లా. దీని యొక్క హద్దులు: ఉత్తరం:పొరుగువారి ఆస్తి, తూర్పు: ఫ్లాట్ నెం.7&8లోని పొరుగువారి నివాసం, దక్షిణం: ఇంటి నెం.7-35/2లోని భాగం (పాత), ఇంటి నెం.8-7-35/2/4& 5 (కొత్త) ఫ్లాట్ నెం.4&5లోని భాగం, పడమర: 20'-0" వెడల్పు రోడ్డు.
ఆస్తిపై ఉన్న రుణభారాలు	ఇండియన్ బ్యాంక్ వద్ద తాకట్టుపెట్టబడినది
రిజర్వ్ ధర	రూ.70,50,000.00(రూపాయలు డెబ్బై లక్షల యాభై వేల మాత్రమే)
ఇఎండి మొత్తం	రూ.7,05,000.00(రూపాయలు ఏడు లక్షల ఐదు వేల మాత్రమే)
వేలం పెంపు మొత్తం	రూ.10,000.00(రూపాయలు పది వేలు మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	30-03-2023 మ.గం.12-00 నుంచి గం.15-00 వరకు
ఆస్తి ఐడి నెంబర్	IDIBH00801

బిడ్డర్లు దయచేసి ఇ-వేలం యొక్క సర్వీస్ ప్రొవైడర్ అయినటువంటి ఎంఎస్‌టిసి లిమిటెడ్ వారిని ఆన్‌లైన్‌లో వేలంలో పాల్గొనుటకు (www.mstcecommerce.com/auction/home/ibapi) వెబ్‌సైట్‌ను సందర్శించాలి. సాంకేతికపరమైన సహకారం కోసం ఎంఎస్‌టిసి హెల్ప్‌డెస్క్ నెం.033-22901004 నెంబర్‌పై సంప్రదించాలి మరియు ఇతర సహకారం కోసం హెల్ప్ డెస్క్ నెంబర్లను సర్వీస్ ప్రొవైడర్ డెస్క్ వద్ద సంప్రదించాలి. ఎంఎస్‌టిసి లిమిటెడ్ యొక్క రిజిస్ట్రేషన్ స్టేటస్ తెలుసుకునేందుకు దయచేసి ibapiop@mstcecommerce.com వెబ్‌సైట్ మరియు ఇఎండి స్టేటస్ తెలుసుకునేందుకు దయచేసి ibapifin@mstcecommerce.com వెబ్‌సైట్‌ను సందర్శించాలి.
ఆస్తి యొక్క వివరాలు, ఫొటోగ్రాఫ్‌లు మరియు వేలానికి సంబంధించి ఇతర షరతులు మరియు నిబంధనల కోసం దయచేసి https://ibapi.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి మరియు పోర్టల్‌కు సంబంధించి సందేహాల నివృత్తి కోసం దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 18001025026 మరియు 011-41106131లో సంప్రదించాలి.
వేలందారులు దయచేసి పైన పేర్కొన్న ఆస్తి యొక్క ఐడి నెంబర్‌ను ఉపయోగించి ఆస్తికి సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు https://ibapi.in వెబ్‌సైట్ మరియు www.mstcecommerce.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరడమైనది.

తేది:23-01-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఇండియన్ బ్యాంక్

ఫామ్ నెం. ఐఎన్‌సి-25ఎ

పబ్లిక్ కంపెనీ నుంచి ప్రయివేట్ కంపెనీగా మార్చేందుకు వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన
రీజినల్ డైరెక్టర్ ఎదుట, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సౌత్ ఈస్ట్ రీజియన్
కంపెనీల చట్టం,2013 విషయంలోని సెక్షన్ 14ప్రకారం మరియు దీనితో పాటుగా మరియు కంపెనీలు (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని నిబంధన 41ప్రకారం
మరియు
మెసర్స్ హిమవత్ పవర్ లిమిటెడ్ యొక్క విషయంలో. దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం: ఐల్యాబ్స్ సెంటర్, బిల్డింగ్ 3, ప్లాట్ నెం.18, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లే అవుట్, మాధాపూర్, హైదరాబాద్-500 081. ....అప్లికంట్

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 14 ప్రకారం మరియు దీనితో పాటుగా కంపెనీలు (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్ 41కు అనుగుణంగా పైన పేర్కొన్న రూల్స్ ప్రకారం ప్రస్తుతమున్న పబ్లిక్ కంపెనీని ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని కంపెనీ యోచిస్తున్నది. పబ్లిక్ కంపెనీ నుంచి ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చాలనే ఉద్దేశం నిమిత్తం4, జనవరి,2023 తేదీన నిర్వహించిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

కంపెనీ ప్రతిపాదించిన మార్పు/ కంపెనీ స్టేటస్ పట్ల ఎవరైనా ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లయితే తమ అభ్యంతరాలను వ్యక్తపరుస్తూ, ఆక్షేపణలను, వ్యతిరేకతను, అభ్యంతరాలకు గల కారణాలను తగిన నిరూపణతో స్పష్టంగా తెలియజేస్తూ అఫిడవిట్‌ను జతచేస్తూ రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత రీజినల్ డైరెక్టర్, 3వ ఫ్లోర్, కార్పొరేట్ భవన్, బండ్లగూడ,నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయాత్ నగర్ మండలం,రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500 068, తెలంగాణ, ఇండియా చిరునామాకు నోటీసు ప్రచురణ తేదీ నుంచి పద్నాలుగు(14) రోజుల్లోపు పంపవలెను మరియు దరఖాస్తు యొక్క కాపీని దిగువ పేర్కొన్న కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా వద్ద అందజేయాలి.

ప్రదేశం:హైదరాబాద్
తేది:31. జనవరి,2023

దరఖాస్తుదారుని కొరకు మరియు తరపున
దుద్దుకూరి వెంకట ధనుంజయ రావు,
డైరెక్టర్, డిఐఎన్:09268412

రిజిస్టర్డ్ కార్యాలయం: ఐల్యాబ్స్, భవనం 3, ప్లాట్ నెం.18, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లే అవుట్, మాధాపూర్, హైదరాబాద్-500 081.

ఫామ్ నెం.ఎన్‌సిఎల్‌టి -3ఎ

పిటిషన్‌కు సంబంధించి వివరణాత్మక ప్రకటన (రూల్ 35 చూడగలరు)
సిపి (సిఎఎ) నెం.7/230/హెచ్‌డిబి/2023
ఇన్
సిఎ(సిఎఎ) నెం.36/230/హెచ్‌డిబి/2022
పిటిషన్ యొక్క ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 మరియు దీనితో పాటు చదవదగిన కంపెనీలు (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్& అమాల్గమేషన్స్)రూల్స్, 2016 ప్రకారం స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ మంజూరు కోసం మెసర్స్ స్మార్ట్‌టెక్ మార్కెటింగ్ ప్రయివేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ నెం.1), మెసర్స్ యోగి బేర్ ఎంటర్‌ప్రైజ్‌మెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ నెం.2), మెసర్స్ నిఖిల్ గ్రానైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ నెం.3) మరియు మెసర్స్ దీనాగ్ స్టీల్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీ నెం.4) మెసర్స్ సునీల్ ఏజెంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రయివేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫరీ కంపెనీ) వారు గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి)లో పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటిషన్‌ను గౌరవ ఎన్‌సిఎల్‌టిలో తేది:12-01-2023 తేదీన అడ్మిట్ చేసింది మరియు సదరు పిటిషన్‌పై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్ 24-02-2023 తేదీన విచారణ చేపట్టనుంది. సదరు పిటిషన్‌ను ఎవరైనా మద్దతిస్తున్నట్టయితే లేదా వ్యతిరేకిస్తున్నట్టయితే పిటిషనర్ తరపు న్యాయవాదికి వారికి ఆసక్తికి గల కారణాలను తెలియజేస్తూ ఆతడు/ ఆమె లేదా న్యాయవాది ద్వారా సంతకం చేసిన కాపీని, పేరు మరియు చిరునామాతో పాటుగా జతచేసి పిటిషనర్ యొక్క న్యాయవాది కార్యాలయానికి పైన పేర్కొన్న పిటిషన్ విచారణ తేదీ కంటే రెండు రోజులు ముందుగా సమర్పించాలి. ఈక్రమంలో పిటిషన్‌ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో స్పష్టంగా తెలియజేస్తూ అఫిడవిట్ రూపంలో పొందుపర్చి నోటీసు కాపీతో పాటుగా జతచేయాలి. పిటిషన్ కాపీని పొందాలని ఎవరైనా భావించినట్టయితే నిర్దిష్ట రుసుమును దిగువ పేర్కొన్న సంతకందారు యొక్క దిగువ కార్యాలయంలో సంప్రదించి పొందవచ్చును.

తేది:27-01-2023
ప్రదేశం:హైదరాబాద్

వి.వెంకట రామి రెడ్డి
పిటిషనర్ కంపెనీల తరపు కౌన్సిల్
ఫ్లాట్ నెం.302, 6-3-563/25/1&2, హిల్ పార్క్ అవెన్యూ, హిల్ టాప్ కాలనీ, ఎర్రమంజిల్ (ఇర్రుంమంజిల్), హైదరాబాద్-500 082.
మొబైల్ నెంబర్: 9542239039
మెయిల్ ఐడి:vvrr@vangaassociates.com

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి నా యొక్క క్లయింట్ మెసర్స్ హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్, దీని యొక్క కార్యాలయం చిరునామా: హెచ్‌డిఎఫ్‌సి హౌస్, ఇంటి నెం.3-6-310, హైదర్‌గూడ రోడ్డు, బషీర్‌బాగ్, హైదరాబాద్-500 029 వారు తెలియజేయునది ఏమనగా సబ్-రిజిస్ట్రార్, దూద్‌బౌలి వద్ద శ్రీ జ్వవర్ మహేష్, తండ్రి: జుగల్ కిషోర్ జ్వవర్ పేరిట రిజిస్టర్ చేయబడి ఉన్న ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2258 ఆఫ్ 2020, తేది:28-12-2020 నా యొక్క క్లయింట్ వద్ద జ్వవర్ మహేష్ డిపాజిట్ చేయబడివున్న డాక్యుమెంట్ 24-01-2023 తేదీన పోయినది/ మిస్‌ప్లేస్ అయింది మరియు సదరు డాక్యుమెంట్ ఎంత వెతికినా లభ్యం కాలేదు.
పైన పేర్కొన్న సంబంధిత డాక్యుమెంట్లకు సంబంధించి ఏమైనా క్లెయిమ్, హక్కు, టైటిల్ మరియు ఆసక్తి ఉన్నట్లయితే మరియు/లేదా ఎవరైనా వ్యక్తులు పైన పేర్కొన్న డాక్యుమెంట్స్ కలిగివున్నట్టయితే/ఎక్కడ ఉన్నదో ఎవరికైనా తెలిసి ఉన్నట్టయితే దయచేసి దిగువ పేర్కొన్న సంతకందారును మరియు దిగువ పేర్కొన్న చిరునామా వద్ద సంప్రదించి తెలియజేయాల్సిందిగా కోరడమైనది, దీని పరిశీలనకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకోబడును.
పైన పేర్కొన్న సంబంధిత డాక్యుమెంట్‌కు సంబంధించి ఎవరైనా వ్యక్తులు లావాదేవీలు నిర్వహించినట్టయితే వారి యొక్క రిస్క్ మరియు బాధ్యతగా భరించాల్సి ఉంటుంది మరియు నా యొక్క క్లయింట్ ఎలాంటి విధానంలోనూ ఉత్పన్నమయ్యే నష్టానికి బాధ్యత వహించరని తెలియజేయనైనది. దిగువ పేర్కొన్న సంతకందారు 7 రోజుల్లోపు ఎలాంటి సమాచారం పొందకపోయినట్టయితే, ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2258 ఆఫ్ 2020, తేది:28-12-2020 పోయినట్టుగా భావించడం జరుగుతుంది మరియు దీనికి సంబంధించి సబ్-రిజిస్ట్రార్, దూద్‌బౌలి వారిని సంప్రదించడం జరుగుతుంది మరియు పోయిన డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ ట్రూ కాపీని జారీ చేయాల్సిందిగా కోరడం జరుగుతుంది, దీన్ని ఒరిజినల్‌గా భావించడంతో పాటుగా అన్ని రకాల కార్యకలాపాలకు దీన్ని వినియోగించడం జరుగుతుందని తెలియజేయనైనది.

ఆస్తి యొక్క షెడ్యూల్:
ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.303, (ఇంటి నెం.19-5-9/99/ఎ, 19-5-9/99/బి) విస్తీర్ణం 1354చ.అ. "పర్ఫెక్ట్ అవెన్యూ" భవనం, సర్వే నెం.72/1, 72/2, 103, బహదూర్‌పూర కాలనీ, హైదరాబాద్ మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్& ఫ్లాట్ నెం.302, పడమర: నాలా వైపునకు ఓపెన్ టు స్కై & ఖాళీ స్థలం.

ధర్మేందర్ ప్రసాద్
అడ్వకేట్
ఇంటి నెం.6-1-95/59, ఫ్లాట్ నెం.59, అనితా ఎన్‌క్లేవ్, ఫుట్ బాల్ గ్రౌండ్ దగ్గర, యాప్రాల్, మల్కాజ్‌గిరి-మేడ్చల్ జిల్లా, హైదరాబాద్-500 004.
ఫోన్:9866572247/ 9866854967

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి నా యొక్క క్లయింట్ మెసర్స్ యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, దీని యొక్క కార్యాలయం చిరునామా: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఐ రిటైల్ అస్సెట్ లోన్ సెంటర్, పి నెం.1-72/3/2, వారుల మేన్షన్, హెచ్‌పి పెట్రోల్ బంక్ పక్కన, గచ్చిబౌలి, హైదరాబాద్-500 032 వారు తెలియజేయునది ఏమనగా జాయింట్ సబ్-రిజిస్ట్రార్, సంగారెడ్డి, క్లాస్-2, హవేలి-10 యొక్క ముద్ర ద్వారా శ్రీ మొరిశెట్టి శ్రీకాంత్, భర్త: శ్రీ సర్వయ్య పేరిట రిజిస్టర్ చేయబడి ఉన్న ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.9102 ఆఫ్ 2009, తేది:14-10-2009 నా యొక్క క్లయింట్ వద్ద డిపాజిట్ చేయబడివున్న డాక్యుమెంట్ 12-10-2022 తేదీన పోయినది/మిస్‌ప్లేస్ అయింది మరియు సదరు డాక్యుమెంట్ ఎంత వెతికినా లభ్యం కాలేదు.
పైన పేర్కొన్న సంబంధింత డాక్యుమెంట్లకు సంబంధించి ఏమైనా క్లెయిమ్, హక్కు, టైటిల్ మరియు ఆసక్తి ఉన్నట్టయితే మరియు/లేదా ఎవరైనా వ్యక్తులు పైన పేర్కొన్న డాక్యుమెంట్స్ కలిగివున్నట్టయితే/ఎక్కడ ఉన్నదో ఎవరికైనా తెలిసి ఉన్నట్టయితే దయచేసి దిగువ పేర్కొన్న సంతకందారును మరియు దిగువ పేర్కొన్న చిరునామా వద్ద సంప్రదించి తెలియజేయాల్సిందిగా కోరడమైనది, దీని పరిశీలన అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకోబడును.
పైన పేర్కొన్న సంబంధిత డాక్యుమెంట్‌కు సంబంధించి ఎవరైనా వ్యక్తులు లావాదేవీలు నిర్వహించినట్టయితే వారి యొక్క రిస్క్ మరియు బాధ్యతగా భరించాల్సి ఉంటుంది మరియు నా యొక్క క్లయింట్ ఎలాంటి విధానంలోనూ ఉత్పన్నమయ్యే నష్టానికి బాధ్యత వహించరని తెలియజేయనైనది. దిగువ పేర్కొన్న సంతకందారు 7 రోజుల్లోపు ఎలాంటి సమాచారం పొందకపోయినట్టయితే, ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.9102 ఆఫ్ 2009, తేది:14-10-2009 పోయినట్టుగా భావించడం జరుగుతుంది మరియు దీనికి సంబంధించి జాయింట్ సబ్-రిజిస్ట్రార్ క్లాస్-2, హవేలి-10 వారిని సంప్రదించడం జరుగుతుంది మరియు పోయిన డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ ట్రూ కాపీని జారీ చేయాల్సిందిగా కోరడం జరుగుతుంది, దీన్ని ఒరిజినల్‌గా భావించడంతో పాటుగా అన్ని రకాల కార్యకలాపాలకు దీన్ని వినియోగించడం జరుగుతుందని తెలియజేయనైనది.

ఆస్తి యొక్క షెడ్యూల్:
ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.103 (బిల్డర్స్ యొక్క షేర్), మొదటి అంతస్తు, "శ్రీ మల్లికార్జున రెసిడెన్సీ", దీని యొక్క ప్లింత్ ఏరియా 1255చ.అ.(కారు పార్కింగ్‌తో కలుపుకొని) అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 30చ.గ. పూర్తి విస్తీర్ణం 1646చ.గ. ఫ్లాట్ నెంబర్లు 21,22,23, 24,25,26,41,42, 43,44,45,46,54,55,174 మరియు 175, సర్వే నెం.841/ఎఎ, 842/1,2,3,4, 843/1,2,3,4,837, 836, భ్రమరాంబికా నగర్, బీరంగూడ, నివాసం అమీన్‌పూర్ గ్రామం, పటాన్‌చెరు మండలం, మెదక్ జిల్లా, ఎంపిపి పటాన్‌చెరు, జడ్‌పిపి మెదక్, సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ సంగారెడ్డి. దీని యొక్క హద్దులు:

ధర్మేందర్ ప్రసాద్
అడ్వకేట్
ఇంటి నెం.6-1-95/59, ఫ్లాట్ నెం.59, అనితా ఎన్‌క్లేవ్, ఫుట్ బాల్ గ్రౌండ్ దగ్గర, యాప్రాల్, మల్కాజ్‌గిరి-మేడ్చల్ జిల్లా, హైదరాబాద్-500 004. ఫోన్:9866572247/ 9866854967

CFL CRISS FINANCIAL LIMITED

(U65993TG1992PLC014687)
Regd. Office: Galaxy, Wing B, 16th Floor, Plot No.1, Sy.No.83/1, Hyderabad Knowledge City, TSIIC, Raidurg Panmaktha, Hyderabad-500081, Telangana, India.

31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి ఆడిట్ చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 52(4)తో చదవగల రెగ్యులేషన్ 52(8) ద్వారా అవసరమైన డిస్‌క్లోజర్స్

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31-12-2021 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31-03-2022 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	238,971,382	225,342,131	1,011,947,200
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	34,779,009	68,597,701	322,096,986
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	34,779,009	68,597,701	322,096,986
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	30,375,598	53,556,785	231,295,888
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం మరియు ఇతర సమగ్ర ఆదాయం	30,407,250	53,824,567	231,398,475
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	76,712,680	76,712,680	76,712,680
7	రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	1,577,932,035	1,352,521,286	1,455,840,793
8	సెక్యూరిటీ ప్రీమియం ఖాతా	712,352,500	712,352,500	712,352,500
9	నికర విలువ	1,654,644,715	1,429,233,959	1,532,553,473
10	ఔట్‌స్టాండింగ్ డెట్	3,784,618,797	2,832,059,838	2,536,722,306
11	ఔట్‌స్టాండింగ్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్స్			
12	డెట్ ఈక్విటీ రేషియో	2.29	1.98	1.66
13	వాటా ఒక్కింటికి రాబడి			
	1. బేసిక్	3.96	6.98	30.15
	2. డైల్యూటెడ్	3.96	6.98	30.15
14	క్యాపిటల్ రిడెంప్షన్ రిజర్వు	16,760,780	16,760,780	16,760,780
15	డిబెంచర్ రిడెంప్షన్ రిజర్వు	వర్తించదు	వర్తించదు	వర్తించదు
16	డెట్ సర్వీసు కవరేజ్ రేషియో	వర్తించదు	వర్తించదు	వర్తించదు
17	ఇంటర్ సర్వీస్ కవరేజ్ రేషియో	వర్తించదు	వర్తించదు	వర్తించదు

గమనిక:
ఎ) సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్ మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్") యొక్క రెగ్యులేషన్ 52 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేయబడిన 31, డిసెంబర్,2022తో త్రైమాసికానికి సంబంధించి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com వద్ద అందుబాటులో ఉన్నాయి.
బి) లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 52(4)లో పేర్కొనబడిన ఇతర లైన్ ఐటంల కొరకు, సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజ్ బిఎస్ఇ లిమిటెడ్‌కు డిస్‌క్లోజర్స్ చేయబడినవి మరియు www.bseindia.com పై కూడా అప్లోడ్ చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున & కొరకు
Criss Financial Limited
(గతంలో "క్రిస్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ లిమిటెడ్"గా తెలిసినది)
అశీష్ కుమార్ దమని
పూర్తి కాలపు డైరెక్టర్
DIN No. 08908129

ప్రదేశం:హైదరాబాద్
తేది: జనవరి 30, 2023

SIGACHI INDUSTRIES LIMITED

CIN:L24110TG1989PLC009497
Regd. Office: 229/1 & 90, Kalyan's Tulsiram Chambers, Madinaguda, Hyderabad, Telangana, 500049
Telephone:+91 40 40114874, E-mail: cs@sigachi.com Website: www.sigachi.com

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కోసం సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (స్టాండ్‌అలోన్& కన్సాలిడేటెడ్) ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి సిద్ధం చేయబడినది

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 31.12.2022 Unaudited	30.09.2022 Unaudited	31.12.2021 Unaudited	తొమ్మిది నెలల ముగింపు 31.12.2022 Unaudited	31.12.2021 Unaudited	ముగిసిన సం॥ 31.03.2022 Audited	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.12.2022 Unaudited	30.09.2022 Unaudited	31.12.2021 Unaudited	తొమ్మిది నెలల ముగింపు 31.12.2022 Unaudited	31.12.2021 Unaudited	ముగిసిన సం॥ 31.03.2022 Audited
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	6,661.34	7,943.04	6,702.16	21,936.65	17,943.55	25,203.44	7,013.53	8,467.60	6,611.71	23,474.79	17,864.32	25,291.94
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	1,174.53	1,324.53	1,172.09	3,941.15	3,530.21	4,896.56	1,232.03	1,521.65	1,217.98	4,414.59	3,650.02	5,159.87
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,174.53	1,324.53	1,172.09	3,941.15	3,530.21	4,896.56	1,232.03	1,521.65	1,217.98	4,414.59	3,650.02	5,159.87
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	932.42	1,191.88	930.19	3,213.08	2,760.20	3,802.88	982.49	1,357.98	954.82	3,622.06	2,840.09	4,003.73
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	934.41	1,194.05	931.41	3,219.05	2,763.04	3,810.11	981.27	1,376.05	952.61	3,564.09	2,832.48	3,939.51
6	ఈక్విటీ వాటా మూలధనం	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25	3,074.25
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	21,607.35	-	-	-	-	-	21,965.51
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున)												
	బేసిక్ (రూ.)	3.03	3.88	3.76	10.45	11.15	14.66	3.20	4.42	3.86	11.78	11.47	15.44
	డైల్యూటెడ్ (రూ.)	3.03	3.88	3.76	10.45	11.15	14.66	3.20	4.42	3.86	11.78	11.47	15.44

గమనికలు:
1. 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కొరకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై పేర్కొనట్లు ఉంది. ఇవి ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30.01.2023 న నిర్వహించిన వారి సంబంధిత సమావేశాల్లో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే రికార్డుపై తీసుకోబడినవి. పై పేర్కొన్న ఫలితాలకు పరిమిత సమీక్షను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.
2. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసికం కొరకు మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కొరకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలకు సంబంధించి పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు: (www.bseindia.com, www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.sigachi.com) పై అందుబాటులో కలవు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున
For SIGACHI INDUSTRIES LIMITED
సం/-
అమిత్ రాజ్ సిన్హా
మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఒ

ప్రదేశం: హైదరాబాద్
తేది:30-01-2023

TCI — LEADERS IN LOGISTICS

ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
CIN: L70109TG1995PLC019116
రిజిస్టర్డు ఆఫీసు: ఫ్లాట్ నెం.లు 306& 307, 1-8-271 నుండి 273, అశోక భూపాల్ చాంబర్స్, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్-500003 (టిఎస్)
కార్పొరేట్ ఆఫీసు: టిసిఐ హౌస్, 69 ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్-32, గురుగ్రామ్-122 001, హర్యానా
Tel: +91 124 2381603-07, Fax: +91 124 2381611, E-mail : secretarial@tcil.com, Website: www.tcil.com

(రూ.లక్షల్లో, షేర్డేటాకోసం)

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

వివరాలు	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 31-12-22 (ఆడిట్ చేయనివి)	30-09-22	31-12-21	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-22	31-12-21	ముగిసిన సం॥నికి 31-03-22 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31-12-22 (ఆడిట్ చేయనివి)	30-09-22	31-12-21	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-22	31-12-21	ముగిసిన సం॥నికి 31-03-22 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	90,972	85,849	76,646	2,59,134	2,13,000	2,93,570	97,375	93,946	84,300	2,82,144	2,37,127	3,27,659
పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం	10,534	6,816	8,776	25,889	21,955	30,309	8,746	7,076	8,639	23,639	21,528	30,280
అదనం: జెవి మరియు అసోసియేట్ యొక్క నికర లాభం/(నష్టం)లో వాటా	-	-	-	-	-	-	1,018	1,383	722	3,376	1,796	2,767
మినహాయింపుగల ఐటంల తరువాత పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం	10,534	6,816	8,776	25,889	21,955	30,309	9,764	8,459	9,361	27,015	23,324	33,047
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం	9,534	5,741	7,759	22,938	19,433	26,743	8,660	7,300	8,281	23,818	20,644	29,282
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) & ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	9,429	5,607	7,652	22,650	19,260	26,566	8,721	7,166	8,430	23,681	20,737	29,671
చెల్లించిన ఈక్విటీ వాటాల మూలధనం (ముఖ విలువ రూ.2/-)	1,550	1,550	1,546	1,550	1,546	1,547	1,550	1,550	1,546	1,550	1,546	1,547
వాటా ఒక్కింటికి రాబడి-ఇపిఎస్ (వార్షికం కానిది)-రూ.లో	-	-	-	1,49,813	1,23,968	1,29,760	-	-	-	1,62,395	1,34,227	1,41,481
వాటా ఒక్కింటికి రాబడి-ఇపిఎస్ (వార్షికం చేయబడలేదు) రూ.లో												
వాటా ఒక్కింటికి రాబడి	12.31	7.42	10.05	29.62	25.17	34.63	11.08	9.34	10.61	30.45	26.45	37.50
డైల్యూటెడ్ ప్రతి వాటాకు రాబడి	12.26	7.39	10.00	29.51	25.06	34.48	11.03	9.31	10.56	30.34	26.33	37.34
సెక్యూరిటీస్ ప్రీమియం అకౌంట్	-	-	-	3,354	2,628	2,737	-	-	-	3,354	2,628	2,737
నెట్ వర్త్	-	-	-	1,51,363	1,25,514	1,31,307	-	-	-	1,63,945	1,35,773	1,43,028
క్యాపిటల్ రిడెంప్షన్ రిజర్వ్	-	-	-	194	194	194	-	-	-	194	194	194
డెట్ సర్వీస్ కవరేజ్ నిష్పత్తి (డిఎస్‌సిఆర్)	-	-	-	12.8	8.9	9.9	-	-	-	12.6	8.9	10.2
ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ నిష్పత్తి (ఐఎస్‌సిఆర్)	-	-	-	57.0	33.4	38.7	-	-	-	49.3	30.2	35.6
డెట్ ఈక్విటీ నిష్పత్తి	-	-	-	0.1	0.1	0.1	-	-	-	0.1	0.1	0.1

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 మరియు 52 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలు చేయబడిన త్రైమాసిక/ అర్థసంవత్సరం యొక్క ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలలకు సంబంధించిన ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్లు (www.bseindia.com మరియు www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.tcil.com) పై అందుబాటులో ఉంటాయి.
2) 31, డిసెంబర్, 2022తో ముగిసిన పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 30, జనవరి, 2023న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 నియమాలను అనుసరించి ఈ ఆర్థిక ఫలితాల యొక్క "పరిమిత సమీక్ష"ను చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.

For Transport Corporation of India Ltd.
వినీత్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: న్యూ ఢిల్లీ
తేది: 30 జనవరి, 2023

MOLD-TEK TECHNOLOGIES LIMITED

Registered Office: Plot No. 700, Door No. 8-2-293/82/A/700, Road No. 36, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana.
CIN: L25200TG1985PLC005631. Ph No: 40300300, Fax No: 40300328. Email: ir@moldtekindia.com Website: www.moldtekgroup.com

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

ఇపిఎస్ కొరకు రూ.లక్షల్లో మినహా

వివరాలు	స్టాండ్‌అలోన్: త్రైమాసిక ముగింపు 31.12.2022 (Unaudited)	30.09.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	తొమ్మిది నెలల ముగింపు 31.12.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	సం॥ ముగింపు 31.03.2022 (Audited)	కన్సాలిడేటెడ్: త్రైమాసిక ముగింపు 31.12.2022 (Unaudited)	30.09.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	తొమ్మిది నెలల ముగింపు 31.12.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	సం॥ ముగింపు 31.03.2022 (Audited)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	3687.56	3193.36	2267.07	9556.93	6635.03	9314.13	4111.62	3505.00	2462.14	10553.05	7203.99	10120.49
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	1219.35	905.33	224.21	2541.67	1152.32	1780.87	1226.30	911.58	227.43	2557.20	1167.11	1798.10
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	1219.35	905.33	224.21	2541.67	1152.32	1780.87	1226.30	911.58	227.43	2557.20	1167.11	1798.10
పన్ను తరువాత ముందు కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	914.01	678.87	163.47	1901.28	848.85	1317.16	920.96	685.00	166.68	1915.60	859.18	1329.93
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	1019.74	911.99	446.38	2235.95	1369.79	1747.41	1030.23	924.40	450.01	2271.59	1382.22	1769.46
ఈక్విటీ వాటా మూలధనం	564.85	564.85	564.85	564.85	564.85	564.85	564.85	564.85	564.85	564.85	564.85	564.85
(వాటా ఒక్కింటికి రాబడి 2/- చొప్పున)												
ఎ) బేసిక్	3.24	2.40	0.58	6.73	3.01	4.66	3.26	2.43	0.59	6.78	3.04	4.71
బి) డైల్యూటెడ్	3.17	2.35	0.58	6.59	3.01	4.57	3.19	2.37	0.59	6.64	3.04	4.61

గమనిక :
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలు చేయబడిన 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కోసం ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: (www.bseindia.com మరియు www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.moldtekgroup.com) పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Mold-Tek Technologies Limited
సం/- జె. లక్ష్మణ రావు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00649702

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30.01.2023

అనేక పొరపాట్లకు జాప్యమే కారణం.
- జెఫర్‌సన్

నేరస్తులకు స్వేచ్ఛ!

సంపాదకీయం

ఎన్ఐఎ, సిబిఐ, ఇడి వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని పోలీసులు సాగిస్తున్న నిర్వాకంతో నిర్దోషులు జైళ్లలో మగ్గుతుంటే నేరస్తులు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. పరివార్ పాలకులు తమ అనుయాయులకు అనుకూలంగా దర్యాప్తులను ప్రభావితం చేస్తున్న తీరు, తమను ప్రశ్నించేవారిని హింసిస్తున్న కక్షపూరిత వైఖరి దారుణంగా ఉన్నాయి. 2002 గుజరాత్ మత ఘర్షణల్లో పట్టపగలు వేలాది మంది ముస్లిం మైనార్టీలపై హత్యాకాండ సాగింది. ఈ ఘటనల్లో అరెస్టు చేయబడ్డ నిందితులు మెల్లమెల్లగా నిర్దోషులుగా విడుదలవుతున్నారు. తాజాగా 14మంది నిందితులను నిర్దోషులుగా తేల్చుతూ హాలోల్ కోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ సరైన ఆధారాలు సమర్పించలేదని కేసును కొట్టేసింది. మత ఘర్షణలు 2002లో జరగ్గా, చార్జిషీట్ 2004లో నమోదైంది. కోర్టు విచారణ 18 ఏండ్ల తర్వాత మొదలైందంటేనే ఆ రాష్ట్ర ప్రభుత్వ తాత్సారం ఎంతలా ఉందో బోధపడుతుంది. 'నేరం జరిగిన చోట నిందితుల పాత్ర ఉందని నిరూపణ కాలేదు. నిందితులు వాడిన కత్తులు, గొడ్డళ్ల వంటివేవీ కేసు విచారణ జరిపిన పోలీసులు సేకరించలేదు. ఆయుధాలు, పెట్రోల్, కిరసనాయల్ వంటి పదార్థాలు నేరం జరిగిన చోట వాడినట్టు ఆధారాలు లభ్యం కాలేదనీ, కొంతమంది కనిపించలేదనే కారణంతో నిందితుల్ని దోషులుగా నిర్ధారించలేమ'ని న్యాయస్థానం అభిప్రాయపడింది. వీటినిబట్టి దోషులను రక్షించడానికి ప్రాసిక్యూషన్ ఎంత పక్షపాతంగా ఉందో విదితమవుతోంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లఖింపూర్ ఖేరీ ఘటనలో ప్రధాన నిందితుడైన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజరు కుమార్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాకు కూడా మధ్యంతర బెయిల్ మంజూరయింది. 2021 అక్టోబర్ 3న లఖింపూర్ ఖేరీ జిల్లాలోని టికునియాలో అప్పటి ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పర్యటనను వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న రైతులను ఆశిష్‌మిశ్రా, తన అనుచరగణం వాహనాలతో తొక్కించడం వల్ల ఎనిమిది మంది రైతులు, ఓ జర్నలిస్టు మరణించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఆశిష్ మిశ్రాకు బెయిల్ లభించడం ప్రజలకు ఎటువంటి సంకేతాన్నిస్తుంది? అంతేకాదు, ఉన్నావో అత్యాచార నిందితులకూ బెయిల్ మంజూరయింది.

> భారతీయ దర్యాప్తు సంస్థలు, పోలీసు వ్యవస్థ వృత్తి నైపుణ్యం, సామర్థ్యంలో పేరెన్నిక గన్నవే. ఎన్నో క్లిష్టమైన కేసుల్ని ఛేదించి ఘరానా మోసగాళ్లను కటకటాల వెనక్కు నెట్టిన ఘన చరిత్ర ఉన్నవే. అలాంటి వారు కొన్ని కేసుల్లో కనీస ఆధారాలు కూడా కోర్టులకు సమర్పించలేదంటే ఎవరూ నమ్మలేరు. ఇలాంటివాటికి నేరస్తులను రక్షించాలన్న ప్రభుత్వాల ఒత్తిళ్లే తప్ప వేరే కారణాలుండబోవు.



మరోవైపు భీమా కోరెగావ్ కేసులో నిందితులకు బెయిల్ మంజూరు చేయడానికి మాత్రం కేంద్రం ఆధీనంలోని ఎన్ఐఎ ఎన్ని వికృత వాదనలు చేస్తోందో లోకానికి తెలియనిది కాదు. పండు ముదుసలి, పార్కిన్‌సన్ వ్యాధిగ్రస్తుడైన ఫాదర్ స్టాన్ స్వామి జైలులోనే మగ్గి తుది శ్వాస విడిచిన దుస్థితి. ద్రవాహారం తీసుకోవడానికి స్ట్రా కూడా ఇవ్వడానికి నిరాకరించిన మహారాష్ట్ర పోలీసులను ఏమనుకోవాలి? అలాగే 80శాతానికి పైగా వైకల్యంతో బాధపడుతున్న ప్రొఫెసర్ సాయిబాబా బెయిల్ విషయంలో ఎన్ఐఎ ఎంత అమానుషంగా వ్యవహరించిందో చూశాం. జర్నలిస్టు సిద్ధికీ కప్పన్ కేసు గురించి యావత్ ప్రపంచ మీడియా విస్తుపోయిన వైనం మరో ఉదాహరణ. జైళ్లలో చిత్ర హింసలు, బెయిల్ నిరాకరణల గురించి ఇంకెన్నో... తప్పుడు కేసులు బనాయించడంలోనూ మన పోలీసులది అందె వేసిన చెయ్యి. సీఏఏ వ్యతిరేక ఆందోళనల సందర్భంగా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఢిల్లీ పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో జగద్విదితం.

భారతీయ దర్యాప్తు సంస్థలు, పోలీసు వ్యవస్థ వృత్తి నైపుణ్యం, సామర్థ్యంలో పేరెన్నిక గన్నవే. ఎన్నో క్లిష్టమైన కేసుల్ని ఛేదించి ఘరానా మోసగాళ్లను కటకటాల వెనక్కు నెట్టిన ఘన చరిత్ర ఉన్నవే. అలాంటి వారు కొన్ని కేసుల్లో కనీస ఆధారాలు కూడా కోర్టులకు సమర్పించలేదంటే ఎవరూ నమ్మలేరు. ఇలాంటివాటికి నేరస్తులను రక్షించాలన్న ప్రభుత్వాల ఒత్తిళ్లే తప్ప వేరే కారణాలుండబోవు. అదే సమయంలో నిర్దోషులు బయటకు రాకుండా నిర్బంధించే అమానుష, కర్కశ వాదనలు చేయడం, విషమ షరతులను విధించడం పాలకులు పోలీసును నిర్దేశించడం వల్లనే అన్నది నిర్వివాదాంశం. సాధారణంగా న్యాయవ్యవస్థ సాక్ష్యాధారాలనుబట్టి వ్యవహరిస్తుంది. కాని, దాన్ని కూడా తన గుప్పెటపెట్టుకోవాలని మోడీ సర్కారు చేస్తున్న కుటిల యత్నాలు చూస్తూనే ఉన్నాం. న్యాయం, ధర్మం నిష్పక్షపాతంగా ఉండాలి. నేరస్తులు జైళ్లలోనూ నిరపరాధులు స్వేచ్ఛగానూ ఉండాలి. ప్రజలు పాలకుల చేష్టలను పసిగట్టి కుట్రలను వమ్ము చేయాలి.



పలక పగిలిపోయింది

పలక పగిలిపోయింది
గుడి ముందు బడిని
మోకరిల్ల జేసిన మతోన్మాదుల దాడికి
అదిప్పుడు చిద్రమైంది
పలకంటే పలక కాదు సుమా!
అది ఉపాధ్యాయుని మనోఫలకం
అక్షరాలను అస్త్రాలుగా మార్చి
విద్యార్థి అమ్ములపొది నింపే కర్మాగారం
రేపటి పౌరుల నగిషీలుచెక్కే కార్యక్షేత్రం
విశ్వమంతా విస్తరించిన
విజ్ఞానానికి పాదు అదే
అక్కడ ప్రశ్నలు పాదుకుంటే
పాలకులు బాదుకుంటారు
అందుకే
ప్రశ్నల పీకనులిమేందుకు
ఇప్పుడు మూకల్ని వదిలారు
వాళ్ళు ఉత్త మూకలేం కాదుసుమా!
బ్రూనో హంతకుల వారసులు
ఏలేవాడి మస్తిష్కానికి ప్రతీకలు
వాళ్లనిప్పుడుపేక్షిస్తే...
ఉదయించే సూర్యుడు
దేహంలో రక్తం యొక్క రంగు
ఎర్రగా ఎందుకుందంటూ
మనలో అనుమానాలు రాజేస్తారు
ఇంకేముంది
అనుమానం చుట్టూ మనం
అధికారం చుట్టూ వాళ్ళు
అలా ఎంతకాలం సహిద్దాం
రండీ!
జీవించి ఉన్నవాల్లెవరైనా ఉంటే
లేచిరండి!
పగిలిన పలక ముక్కల్ని
ఏరి ఒక్కటిగా కూర్చి
స్వేచ్ఛా కపోతానికి రెక్కలుగా చేద్దాం

- ఏబూషి నర్సింహ,
సెల్: 9542806804

"అద్దె సరుకులు" - సామ్రాజ్యవాదం


ప్రభాత్ పట్నాయక్

అర్థశాస్త్రంలో "అద్దె సరుకు" అనేదాని గురించి చాలా చర్చ ఉంది. మామూలుగా పెట్టుబడిదారుడు తాను ఎన్ని సరుకులు ఉత్పత్తి చేయదలిస్తే అంత పెట్టుబడి పెడతాడు. కాని కొన్ని రకాల సరుకులు ఎంత పెట్టుబడి పెట్టినప్పటికీ, అనుకున్నంత మేరకు ఉత్పత్తి కావు. వాటి ఉత్పత్తి ప్రకృతి విధించే పరిమితులకు లోబడివుంటుంది. వ్యవసాయ ఉత్పత్తులు అటువంటివే. ఉదాహరణకు పత్తి. పెట్టుబడిదారుడు ఎంత పత్తి కావాలనుకుంటే అంత పరిమాణంలో దానిని అన్ని వేళలా సంపాదించలేడు. ఎంత పత్తి దొరికితే అంతమేరకే వస్త్రాలను ఉత్పత్తి చేయగలడు. ఈ పత్తి పంట ఏ మేరకు అభివృద్ధి చెందుతూవుంటుందో ఆ మేరకే అతడు తన ఉత్పత్తిని పెంచుకోగలడు. శాస్త్ర సాంకేతిక పరిశోధనలతో ఆ పత్తి దిగుబడిని పెంచగలిగినా, అది కొంతమేరకే సాధ్యం అవుతుంది. అందుచేత వస్త్రాల ఉత్పత్తిపై అంతిమంగా పత్తి లభ్యత నిర్ణయాత్మక ప్రభావం చూపుతుంది. పత్తి వంటివే చాలా "అద్దె సరుకులు" ఇంకా ఉన్నాయి.

సాంప్రదాయ పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలలో పేరు పొందిన డేవిడ్ రికార్డో భూమిని కూడా ఒక అద్దె సరుకుగా పరిగణించాడు. యూరప్‌లో కార్మికులు ప్రధానంగా ఆహారంలో వినియోగించే మొక్కజొన్న (ఇక్కడ మనం బియ్యం లేదా గోధుమ ఉపయోగించినట్టుగా) ఉత్పత్తికి అవసరమైన భూమి పరిమితంగా ఉంది. నాసిరకం భూముల్లో మొక్కజొన్నను పండించడానికి సిద్ధపడినా, అంతకంతకూ పనికిరాని భూమి మాత్రమే దొరికే పరిస్థితి వచ్చింది. చివరికి ఆ భూమిమీద పండించడానికి పనిచేసే కూలీలకు చాలినంత కూడా పండని భూములే మిగిలాయి. అందుచేత మొక్కజొన్న సాగు ద్వారా మిగులును ఒకానొక స్థాయికి మించి పోగుచేసుకోవడం పెట్టుబడిదారుడికి అసాధ్యం అయిన పరిస్థితి వచ్చింది. దీనినే రికార్డో "నిశ్చల స్థితి" అన్నాడు. అంటే ఆ స్థితిలో మిగులు శూన్యం. కనుక వృద్ధి కూడా శూన్యంగానే ఉంటుంది. ఒక "అద్దె సరుకు"గా భూమి పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను ఒక నిశ్చల స్థితిలోకి నెట్టింది. అటువంటి స్థితిని వాయిదా వేయగలమేమో గాని పూర్తిగా ఆపు చేయడం అసాధ్యం. ఇదీ రికార్డో చెప్పినది.

> ఒక పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక వృద్ధిరేటు దీర్ఘకాలంలో ఏవిధంగా ప్రభావితం అవుతుందో వివరించడానికి సాంప్రదాయ పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు కాని, ఆధునిక బూర్జువా ఆర్థికవేత్తలు కాని అద్దె సరుకు అనే భావనను ఏవి ధంగా తెరమీదకు తెచ్చారో మనం చూశాం. కాని ఈ దృక్పథం 'సామ్రాజ్యవాదం' అన్న అంశాన్ని అసలు లెక్కలోకి తీసుకోనే తీసుకోదు. అందుచేత వాస్తవంగా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ పరిణామంలో జరిగేదేమిటో ఈ దృక్పథం వివరించలేదు

రికార్డో అభిప్రాయాల ప్రకారం శ్రమ ఎన్నటికీ అద్దె సరుకు కాదు. కార్మికుల నిజవేతనాలు ఒకానొక స్థాయి దాటి పెరగగానే కార్మికులు తమను తాము పునరుత్పత్తి చేసుకోవడం ప్రారంభిస్తారు. ఒకవేళ కార్మిక శక్తికి కొరత ఏర్పడితే వారి డిమాండ్ పెరిగి జీతాలు పెరుగుతాయి. అప్పుడు వారు తమను పునరుత్పత్తి చేసుకుంటారు. (వివాహాలు చేసుకుని సంతానాన్ని కంటారు) దాంతో కార్మిక శక్తి కొరత తీరిపోతుంది. అందుచేత కార్మికులు ఎన్నటికీ అద్దెసరుకు కారు. కొత్త తరం కార్మికులు తయారు కావడానికి కొంత సమయం పట్టవచ్చు. కాని దీర్ఘకాలంలో కార్మికశక్తి (ఇందాకటి ఉదాహరణలో భూమి మాదిరిగా) పెట్టుబడి పోగుబడడాన్ని ఎన్నటికీ నిరోధించలేదు. ఇది రికార్డో అవగాహన.

దానికి పూర్తి విరుద్ధంగా ఆధునిక బూర్జువా ఆర్థికవేత్తలు కార్మికశక్తిని అద్దెసరుకుగానే పరిగణిస్తారు. జనాభా పెరుగుదల రికార్డో చెప్పినట్టుగా ఒకే తీరుగా ఎప్పుడూ పెరుగుతూవుండదు. జనాభా పెరుగుదలను నియంత్రించే అంశాలు అనేకం ఉంటాయి. అందుచేత పెట్టుబడి తగినంత ఉన్నా పని చేసే కార్మికులు దొరకని పరిస్థితి వస్తుంది. అందుచేత కార్మికులు కూడా అద్దెసరుకుగానే ఉంటారు. సాంకేతిక అభివృద్ధి కొంతవరకూ కార్మిక కొరతను అధిగమించడానికి తోడ్పడవచ్చు. కాని కార్మికులే అవసరంలేని ఉత్పత్తి అంటూ ఏదీ ఉండదు. జనాభా పెరుగుదల 3శాతం ఉందనుకోండి. అప్పుడు కార్మిక శక్తి పెరుగుదల కూడా 3శాతం ఉంటుంది.ఉత్పాదకత పెరుగుదల 2శాతం ఉందనుకోండి. అప్పుడు ఆర్థిక వృద్ధి దీర్ఘకాలంలో 5శాతం ఉంటుంది. అంతకన్నా ఎక్కువ ఉండదు. ఇదీ ఆధునిక బూర్జువా ఆర్థికవేత్తలు భావించేది.


ఒక పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక వృద్ధిరేటు దీర్ఘకాలంలో ఏవిధంగా ప్రభావితం అవుతుందో వివరించడానికి సాంప్రదాయ పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు కాని, ఆధునిక బూర్జువా ఆర్థికవేత్తలు కాని అద్దె సరుకు అనే భావనను ఏవి ధంగా తెరమీదకు తెచ్చారో మనం చూశాం. కాని ఈ దృక్పథం 'సామ్రాజ్యవాదం' అన్న అంశాన్ని అసలు లెక్కలోకి తీసుకోనే తీసుకోదు. అందుచేత వాస్తవంగా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ పరిణామంలో జరిగేదేమిటో ఈ దృక్పథం వివరించలేదు

ఒక పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా తన దేశపు అంతర్గత మార్కెట్‌కు మాత్రమే పరిమితం అయివుండదో, అదే విధంగా అది తన అంతర్గత వనరుల లభ్యతకే పరిమితం చేసుకోదు. అది ప్రపంచం అంతా తిరిగి నిర్దాక్షిణ్యంగా ఎక్కడెక్కడి వనరులనూ, మానవ వనరులతో సహా, కొల్లగొట్టి తన దేశీయ మార్కెట్‌కు తోడు చేస్తుంది. అందుచేత అద్దె సరుకు పెట్టుబడిదారీ ఆర్థికవృద్ధిరేటును దీర్ఘకాలంలో నియంత్రిస్తుంది అన్న సిద్ధాంతం అర్థం లేనిది.

కార్మికశక్తినే ఉదాహరణగా తీసుకుందాం. 19వ శతాబ్దపు తొలి సంవత్సరాలలో ఆఫ్రికా ఖండం నుండి దాదాపు రెండు కోట్లమందిని బలవంతంగా బానిసలుగా మార్చి "కొత్త ప్రపంచానికి" (అమెరికా ఖండానికి) తరలించారు. వారిని అక్కడ గనుల్లో, తోటల్లో చాకిరీకి వినియోగించారు. అక్కడి ఉత్పత్తులు సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో (యూరప్‌లోని దేశాలు) అదనపు మిగులు పోగుబడడానికి దోహదం చేశాయి. ఆ తర్వాత బానిస విధానం అంతం అయింది. అటుతర్వాత, 19వ శతాబ్దపు రెండవ భాగం నుండి (అంటే 1850 తర్వాతనుండి) మొదటి ప్రపంచయుద్ధం వరకూ 5 కోట్లమంది భారతీయ, చైనా కార్మికులు ప్రపంచంలోని ఇతర ఉష్ణ, సమశీతోష్ణ మండలాల్లో పని చేయడానికి తరలించబడ్డారు. భారతీయ కార్మికులను వెస్ట్ ఇండీస్ దీవులలో, ఫిజీలో, మారిషస్‌లో, తూర్పు, దక్షిణ ఆఫ్రికాల్లో పనులకు నియమిస్తే, చైనా కూలీలను పసిఫిక్ మహాసముద్ర తీరం వెంబడి ఉన్న దేశాల్లో పనుల్లో నియమించారు. ఈ విధంగా వలసలు పోయినవారంతా అక్కడే స్థిరపడకపోయినా, వారిలో గణనీయమైన భాగం మాత్రం స్థిరపడ్డారు.

రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం పెట్టుబడిదారీ విధానం అంతకు ముందెన్నడూ చూడని వృద్ధిని చవి చూసింది. ఆ కాలంలో సంపన్న దేశాల్లో జనాభా వాస్తవానికి తగ్గిపోయింది. అంటు కార్మిక శక్తిలో కూడా వృద్ధి సున్నా అయిపోయింది. కాని అప్పుడు కూడా ఆ సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికశక్తికి ఏనాడు కొరత రాలేదు. భారతదేశం నుండి, పాకిస్థాన్ నుండి, వెస్ట్ ఇండీస్ నుండి కార్మికులు బ్రిటన్‌లో పనులు చేయడానికి వెళ్ళారు. అల్జీరియా, ట్యునీసియా, మొరాకో దేశాలనుండి ఫ్రాన్స్‌కు వెళ్ళారు. టర్కీ కార్మికులు జర్మనీ వెళ్ళారు. ఇప్పుడు కూడా తూర్పు యూరప్‌లోని పూర్వ సోషలిస్టు దేశాలనుండి పశ్చిమ యూరప్‌లోని సంపన్న పెట్టుబడిదారీ దేశాలకు కార్మికులు తరలివస్తున్నారు. అటు లిథువేనియా నుండి ఇటు ఉక్రెయిన్ దాకా అన్ని దేశాల కార్మికులూ పశ్చిమ యూరప్ దేశాలలో పనులకు తరలిపోతున్నారు. పశ్చిమ సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో సంపద పోగుబడడం కోసం వెనుకబడ్డ ఇతర దేశాలనుండి చౌకగా తమ శ్రమను అమ్ముకోడానికి సిద్ధపడిన కార్మికులు పోతున్నారు.

ఆ విధంగా పెట్టుబడి ఈ ప్రపంచం నెత్తిమీద కూచుని కోట్లాదిమంది కార్మికులను వేలాది మైళ్ళ దూరాలకు తరలిస్తోంది. అది కేవలం తన పెట్టబడి పోగుబడడం కోసం మాత్రమే. అంటే పెట్టుబడి పోగుబడే ప్రక్రియను కార్మికశక్తి నియంత్రించడం లేదు. పెట్టుబడి పోగుబడడం అనేది నిరంతరాయంగా కొనసాగడానికి వీలుగా కార్మికశక్తి సర్దుబాటు అవుతోంది. అందుచేత ఆధునిక బూర్జువా ఆర్థికవేత్తలు చెప్పేటట్టు కార్మికశక్తి "అద్దె సరుకు" అన్న భావన పూర్తిగా తప్పు.



పెట్టుబడి పోగుబడడం అనేది కేవలం సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో పరిమిత భూభాగాలలో లభించే ముడిసరుకులను ఉపయోగించి చేసే ఉత్పత్తి కార్యకలాపాలకే పరిమితం కాలేదు. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం జౌళి పరిశ్రమకు సంబంధించిన పారిశ్రామిక విప్లవంతో మొదలైంది. కాని ఆ పారిశ్రామిక విప్లవం సంభవించిన శీతల ప్రదేశాలలో అసలు పత్తి ఏనాడూ పండదు. అంటే, మొదటినుంచీ పెట్టుబడిదారీ వ్యవస్థ ముడిసరుకుల కోసం, ఆహార ధాన్యాలకోసం ఇతర ప్రాంతాలమీద ఆధారపడి నడిచింది. వాటిని తన సామ్రాజ్యవాద ఆధిపత్య విధానాల ద్వారా సేకరించింది. ఆ సంపన్న పెట్టుబడి దారీ దేశాలకుండే పరిమిత భూభాగం పెట్టుబడి పోగుబడడానికి ఏనాడూ ఒక సమస్య కానేలేదు.

వలసపాలన కాలంలో ఆహారధాన్యాలు, ముడిసరుకులు వలసల నుండి ఎటువంటి ప్రతిఫలమూ చెల్లించకుండానే బలవంతంగా పట్టుకుపోయేవారు. ఆ వలస పాలన అంతం అయిపోయాక, అటువంటి ఏకపక్ష బదలాయింపులు తగ్గాయి. కాని అప్పటికే ఆ ఉత్పత్తుల విలువలను ఎంతగా కుదించివేశారంటే, ఆ పాటి ధరను వాటికి చెల్లించడం సంపన్న పెట్టుబడిదారీ దేశాలకు పెద్ద సమస్యగా లేకుండా పోయింది.

> తనకు అవసరమైన ముడిసరుకులను కావలసినమేరకు పొందడానికి సామ్రాజ్యవాదం ఆ సరుకులను ఉత్పత్తి చేసే దేశాల మార్కెట్లను అవసరమైతే నియంత్రిస్తుంది. వాటి ఉత్పత్తి ఒకవేళ తగ్గినా, తనకు కావలసినమేరకు వాటిని పొందడానికి వీలుగా మూడో ప్రపంచదేశాలలో వాటి వినియోగం తక్కువ ఉండేలా చేయగలుగుతుంది. అందుకు ఇప్పుడు ఎటువంటి ప్రత్యక్ష రాజకీయ జోక్యమూ అవసరమే లేదు. నయా ఉదారవాద విధానాలే ఆ పని చేస్తాయి.

రికార్డో తన 'అద్దె సరుకుల' సిద్ధాంతాన్ని ప్రతిపాదించినప్పుడు సంపన్న పెట్టుబడిదారీ దేశాలకు పరిమిత భూభాగం మాత్రమే ఉన్నందువలన అక్కడ అవసరమైన ముడిసరుకుల (వ్యవసాయ ఉత్పత్తుల, ఖనిజాల) ధరలు క్రమంగా పెరిగిపోతాయని, దాని ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు సాపేక్షంగా తక్కువగా ఉంటాయని ఊహించాడు. కాని వాస్తవంగా పెట్టుబడిదారీ వ్యవస్థ చరిత్ర మొత్తంగా చూసినప్పుడు (ప్రపంచ యుద్ధాల వంటి అరుదైన సందర్భాలలో తప్ప) ఎప్పుడూ పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు వ్యవసాయ ఉత్పత్తుల ధరల కన్నా ఎక్కువగానే కొనసాగుతున్నాయి. రికార్డో సిద్ధాంతానికి భిన్నంగా వాస్తవ అనుభవం ఉంది.

తనకు అవసరమైన ముడిసరుకులను కావలసినమేరకు పొందడానికి సామ్రాజ్యవాదం ఆ సరుకులను ఉత్పత్తి చేసే దేశాల మార్కెట్లను అవసరమైతే నియంత్రిస్తుంది. వాటి ఉత్పత్తి ఒకవేళ తగ్గినా, తనకు కావలసినమేరకు వాటిని పొందడానికి వీలుగా మూడో ప్రపంచదేశాలలో వాటి వినియోగం తక్కువ ఉండేలా చేయగలుగుతుంది. అందుకు ఇప్పుడు ఎటువంటి ప్రత్యక్ష రాజకీయ జోక్యమూ అవసరమే లేదు. నయా ఉదారవాద విధానాలే ఆ పని చేస్తాయి. ఆ విధానాలలో అంతర్గతంగా ఇమిడివున్న షరతులద్వారా, ఆ యా దేశాలమీద "పొదుపు" చర్యలను రుద్దుతాయి. అప్పుడు అక్కడి ప్రజల కొనుగోలుశక్తి పడిపోతుంది. దాని కారణంగా వారి వినియోగం తగ్గిపోతుంది. అప్పుడు అక్కడ మిగులు సరుకును సామ్రాజ్య వాదుల చవకగా కొనుగోలు చేయగలుగుతారు. అందుచేత రికార్డో చెప్పినట్టు "అద్దె సరుకులు" అనేవి ఏ దశలోనూ పెట్టుబడి పోగుబడడానికి ఆటంకంగా నిలవలేదు.

> వలసపాలన కాలంలో ఆహారధాన్యాలు, ముడిసరుకులు వలసల నుండి ఎటువంటి ప్రతిఫలమూ చెల్లించకుండానే బలవంతంగా పట్టుకుపోయేవారు. ఆ వలస పాలన అంతం అయిపోయాక, అటువంటి ఏకపక్ష బదలాయింపులు తగ్గాయి. కాని అప్పటికే ఆ ఉత్పత్తుల విలువలను ఎంతగా కుదించివేశారంటే, ఆ పాటి ధరను వాటికి చెల్లించడం సంపన్న పెట్టుబడిదారీ దేశాలకు పెద్ద సమస్యగా లేకుండా పోయింది.


(స్వేచ్ఛానువాదం)

మారుతున్న ఉపాధి సంబంధాలు


జి. తిరుపతయ్య

సంపద సృష్టికర్తలు కార్మికులు కాదు, పెట్టుబడుదారులే అంటూ స్వయానా ప్రధానమంత్రి లాంటి వ్యక్తులే ప్రకటిస్తుంటే, కార్మికుల పాత్రను నామమాత్రం చేస్తూ సమాజం ఒక విపరీత ధోరణిని తీసుకుంటున్నది. ఈ రకమైన ప్రకటన ద్వారా కార్మికులను ద్వితీయ శ్రేణికి తోసివేయడమే కాకుండా డబ్బు మాత్రమే సమకూర్చిన పెట్టుబడిదారులకు పెద్దపీట వేయడం జరుగుతుంది. ఇలా జరగడానికి ప్రధాన కారణం రాజకీయాలను, ప్రభుత్వాల ఏర్పాటును పెట్టుబడిదారులు శాసించగల స్థాయికి చేరుకోవడమే. అయితే ఇలాంటి భావనలకు దారి తీయడానికి మరో కారణమేమంటే ఒకప్పుడు ఉత్పత్తి ఒకేచోట ఒక కర్మాగారంలో లేదా ఒక కాంప్లెక్స్‌లో ఉండే అనేక కర్మా గారాలలో వర్కర్లందరూ కలిసి ఉత్పత్తి చేసేవారు. అందుచేత పిరియాడికల్‌గా బయటకు వస్తున్న ఉత్పత్తి ఎంతో అందరికీ కనిపించేది. మారిన పరిస్థితులలో ఒక వినియోగ వస్తువుకు సంబంధించిన ఉత్పత్తి ఒకేచోట జరగడం లేదు. ఒకే రకమైన నైపుణ్యం గల వ్యక్తుల ద్వారా కాకుండా వివిధ నైపుణ్యం గల వ్యక్తుల ద్వారా, వివిధ ప్రదేశాలలో వివిధ రకాల విడిభాగాలన్నీ వేరువేరుగా ఉత్పత్తి చేయబడి, అంతిమ వినియోగ వస్తువు మరోచోట తయారవుతుంది. దీని ద్వారా జరిగిన మార్పు ఏమంటే, ఒక ఇండస్ట్రీకి సంబంధించిన వర్కర్లు ఒకే చోట, ఒకే సమయానికి, ఒకే సారూప్యతతో పని చేసే అవకాశం లేకపోవడం వల్ల ఎవ్వరూ ఐక్యతగా ఏర్పడి యాజమాన్యాన్ని నిలదీసే పరిస్థితి లేకుండా పోయింది. అనగా ఉపాధిదారులు క్రమం తప్పకుండా ఒకే చోట పని చేసే అవకాశం లేకపోవడం వల్ల సంఘటిత పడే అవకాశాన్ని కోల్పోయి యాజమాన్యాలతో సంబంధాలు తెగిపోయాయి.

ఇక మరో రకమైన మార్పు ఏమంటే వర్క్ ఫ్రం హెూం అనే కాన్సెప్ట్ మొదలైన తర్వాత ఉద్యోగులు ఎవరూ ఆఫీసులకు వెళ్లవలసిన అవసరం లేకుండా పోయి, కేవలం కంప్యూటర్ల ద్వారా కమ్యూనికేషన్లు తీసుకొని, నెట్ బ్యాంకుల ద్వారా జీతభత్యాలు స్వీకరించి, తమకు కేటాయించిన పనిని పూర్తి చేయడం వలన ఉద్యోగికి యజమానికి సంబంధాలలో విపరీతమైన మార్పులు వచ్చాయి. అనేక సందర్భాలలో నెలలు సంవత్సరాలు ఒక కంపెనీకి సేవలు అందించిన ఉద్యోగులు చాలామంది, యజమాని పేరు తప్ప భౌతికంగా వారిని చూసిన పరిస్థితులే లేవు. అనేక మంది ఉద్యోగులు తమకు నష్టం జరగనంతవరకు యాజమాన్యాన్ని తెలుసుకోవాలన్న ఊసే ఎత్తడం లేదు. ఒక దేశంలో ఉన్న వ్యక్తి వేరొక దేశంలోని కంపెనీకి సేవలు అందించడం, పారితోషికాన్ని తీసుకోవడం చక చక జరిగిపోతున్నాయి. దీనివల్ల నైపుణ్యానికి తగిన ప్రతిఫలం వస్తుందని సదరు ఉద్యోగి భావిస్తూ ఉండవచ్చు. కానీ అటువంటి పనికి విపరీతమైన పోటీ ఉద్యోగికి కనిపించకుండానే సృష్టించి, ఎక్కువ నైపుణ్యం గల వారికి తక్కువ చెల్లిస్తూ శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వకుండా ఎంతోమంది పెట్టుబడిదారులు మోసం చేస్తున్న సంగతి గుర్తించే అవకాశమే లేకుండా ఉన్నది. ఇలాంటి పని విధానంలో మహిళలని ఎక్కువగా వినియోగించు కుంటారు. వర్క్ ఫ్రం హెూం కొంతమేర మహిళలకు అనుకూలంగా ఉండడం వలన, సామాజిక బాధ్యత, కుటుంబ బాధ్యత ఎక్కువగా ఉండటం వలన మహిళలు ఏమాత్రం నైపుణ్యానికి తగిన ప్రతిఫలం కోసం బేరమాడకుండా ఇలాంటి ఉపాధికి ఒకరకంగా బలవుతున్నారు. అందుచేత మారుతున్న పని పద్ధతులలో మహిళలు సమిధలవుతున్నారు. ఉపాధి కాంట్రాక్టీకరణ నుండి జాబు కాంట్రాక్టీకరణ అనే పద్ధతులకు పరిస్థితి ఇప్పుడు మారింది. అనగా ఒక ఉద్యోగిని నిర్దీత పనికి కాంట్రాక్టు పద్ధతిన నియమించుకునే వ్యవస్థను నూతన ఆర్థిక విధానాల మొదలైన తర్వాత చూసాం. ఇప్పుడు ఉద్యోగిని నియమించుకోకుండా అలాంటి వ్యక్తులకు పనిలో కొంత భాగాన్ని కాంట్రాక్టుకు ఇచ్చి పని చేయించుకుంటున్న పరిస్థితి ఉన్నది. అందుచేతనే శ్రమకు, శ్రామికుడికి గతంలో ఉన్నంత విలువ గుర్తింపు ఇప్పుడు లేవు. సెమీ సంఘటిత రంగంగా భావింపబడుతున్న నైపుణ్యాలతో పని జరిగే చోట కూడా శ్రామికునికి ప్రాధాన్యత కరువైంది. నూతన ఆర్థిక విధానాల అనంతరం శ్రమ దోపిడీ ఎక్కువ అవుతది, శ్రామికులు కూడా వస్తువులుగా వాడబడతారు అన్న వాదనను చాలా మంది నమ్మలేదు. అంతే కాకుండా అవకాశాలు మెరుగవుతాయని వాదించి, ప్రపంచీకరణలో భాగంగా విస్తరించిన అవకాశాలను చూపించి ఎద్దేవా కూడా చేశారు. కానీ ముప్పై ఏండ్ల తర్వాత దాని విషపూరిత ఫలితాలు ఇప్పుడు అనుభవంలోకొస్తున్నాయి.



అసంఘటిత రంగంలో మొదటి నుంచీ మహిళలకు ద్వితీయ శ్రేణి గుర్తింపే. ఎందుకంటే భౌతిక శక్తి తక్కువగా ఉండటం వల్ల తక్కువ ప్రాధాన్యతనిస్తూ తక్కువ చెల్లిస్తారు. ఈ సంస్కృతి ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నది. అయితే సంఘటితమై పోరాడిన చోట ఫలితాలు మెరుగైన మాట కూడా వాస్తవమే. అయితే వలస కార్మికుల తాకిడి పెరిగిన తరువాత స్థానిక మహిళా కార్మికులకు ఉపాధి కరువైన మాట వాస్తవం. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలు, తాలూకా మండల స్థాయిల్లోని నూనె, రైస్, నూలు వంటి ఇండస్ట్రీలలో ఈ ఇతర రాష్ట్ర వలస కార్మికులను కుటుంబాలతో సహా తెచ్చుకుని పెట్టుకోవడం వల్ల తక్కువ పారితోషికానికి పని గంటలతో నిమిత్తం లేకుండా ఎక్కువ పని చేయించుకుని దోపిడీ చేస్తున్నారు. కుటుంబం మొత్తాన్ని పనిలో పెట్టుకోవడం వల్ల మహిళల శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వటం లేదు. అయితే ఈ నియామకాలు కూడా ఒక సబ్ కాంట్రాక్ట్ పద్ధతిన యజమానికి వర్కరుకు మధ్యన ఒక దళారీ వ్యవస్థ ద్వారా జరుగుతాయి. ఏ రకమైన రాతపూర్వక ఒప్పందాలూ ఉండవు. ఫ్యాక్టరీ యాజమాన్యంతో సహా కుటుంబ యజమాని దాక్షిణ్యానికి అబలలు బలవుతున్నారు. అంతే కాకుండా స్థానికులైతే సంఘటితమవుతారని, ప్రమాదాలకు నష్టపరిహార మడుగుతారనీ, సంఘాలు-రాజకీయాలు కలుగజేసు కుంటాయని కూడా ఈ యాజమాన్యాలు భావిస్తున్నాయి. గత్యంతరంలేని కారణంగా స్థానికులు మరో ప్రాంతానికి వెళ్ళి ఇదే రకమైన దోపిడీకి గురవుతున్నారు. సిఐటియు అగ్రనాయకులు ఎస్. వీరయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ చుట్టుపక్కల గల పారిశ్రామికవాడల్లో జరిపిన పాదయాత్ర సందర్భంగా ఈ వాస్తవాలు అనేకం బయటపడ్డాయి. వలస కార్మికులపై సమగ్ర విధానం ప్రభుత్వాలు పాటించకపోవడం వల్ల ఈ దుస్థితి దాపురిస్తుంది.

ఇక సంఘటిత రంగంలోని మహిళలు, ముఖ్యంగా కుటుంబ భారం పైబడిన వారిని టార్గెట్‌గా చేసుకుని కంపెనీల సతాయింపు లుంటున్నవి. ప్రస్తుత మాంద్య పరిస్థితుల్లో అత్యధిక పారితోషికాన్ని పొందుతున్న వారిని మొదటగా తొలగించి వారి స్థానాల్లో అవసరం మేరకే కొత్తవారిని నియమించు కుంటున్నారు. సహజంగా కొత్తవారు తక్కువ జీతానికి అందుబాటులో ఉంటారుగా! గత ఆరు నెలల కాలంలో ప్రయివేటు ఉపాధి కోల్పోయిన కారణంగా ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఎన్.సి.ఆర్.బి తెలిపింది. రిపబ్లిక్ డే ఉపన్యాసంలో గవర్నర్ తమిళిసై తెలంగాణ సర్కారుపై అక్కసుతోనే చెప్పినప్పటికీ ఆత్మహత్యల్లో పెరుగుదల ఉండటానికి కారణం అసంబద్ధమైన తొలగింపులే. అయితే బీజేపీ అధికారంలో ఉన్న కర్నాటక, మహారాష్ట్రల్లోనూ మరింత ఎక్కువగా ఈ ఆత్మహత్యలుండటం పాలనతో పాటు వైపరీత్యపు పెట్టుబాడిదారి వ్యవస్థ లోపాలకు అద్దం పడుతుంది. ఎక్కువెక్కువ ప్యాకేజీలతో, విపరీత పోటీతత్వంతో ఈ అనిశ్చితితో(ప్రికేరియస్) కూడిన వ్యవస్థను బలపరుస్తున్నది కూడా నైపుణ్యంగల యువతనే. అయితే కొంత కాలం గడిచాక, బాధ్యతలు పెరిగాక గాని దీనిలో లోపాలనూ, సంఘటిత ఐక్యతనూ వారు గుర్తించటం లేదు. కాంట్రాక్టు వ్యవస్థలో 27 రకాలున్నాయంటే దోపిడీ కోసం దాని తీవ్రత చూడండి. వ్యక్తిని నియమించుకోకుండా పని(జాబ్)లోని కొంత భాగానికి మాత్రమే అంగీకారానికి రావడంతో వివిధ రకాల విడిభాగాల పనికి దళారీ వ్యవస్థ పెరిగి ఉద్యోగికీ యజమానికీ సంబంధాలు ఏర్పడే అవసరమేలేదు. ఉదాహరణకు మొబైల్‌కు సంబంధించిన విడిభాగాల ఉత్పత్తిలో ఈ పద్ధతి కళ్ళకు కట్టిన సత్యం. పది పదేహేను దేశాల్లో ఉత్పత్తవుతున్న విడిభాగాలన్నీ కలిపితే ఒక సెల్‌ఫోన్ తయారవుతుంది. అలాంటప్పుడు ఆపిల్, వన్‌ఫస్ వంటి కంపేనీల ఉద్యోగులను ప్రత్యేకంగా గుర్తించే అవకాశమే లేదు. నియామకాలు తొలగింపుల్లో పాటించవలసిన ప్రభుత్వాల నిబంధనలను తప్పించు కునేందుకు దళారీ వ్యవస్థ కంపెనీలకు బాగా ఉపకరిస్తుంది. గత్యంతరంలేక నిరుద్యోగులు వారిని ఆశ్రయించాల్సి రావడం, దళారీల కమిషన్ పోగా మిగిలిందే తీసుకోవాల్సి రావడం తప్పని పరిస్థితిగా ఏర్పడింది. వెరసి- కాంట్రాక్టీకరణ, ఔట్సోర్సింగ్, ప్యాకేజీ వర్క్... వంటి పని విధానాలతో ఉద్యోగీ యజమానీ మధ్య ఉపాధి సంబంధాలు కనీస స్థాయిలో కూడా ఉండటం లేదు. పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడీకి ఇవి మరింత దోహద పడుతున్నవి. ప్రపంచీకరణను ఎదుర్కునేందుకు పోరాటాలనూ ప్రపంచీకరించి నట్టుగానే కార్మికుల ఐక్యతకు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాల్సిందే.

> కాంట్రాక్టీకరణ, ఔట్సోర్సింగ్, ప్యాకేజీ వర్క్... వంటి పని విధానాలతో ఉద్యోగీ యజమానీ మధ్య ఉపాధి సంబంధాలు కనీస స్థాయిలో కూడా ఉండటం లేదు. పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడీకి ఇవి మరింత దోహద పడుతున్నవి. ప్రపంచీకరణను ఎదుర్కునేందుకు పోరాటాలనూ ప్రపంచీకరించినట్లుగానే కార్మికుల ఐక్యతకు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాల్సిందే.

సెల్:9951300016

సమాజాన్ని ప్రభావితం చేస్తున్నారు

చాలా మంది మహిళలకు సోషల్ మీడియా అంటే భయం... ఇది ఒకప్పటి మాట. ఇప్పుడు ఎంతో మంది మహిళలు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. తమ భావాలను పంచుకుంటున్నారు. అంతేకాదు సమాజాన్ని సైతం ప్రభావితం చేసే వారు ఉన్నారు. వారు పెట్టే సందేశాలు ప్రేక్షకులపై సానుకూల ప్రభావాన్ని కలిగించగలిగితే అవి విస్తృతమైన మార్పులను తీసుకురాగలుగుతాయి. సాధారణంగా జనాదరణ పొందిన వారు, లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్నవారు ఎప్పుడు, ఏం చెబుతారా అంటూ చాలా మంది ఎదురు చూస్తుంటారు. ఇలాంటి వారు సోషల్ మీడియా ద్వారా సమాజాన్ని ప్రభావితం చేయడం కాస్త సులువవుతుంది. అందుకే కొంత మంది తమకున్న అలాంటి శక్తితో బాడీ పాజిటివిటీ, లైంగిక ఆరోగ్యం, బాలికల విద్య, మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడుతున్నారు. ప్రజల్లో అవగాహన పెంచడం కోసం తమవంతు కృషి చేస్తున్నారు. అలాంటి వారిలో ఓ ఐదుగురు మహిళల గురించి ఈ రోజు మనం తెలుసుకుందాం...

ప్రజక్త కోలి

యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అత్యంత ప్రచారం పొందిన ప్రముఖ నటి, చేంజ్ మేకర్ ప్రజక్తా కోలీ. ఈమె ఇటీవల దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరమ్‌లో ఆరు దేశాల నుండి ప్రభావశీలులలో ఒకరిగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. గత సంవత్సరం ప్రజక్త యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఇండియా (UNDP) యూత్ క్లైమేట్ ఛాంపియన్‌గా ఎంపికైంది. సంవత్సరాలుగా ప్రజక్తా తన ప్రచారంలో భాగమైన #IPledgeToBeMeతో షేమ్‌లెస్‌తో బాడీ షేమింగ్, ఆన్‌లైన్ బెదిరింపులను ఎదుర్కొంటూ సామాజిక సమస్యలకు క్రియాశీల ప్రచారకర్తగా ఉన్నారు. మార్పు కోసం కృషి చేసే యూట్యూబ్ సృష్టికర్తలకు ప్రపంచ అంబాసిడర్‌గా,



న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ సహనం దినోత్సవం సందర్భంగా "నో అఫెన్స్"ను ప్రదర్శించి తద్వారా ట్రోలింగ్ చేస్తూ స్త్రీలను అవమానపరచడంపై, స్వలింగసంపర్కంపై తన గళం విప్పారు. అంతేకాదు సోషల్ ఇంపాక్ట్ గర్ల్స్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ కోసం యూట్యూబ్‌తో కలిసి సురక్షితమైన ఇంటర్నెట్ వీక్ క్యాంపెయిన్ కోసం, ఇన్‌స్టాగ్రామ్‌తో కలిసి గర్ల్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ కోసం One.orgతో కూడా ఆమె భాగస్వామిగా ఉన్నారు.

సెజల్ కుమార్



సెజల్ 19 సంవత్సరాల వయసులో యూట్యూబర్‌గా మారారు. రెండు మిలియన్లకు పైగా అనుచరులతో ఆమె ప్రజక్తా కోలి, మిచెల్ ఒబామా వంటి వారితో కలిసి యూట్యూబ్ క్రియేటర్స్ ఫర్ చేంజ్ ప్రోగ్రామ్‌లో చేరిన ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది మంది సృష్టికర్తలలో ఒకరిగా నిలిచారు. కంటెంట్ సృష్టికర్త యునిసెఫ్‌తో కలిసి పిల్లల రక్షణ ప్రచారంలో కలిసి పనిచేశారు. భారతదేశంలో గేట్స్ ఫౌండేషన్ టీకా డ్రైవ్‌లో భాగంగా ఉన్నారు. మార్పు కోసం యూట్యూబ్ క్రియేటర్స్‌లో భాగమైన ఐసి హస్ (నేనే నేనే) అనే మహిళా సాధికారత ఉద్యమాన్ని కూడా ఆమె ప్రారంభించారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు, దేశవ్యాప్తంగా మహిళల ఆరోగ్యం గురించిన విశ్వసనీయ సమాచారం పెరగడానికి ఆమె గైనకాలజిస్ట్ అయిన తన తల్లితో కలిసి మైత్రి అనే సంస్థను స్థాపించి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సీమా ఆనంద్



అరవై ఒక్క ఏండ్ల ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో 7,52,000 మంది ఫాలోవర్లతో లైంగిక ఆరోగ్య విద్యావేత్తగా ఉన్నారు. సీమ దాన్ని ప్రారంభించినప్పుడు సాధారణ వ్యాఖ్యాతలుగా పురుషులు ఉండేవారు. కానీ ఇప్పుడు ఆ వేదికను పాలించేది మహిళలే. రెండు సంవత్సరాలలో ఆమె మహిళలు తమలోని భావాలను సిగ్గుపడకుండా చెప్పుకునేలా, తమ లైంగికతపై నమ్మకంగా ఉండేలా కృషి చేశారు. ఆనందాన్ని పొందే హక్కు కేవలం పురుషుడిదే అని భావించే మన దేశంలో స్త్రీలలో కూడా లైంగిక మేల్కొలుపు అనేది స్వాగతించదగిన మార్పు అని సీమా అభిప్రాయపడ్డారు. అయితే ఈ విషయంలో సీమా ఎన్నో అవమానాలను ఛేదించారు. వృద్ధులకు సెక్స్, సెక్స్ ఎడ్యుకేషన్‌తో పాటు లైంగిక ఆరోగ్యంలోని విభిన్న అంశాల గురించి చాలా చిట్కాలను పంచుకుంటున్నారు.

దివిజ భాసిన్



మీరు మానసిక ఆరోగ్యంపై సాధారణ సమాచారం, సలహా కోసం చూస్తున్నట్టయితే మీరు తప్పనిసరిగా @awkwardgoat3, మనస్తత్వవేత్త దివ్య భాసిన్ నడుపుతున్న ఇన్‌స్టాగ్రామ్ పేజీని చూడాల్సిందే. సంబంధిత సమాచారాన్ని అందించడం, మానసిక ఆరోగ్యం గురించి సాధారణ అపోహలను తొలగించడం ఆమె లక్ష్యం. అంతే కాదు ఆమె ఇతర సామాజిక అంశాలను తీసుకుంటున్నారు. శరీర రకాలను సాధారణీకరించడం, అమ్మాయిలు సహజంగా కనిపించడం వంటి ఎన్నో విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే వివిధ మోడ్‌ల చుట్టూ ఉన్న అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నారు. ఇది ఎలా పని చేస్తుంది, ఎందుకు ఖరీదైనది, ఆన్‌లైన్ థెరపీతో పాటు ఇతర సంబంధిత ఆందోళనలు, ప్రశ్నలకు సంబంధించిన చికిత్స కోసం ఆమె Q&Aని ఒక్క సారి పరిశీలించండి. దివిజ అందరికీ అర్థమయ్యేలా, అందరికీ సంబంధించిన భాషలో ముఖ్యమైన సమాచారాన్ని అందులో పెడతారు. ఈ విషయమే అందరినీ ఆకర్షిస్తుంది. ఏ ప్రశ్న కూడా అసంబద్ధం ఉంది, అనవసరంగా ఉంది, చిన్నగా ఉంది, పెద్దగా ఉంది అనే భావనే ఎవరికీ కలగదు.

ప్రబ్లీన్ కౌర్ భోమ్రా



ప్రబ్లీన్‌కు యుక్తవయసులో ఉన్నప్పుడు PCOS ఉన్నట్టు నిర్ధారణ అయింది. ఫలితంగా ఆమె తీవ్రమైన మొటిమలను ఎదుర్కోవలసి వచ్చింది. దాంతో ఆమె సోషల్ మీడియాలో ఎన్నో అవమానాలను భరించాల్సి వచ్చింది. అయితే ఆ విమర్శను ఆమె విమర్శలను అధిగమిస్తుంది. తన ప్రేక్షకులతో తాను సహజంగా ఉండాలని నిర్ణయించుకుంది. #nofilterwithpkb అనే హ్యాష్‌ట్యాగ్‌తో ఆమె తన మొదటి చిత్రాన్ని పోస్ట్ చేసింది. అది వైరల్‌గా మారడంతో అప్పటి నుంచి వెనుదిరిగి చూసుకోలేదు. తన నిజమైన స్వభావాన్ని ఆలింగనం చేసుకుంటూ, తన చర్మం, శరీరం సానుకూలంగా ఉండేలా ఇతరులను కూడా ప్రోత్సహిస్తోంది. గతంలో ఓ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రబ్లీన్ "ప్రణాళిక పరంగా, నా దగ్గర స్థిరమైన కంటెంట్ క్యాలెండర్ లేదు. నా మానసిక స్థితి, ఆ సమయంలో నేను ఏమి మాట్లాడాలనుకుంటున్నాను అనే దానిపై ఆధారపడి నా ఆలోచనలు యాదృచ్ఛికంగా ప్రవహిస్తాయి. స్కిన్, బాడీ పాజిటివిటీ, మేకప్, ఫ్యాషన్‌ల మధ్య బ్యాలెన్స్‌ని ఉంచుకోవడం నాకు ఇష్టం" అన్నారు.

- సలీమ


సానుకూలంగా వ్యవహరించండి



ప్రయాణ సమయంలో పక్క సీటులోకి ఎవరొస్తారో, వాళ్లు మనతో ఎలా ప్రవర్తిస్తారో అని ఆలోచిస్తూ ఉంటారు చాలా మంది. కాసేపు ప్రయాణానికే అలా ఆలోచించినప్పుడు రోజులో ఎక్కువ సేపు గడిపే సహోద్యోగులతోనూ సానుకూలంగా వ్యవహరించాలిగా. ఆ తీరు వృత్తిపరంగానే కాక వ్యక్తిగత జీవితంలోనూ విజయవంతమవటానికి దోహదపడుతుంది. దానికోసం ఏం చేయాలో నిపుణులు కొన్ని సలహాలు ఇస్తున్నారు.

- ఇతరుల్లో మంచిని చూడగలిగినప్పుడే మనలోని మంచినీ ఇతరులు చూడగలుగుతారు. ఎవరైనా సాయం చేస్తే కృతజ్ఞత చూపండి. ఇది ఆనందం ఇవ్వడమేకాక ఆలోచనా విధానాన్నీ మారుస్తుంది. ముఖ్యంగా పని ప్రదేశాల్లో సహోద్యోగుల మధ్య నమ్మకం, గౌరవాన్ని పెంచుతుంది. తోటి ఉద్యోగులు ఏదైనా సాధించినప్పుడు అభినందించండి. సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. 'థాంక్యూ' అనే చిన్న పదం ఎన్ని పెద్ద మార్పులు తీసుకొస్తుందో! అయితే అది నిజాయతీగా ఉండాలి. ఉదాహరణకు మీటింగ్‌లో ఎవరిదైనా ఐడియా మీలో స్ఫూర్తిని నింపిందనుకోండి. వెంటనే ఆ విషయం వారికి తెలియజేయండి. అది వాళ్లపై మీకున్న కృతజ్ఞతను తెలియజేస్తుంది.
- మాటలు ఎంతో శక్తిమంతమైనవి. సహోద్యోగులతో మాట్లాడే ప్రతిమాటా ఆశావాదంతో, నిర్మాణాత్మక ధోరణిలో ఉండాలి. సంభాషణలు వారిని ప్రోత్సహించే విధంగా ఉండాలి. అప్పుడే మన మాటకు విలువ ఉంటుంది. మన నిర్ణయాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.
- పెద్ద విజయాలు సాధించినప్పుడు అభినందించడం మామూలే. చిన్న విజయాలను చాలా సార్లు పట్టించుకోము. కానీ అవీ కీలకమే. ఎంత పెద్ద ఆశయమైనా చిన్న అడుగుతోనే మొదలవుతుంది కదా! అందుకే పెద్ద విజయాలు సాధించడంలో సహోద్యోగులది చిన్న పాత్ర అయినా సరే అభినందించండి.
- నవ్వు అంటువ్యాధి లాంటిది. మనం నవ్వితే ఎదుటి వాళ్లు అప్రయత్నంగా నవ్వుతారు. ఒక చిన్న నవ్వు ఆలోచనలను, భావాలనూ పెంచుతుంది. ఉదాహరణకు కంపెనీ అమ్మకాలు తగ్గినా మరే ప్రతికూల పరిస్థితుల్లోనైనా మీ సహోద్యోగుల వద్ద చిరునవ్వును చెరగనివ్వకండి. అది వారిలో, మీలోనూ ఆత్మస్థైర్యాన్ని నింపుతుంది.
- అంతిమంగా సానుకూల ధోరణి చాలా శక్తిమంతమైనది. అది మనకి జీవితంలో ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునే ధైర్యాన్ని ఇస్తుంది. సానుకూలంగా ఉండటం వల్ల మానసికంగా బలంగా తయారవడమే కాకుండా మన చుట్టు పక్కల వాళ్లలోనూ అదే గుణాన్ని పెంచుతుంది. పని ప్రదేశాన్నీ ఆహ్లాదంగా మారుస్తుంది.

ఇట్ల చేద్దాం



నలుపు రంగు దూరం చేసుకొని పెదాలకు సహజసిద్ధమైన రంగును అందించాలంటే ఈ మిశ్రమం చక్కగా పనిచేస్తుంది. కొబ్బరినూనె, నిమ్మరసం కొద్ది మొత్తాల్లో తీసుకొని కలుపుకోవాలి. దీన్ని పెదాలపై అప్లై చేసుకొని కొన్ని నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా రోజుకు రెండుసార్లు కొన్ని రోజుల పాటు చేస్తే ఫలితం కనిపిస్తుంది.

కేంద్రాన్ని నిలదీస్తాం

- అఖిలపక్ష సమావేశంలో బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో కేంద్రప్రభుత్వ విధానాలు, వివక్ష, నిధుల కేటాయింపు అంశాలపై నిలదీస్తామని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) లోక్‌సభాపక్షనేత నామా నాగేశ్వరరావు, రాజ్యసభ నేత కే కేశవరావు తెలిపారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా సోమవారం ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో అనేక అంశాలను తాము లేవనెత్తామని వారు మీడియాకు చెప్పారు. తెలంగాణాపై కుట్రలు సహించబోమన్నారు. రైతు, ప్రజా సమస్యలపై చర్చకు పట్టుబడతామనీ, గవర్నర్లను అడ్డుపెట్టుకొని చేస్తున్న రాజకీయ కుట్రలను ఛేదిస్తామని చెప్పారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రైతుల ఆదాయం డబుల్ చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ హామీలపై అఖిల పక్ష సమావేశంలో చర్చకు పట్టుబట్టామన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, మహిళ రిజర్వేషన్ బిల్లు అంశాలను బడ్జెట్ సమావేశాల్లో తప్పకుండా లెవనెత్తుతామని స్పష్టంచేశామన్నారు. బిల్లుల ఆమోదం మీదే కాదనీ, దేశ సమస్యలపైనా దష్టి పెట్టాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఎస్‌బీఐ, ఎల్ఐసీ షేర్లు పడిపోవడాన్ని కూడా సభలో లెవనెత్తామని తెలిపారు.

బీబీసీ డాక్యుమెంటరీ నిషేధంపై పిటిషన్లు విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు

(మొదటిపేజి తరువాయి)

తరపున సీనియర్ న్యాయవాదులు ఎంఎల్ శర్మ, సియు సింగ్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ఈ పిటిషన్లను ఫిబ్రవరి 6న విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తెలిపారు. 'ఇండియా : ది మోడీ క్వశ్చన్' డాక్యుమెంటరీని నిషేధించటం దురుద్దేశపూర్వకం, నిరంకుశం, రాజ్యాంగ విరుద్ధం అని ఎంఎల్ శర్మ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. బీబీసీ డాక్యుమెంటరీ వివాదంపై తాము దాఖలు చేసిన పిటిషన్లను అత్యవసర జాబితాలో చేర్చి విచారించాలని సుప్రీంకోర్టును కోరారు. పౌరులు, విద్యార్థులను అరెస్టులు చేస్తున్నారని, అందుకే దయచేసి ఈ పిటిషన్లను అత్యవసరంగా విచారించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా 2002లో జరిగిన గుజరాత్ అల్లర్లపై వచ్చే నివేదికలు, వార్తలు, వాస్తవాలను చూసే హక్కు పౌరులకు ఉందో లేదోననే విషయాన్నీ కూడా సుప్రీంకోర్టు నిర్ణయించాలని న్యాయవాది ఎంఎల్ శర్మ తన పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ జనవరి 21న ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసేలా కేంద్రానికి ఆదేశాలివ్వాలని కోరారు. వీటిని పరిశీలించిన సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పార్దీవాలాతో కూడిన ధర్మాసనం ఫిబ్రవరి 6న విచారణ చేపడతామని తెలిపింది.

సీసీటీవీ ట్యాంపరింగ్ పై కేసు నమోదు

(మొదటిపేజి తరువాయి)

సూచించారు. ఏసీబీ కేసుతో పాటు అట్రాసిటీ, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంటర్ విద్య ప్రక్షాళన కోసం చేపడుతున్న సంస్కరణలపై మాట్లాడే అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. ఒకసారి స్క్రిప్ట్ సిస్టమ్‌లోకి వెళితే లెక్చరర్లకు తర్వాత పేపర్లు ర్యాండమ్ గా వస్తాయని వివరించారు. ఆఫ్‌లైన్‌లో పేపర్లు దిద్దేందుకు లెక్చరర్లు క్యాంపుల వద్దకు రావడం ఖర్చుతో కూడుకున్నదనీ, ఈ విధానంలో ఎక్కడి నుంచైనా దిద్దేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. మానవ తప్పిదాలకు అవకాశముండదనీ, మార్కుల మొత్తం కంప్యూటర్ గణిస్తుందన్నారు. ఇందు కోసం లెక్చరర్లకు రెండు ఆప్షన్లు ఇస్తున్నామనీ, తొలి ఆప్షన్ మూల్యాంకనం చేసే వారు తమ సొంత కంప్యూటర్, సొంత స్థలంలో చేసేందుకు ఎంచుకోవచ్చన్నారు. ఆ సౌకర్యం లేని వారు తాము ఏర్పాటు చేసే ప్రాంతాల్లో దిద్దేందుకు ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ తదితర యూనివర్సిటీల పరీక్షల నిర్వాహకులు ఆన్‌లైన్ మూల్యాంకనంలో తమ అనుభవాలను, వచ్చిన ఫలితాలను వివరించారు. ఈ సమావేశంలో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి శ్రీనాథ్, పీఏఎల్‌ప అధ్యక్షులు నాగరాజు, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.వీ.ఆర్.నర్సింహారెడ్డి, ఇంటర్ బోర్డు సీఇవో జయప్రదబాయి, జాయింట్ సెక్రెటరీ వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉధృత పోరు

(మొదటిపేజి తరువాయి)

రాజా శ్రీధర్ (హెచ్ఎంఎస్), ఆర్.పరాశర్ (ఏఐయూటీయూసీ), జిఆర్ శివశంకర్ (టీయూసీసీ), లతా బెన్ (సేవా), కెకె బోరా (ఏఐసీసీటీయూ), రషీద్ ఖాన్ (ఎల్పీఎఫ్), శత్రుజిత్ సింగ్ (యూటీయూసీ) పది మంది సభ్యులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. అన్ని సెక్టోరల్ నేషనల్ ఫెడరేషన్‌ల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆర్థిక వ్యవస్థలోని అసంఘటిత, వ్యవస్థీకృత, స్వయం ఉపాధి, మొదలైన అన్ని రంగాలకు చెందినవారు పాల్గొన్నారు. జాతీయ ఐక్యత, సామరస్య జీవనాన్ని కాపాడేందుకు కార్మికులు పోరాడాలనీ, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ విధానాలను ఓడించేందుకు సర్వశక్తులు ఒడ్డాలని సమావేశం తీర్మానించింది. రాష్ట్రాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆమోదించడానికి రాష్ట్ర, జిల్లా, సెక్టోరల్ స్థాయి సమావేశాలను నిర్వహించడం ప్రారంభించి, ఆగస్టు 9న క్విట్ ఇండియా రోజున రాష్ట్రాల్లో మహాపాడవ్‌గా ముగుస్తుందని డిక్లరేషన్‌ను కన్వెన్షన్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

అదానీ కంపెనీల మోసాలపై దర్యాప్తు చేయాలి : తపన్ సేన్

సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ మాట్లాడుతూ కేంద్రంలోని ప్రభుత్వ, కార్మిక, ప్రజా, జాతీయ వ్యతిరేక విధానాలను బహిర్గతం చేయడానికి ఏడాది పొడవునా ఆందోళనలు చేయనున్నట్టు తెలిపారు. పీఎస్‌యూల ప్రయివేటీకరణ విధానాలు, జాతీయ వనరులు, ఆస్తులను దేశ, విదేశీ కార్పొరేట్‌లకు విక్రయించడం, దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఫైనాన్స్ క్యాపిటల్‌కు లొంగదీసుకోవడానికి వ్యతిరేకంగా, దేశ స్వావలంబన, సార్వభౌమాధికారం, స్వాతంత్ర్యం పరిరక్షణ కోసం పోరాడాలనే నొక్కిచెప్పారు. ఆశ్రిత పెట్టుబడిదారులు (క్రోనీ క్యాపిటలిస్ట్‌ల)ను రక్షించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను బహిర్గతం చేశారు. హిండెన్‌బర్గ్ పరిశోధన నివేదిక చేసిన అదానీ కంపెనీల మోసాలపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలపై వ్యతిరేక స్వరాన్ని అణచివేయడానికి అన్ని అప్రజాస్వామిక చర్యలకు పూనుకోవడంతో సమాజంలోని లౌకిక ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్, ఐఎన్‌టీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్ సింగ్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి హర్భజన్ సింగ్, ఏఐయూటీయూసీ వర్కింగ్ కమిటీ రాజిందర్ సింగ్, టీయూసీసీ అధ్యక్షురాలు కె ఇందు ప్రకాష్ మీనన్, సేవా జాతీయ కార్యదర్శి సోనియా జార్జ్, ఏఐసీసీటీయూ ప్రధాన కార్యదర్శి రాజీవ్ దిమ్రీ, ఎల్పీఎఫ్ ప్రధాన కార్యదర్శి షణ్ముగం, యూటీయూసీ ప్రధాన కార్యదర్శి అశోక్ ఘోష్ తదితరులు మాట్లాడారు.

నా యాత్ర ప్రజల కోసమే

(మొదటిపేజి తరువాయి)

సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ యాత్ర ముగింపు సభ శ్రీనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా వందనంతో మొదలైంది. ప్రతికూల వాతారణ పరిస్థితుల్లోనే కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీగా మంచు కురుస్తున్నప్పటికీ రాహుల్‌తో పాటు కాశ్మీర్ అగ్రనాయకులు నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీలు ముగింపు సభలో పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. " దీనిని (యాత్ర) నేను నా కోసమో లేదా కాంగ్రెస్ పార్టీ కోసమో చేయలేదు. దేశ ప్రజల కోసం చేశాను. ఈ దేశ పునాదిని నాశనం చేయాలన్న సిద్ధాంతానికి వ్యతిరేకంగా నిలబడటమే మా లక్ష్యం. జమ్మూకాశ్మీర్‌లో ఏ బీజేపీ నాయకుడూ ఈ విధంగా యాత్ర చేయలేడని నేను చెప్పగలను. భయం చేతనే వారు ఇలాంటి కార్యక్రమాన్ని చేయలేరు" అని తెలిపారు. కాశ్మీర్‌లో నాపై దాడి జరగొచ్చని నన్ను హెచ్చరించారనీ, కానీ.. ఇక్కడ ప్రజలు నాకు హ్యాండ్ గ్రెనేడ్లు ఇవ్వలేదనీ, ప్రేమతో నిండిన హృదయాలను ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీలైన డీఎంకే, పీడీపీ, ఎన్‌సీ, సీపీఐ, ఆర్ఎస్‌పీ, ఐయూఎంఎల్ లకు చెందిన నాయకులు పాల్గొన్నారు. భారత్ జోడో యాత్ర అనేది ఎన్నికల్లో విజయం సాధించడానికి కాదనీ, ఇది ద్వేషానికి వ్యతిరేకం అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ ఒక ఆశాకిరణమనీ మెహబూబా ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లాలు అన్నారు.

భారత్‌వ్యాప్తంగా చేపట్టిన యాత్ర ముగింపు వేడుకలో భాగంగా 135 రోజుల సుదీర్ఘ కన్యాకుమరీ నుంచి కాశ్మీర్ యాత్రకు గుర్తుగా షెర్-ఇ-కాశ్మీర్ క్రికెట్ స్టేడియం వద్ద కాంగ్రెస్ మెగా ర్యాలీని చేపట్టింది. గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారి లో భారత్ జోడో యాత్ర ప్రారంభమై 14 రాష్ట్రాలు.. 75 జిల్లాలను కవర్ చేస్తూ కాశ్మీర్‌లో ఆదివారం ముగిసిన విషయం విదితమే. ఈ యాత్రలో రాహుల్ మొత్తం 3500 కిలో మీటర్లు నడిచారు. దేశంలోని అన్ని వర్గాలను ఏకం చేయాలని చేపట్టిన భారత్ జోడో యాత్ర లక్ష్యం నెరవేరిందని ఆయన అన్నారు.

అదానీ జాతీయవాద దోపిడి

(మొదటిపేజి తరువాయి)

పెరుగుదలను భారత దేశ విజయానికి ముడిపెడుతోంది. భారత్ ఓ శక్తివంతమైన ప్రజాస్వామిక దేశం. అది సూపర్ పవర్‌గా ఎదుగుతున్నది. అదే సమయంలో అదానీ గ్రూప్ దేశ భవిష్యత్తును వెనక్కి లాగుతున్నది. కీలకమైన అంశాల నుంచి దృష్టి మళ్లించడానికి అదానీ గ్రూపు ప్రయత్నిస్తున్నది. భారత్‌పై దాడి చేసేందుకే మా నివేదిక అన్నట్టు ప్రచారం చేస్తోంది. దీన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అదానీ గ్రూపు క్రమపద్ధతిలో దోచుకుంటూ.. దేశ భవిష్యత్తుకు అడ్డంకిగా మారుతోందనేది నిజం. ధనవంతులైనా.. అనామకులైనా ఎవరు చేసిన మోసం ఎప్పటికీ మోసమే అవుతోంది. జాతీయవాదం పేరు చెప్పి అదానీ తమ మోసాలను దాచి పెట్టలేరు." అని హిండెన్‌బర్గ్ తీవ్రంగా స్పందించింది.

"గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీకి ఉన్న విదేశీ డొల్ల కంపెనీలతో అదానీ గ్రూప్ వేల కోట్ల రూపాయల అనుమానాస్పద లావాదేవీలు జరుపుతున్నది. ఆ డొల్ల కంపెనీలతోనే షేర్లలో అవకతవకలు, ఖాతాల్లో మోసాలకు పాల్పడుతోంది.

మేం సాక్ష్యాలతో సహా బయటపెట్టాం. వినోద్ అదానీ కంపెనీలకు బిలియన డాలర్ల నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించాం. కాగా.. వీటికి ఏ ఒక్క దానికి అదానీ గ్రూప్ తన 413 పేజీల వివరణలో జవాబు ఇవ్వలేదు. పైగా.. వినోద్ అదానీకి తమ సంస్థతో ఎలాంటి సంబంధం లేదని.. దాంతో ఆ వివరాలను తాము వెల్లడించలేమని అదానీ గ్రూపు పేర్కొంది." అని హిండెన్‌బర్గ్ ఆగ్రహం వ్యక్తం చేసింది.

భారత స్వతంత్రపైనే దాడి : అదానీ

హిండెన్ బర్గ్ రిపోర్ట్ ఒక్క తమ గ్రూపుపైనే దాడి కాదని.. భారత్ పైన, దేశ స్వతంత్రపైనే దాడి చేసిందని అదానీ గ్రూపు పేర్కొంది. హిండెన్‌బర్గ్ విమర్శలపై అదానీ గ్రూపు 413 పేజీల వివరణ ఇచ్చింది. భారతీయ సంస్థలు, వృద్ధి గాథలు, ఆశయాలపై కావాలనే చేస్తున్న విమర్శలని తెలిపింది. ఎలాంటి పరిశోధనలు లేకుండానే ఆ సంస్థ తమపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని అదానీ గ్రూపు సీఎఫ్ఓ జుగ్షిందర్ సింగ్ పేర్కొన్నారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఎఫ్‌పీఓకు వెళ్లడానికి ముందు కావాలనే ఈ రిపోర్టును ఇచ్చిందన్నారు.

నిజానిజాలు తెలియాలి : సీపీఐ(ఎం)

అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా అమెరికాకు చెందిన పెట్టుబడి పరిశోధన సంస్థ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై అత్యున్నత స్థాయి విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కోల్‌కత్తాలో మీడియాతో మాట్లాడుతూ.. విచారణ ప్రక్రియను సుప్రీంకోర్టు పర్యవేక్షించాలని అన్నారు. "సంబంధిత మంత్రిత్వ శాఖలన్నింటినీ కలుపుకొని కేంద్రం ఒక్క ఉన్నత స్థాయి విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తుంది. విచారణను సుప్రీంకోర్టు రోజువారీ ప్రాతిపదికన పర్యవేక్షించాలి. ఈ విచారణ పూర్తి అయి నిజానిజాలు తెలియాలి. దేశ ఆసక్తులు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది." అని ఏచూరి పేర్కొన్నారు.

గ్రేగోల్డ్ పరిశ్రమలో ప్రమాదం

నవతెలంగాణ - మఠంపల్లి

సిమెంట్ పరిశ్రమలో పెద్ద ప్రమాదం జరిగింది. ఇద్దరు కార్మికులు ప్రాణం కోల్పోయారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సోమవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలోని గ్రేగోల్డ్ సిమెంట్ పరిశ్రమలో జరిగింది. ఇందుకు సంబంధించి తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం..

మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన మునగపాటి సైదులు(46), పట్టేటి సాయి(23), మల్లెబోయిన సైదులు పరిశ్రమలో రోజు మాదిరిగా కిలన్ దగ్గర పని చేస్తున్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా కిలన్ బ్యాక్ ఫైర్ కావడంతో తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే హుజూర్‌గర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మునగపాటి సైదులు పరిస్థితి విషమించి మృతిచెందాడు. సాయిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. సైదులు కోదాడలో చికిత్స పొందుతున్నాడు. మూడు నెలల కింద కూడా కిలన్ వద్ద ఇదే మాదిరి ప్రమాదం జరిగింది. అప్పుడు రెడపంగ రైతులు మృతిచెందాడు. ఈ ఘటనతో గ్రామస్థులు, కార్మికసంఘాల నేతలు, కుటుంబ సభ్యులు పరిశ్రమ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని, మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. చివరకు యాజమాన్యం కుటుంబసభ్యులను, గ్రామపెద్దలను, కార్మికసంఘాల నేతలను చర్చలకు పిలిచింది. బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికైనా పరిశ్రమలో మళ్లీ ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ బీఆర్ఎస్‌కేవీ నాయకులు వట్టెపు సైదులు, పచ్చిపాల ఉపేందర్, మాలోతు బాలునాయక్, రస్‌మియా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సెంట్రల్ బడ్జెట్

(మొదటిపేజి తరువాయి)

ఉన్న అదానీ గ్రూప్ స్టాక్ మానిప్యులేషన్ అంశాన్ని లేవనెత్తారు. పార్లమెంట్‌లో దానిపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా కుల ప్రాతిపదికన ఆర్థిక గణన చేపట్టాలని జేడీయూ, ఆర్‌జేడీ వంటి పార్టీలతో కలిసి వైసీపీ డిమాండ్ చేసింది. మహిళ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని సీపీఐ(ఎం), టీఆర్ఎస్, టీఎంసీ, బీజేడీ సహా ఇతర పార్టీలు డిమాండ్ చేశాయి. సామాజిక, అభివృద్ధి సూచికల్లో వెనుకబడిన కులాల ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ పేర్కొంది. మొత్తం జనాభాలో వెనుకబడిన కులాల జనాభా 50 శాతానికి పైగా ఉన్నాయనీ, వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి జనాభా గణన దోహదపడుతుందని వైసీపీ నేత విజయసాయిరెడ్డి అన్నారు. పార్లమెంట్‌లో రిజర్వేషన్లు కల్పించేందుకు మహిళా కోటా బిల్లును కూడా ఆమోదించాలని తమ పార్టీ డిమాండ్ చేసిందని విజయసాయి రెడ్డి అన్నారు.

పార్లమెంట్ సెంట్రల్ హాలులో లోక్‌సభ, రాజ్యసభల ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు జనవరి 31 (మంగళవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు (నేడే) ఆర్థిక సర్వేను కూడా ఉభయ సభల్లో ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న (బుధవారం) కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. గురువారం నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. బడ్జెట్ సెషన్ మొదటి భాగం ఫిబ్రవరి 13న ముగుస్తుంది. డిపార్ట్‌మెంట్ సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు గ్రాంట్స్ కోసం డిమాండ్‌లను పరిశీలించడానికి, మంత్రిత్వ శాఖలకు సంబంధించిన నివేదికలను రూపొందించడానికి ఫిబ్రవరి 14 నుంచి మార్చి 12 వరకు దీనికి విరామం ఉంటుంది. బడ్జెట్ సెషన్ రెండో భాగం కోసం పార్లమెంట్ మార్చి 13న తిరిగి సమావేశమవుతుంది. బడ్జెట్ పత్రాలను పరిశీలించడానికి నెల రోజుల విరామంతో ఏప్రిల్ 6 వరకు కొనసాగుతుంది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగాన్ని బహిష్కరించాలని బీఆర్ఎస్ ఇప్పటికే నిర్ణయించింది.

నీటి సమస్యలు లేకుండా తగు చర్యలు



నవతెలంగాణ-ఘట్కేసర్

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ 11వ వార్డులోని శివసాయి గణేష్ ఎన్‌క్లేవ్ దగ్గర హెచ్‌ఎండబ్ల్యు ఎస్ నిధులు 46.39 కోట్లతో వాటర్ పైప్ లైన్ పనులకు పోచారం మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోచారం మున్సిపల్ పరిధిలోని నీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ రేడ్య నాయక్, కమిషనర్ సురేష్, కౌన్సిలర్స్ నల్లవెల్లీ లక్ష్మి, చింతల రాజశేఖర్, నాయకులు పోచారం భారత్ రాష్ట్ర సమితి పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, లక్ష్మణ యాదవ్, తిలక్, నాయక్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల మందపై వీధి కుక్కల దాడి

నవతెలంగాణ-హయత్‌నగర్

25 గొర్రెలను వీధి కుక్కలు కరిచిన సంఘటన హయత్‌నగర్‌లో జరిగింది. డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవాజీవన్ రెడ్డి సమాచారం అందుకుని సోమవారం ఘటనా స్థలానికి వెళ్లి డివిజన్ పరిధిలోని అన్మాగల్ హయత్‌నగర్‌లో మాలయ్య దొడ్డిలో ఉన్న 25 గొర్రెలను వీధి కుక్కలు దాడిచేయగా వెంటనే వాటిని వెటర్నరీ అధికారులు, సిబ్బంది వాటిని సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.



ఆడింది డ్రైవర్లంటూ?



- పేకాట కేసులో బడా నేత పేర్లు మాయం!!
- అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గిన ఎస్వోటి పోలీసులు

నవతెలంగాణ-బోడుప్పల్

ఆదివారం రాత్రి మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న పరిణామాలు చాలా ఆసక్తికరంగా మలుపు తిరిగాయి. మేడిపల్లి పీఎస్ పరిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపూర్‌లోని సాయిప్రియా కాలనీలో గల ఓ కార్యాలయంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన డిప్యూటీ మేయర్ సహా పలువురు కార్పొరేటర్లు, కార్పొరేటర్ల భర్తలు, రియల్ వ్యాపారులు మొత్తం 12 మంది పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సదరు కార్యాలయంపై దాడి చేసిన ఎస్వోటి పోలీసులు ఆదివారం రాత్రి 7:30 గంటల నుండి సుమారు రాత్రి పది గంటల వరకు విచారణ జరిపి విస్తుపోయే సమాధానం ఇచ్చారు.

ఆ నాలుగు గంటలు ఏం జరిగింది?

ఆదివారం నాడు రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో పేకాట శిబిరంపై ఎస్వోటి పోలీసుల దాడులు అనే సమాచారం మేరకు అక్కడికి భారీ సంఖ్యలో మీడియా ప్రతినిధులు చేరుకున్నారు. అయితే పేకాట ఆడిన సదరు కార్యాలయానికి ఉన్న గేట్లు, డోర్లు మూసివేసి ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మీడియాకు లోపల ఉన్న వారి వివరాలు తెలియకుండా ఉండేందుకు అనేక జాగ్రత్తలు తీసుకున్నా కూడా సంఘటనా స్థలానికి చేరుకునేలోపల ఉన్న నేత అనుచరవర్గం వారు సంఘటనా స్థలంలో ఉన్నారనే విషయం చెప్పకనే చెప్పినట్లు అయ్యింది. అంతే కాకుండా పేకాట స్థావరాలపై ఎస్వోటి పోలీసుల దాడిలో అదుపులో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ మేయర్, ప్రజాప్రతినిధులు అంటూ రాష్ట్ర మీడియా కోడై కూసింది. ఎస్వోటి పోలీసులు పేకాట ఆడింది నేతలు కాదు వారి డ్రైవర్లు అంటూ సావు కబురు చల్లగా చెప్పడంతో అక్కడ నాలుగైదు గంటలపాటు వేచి ఉన్న మీడియా ప్రతినిధులు విస్తుపోయారు.

పేకాట ఆడింది వీరే...

మేడిపల్లి పీఎస్ పరిధిలోని ఓ కార్యాలయంలో పేకాట ఆడుతుండగా విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు సదరు కార్యాలయంపై దాడి చేసి షేక్ జహంగీర్, జి.వీరేశం, ఎంపల్ల సత్తిరెడ్డి, పిట్టల కార్తీక్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.1,62,000 నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

కొండను తొలిచి ఎలుకను పట్టిన చందంగా ...

ఆదివారం నాడు మేడిపల్లి పీఎస్ పరిధిలోని పర్వతాపూర్‌లో జరిగిన పేకాట స్థావరాలపై ఎస్వోటి పోలీసుల దాడి అనంతరం చేపట్టిన విచారణ కొండను తొలిచి ఎలుకను పట్టినట్లుగా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టుపడిన నేతలను సుమారు ఐదు గంటల పాటు కార్యాలయంలో ఉంచిన పోలీసులు సదరు నేతలు మీడియా కంటపడకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. సామాన్యులు ఎవరైనా నేరం చేస్తే వారు పట్టుపడిన తీరు నుండి వారి చరిత్ర మొత్తం మీడియాకు వివరించే పోలీసులు ఖద్దరు నేతల వివరాలను చాలా గోప్యంగా ఉంచడంతోపాటు అసలు వారు కేసులోనే లేనట్లు నిర్ధారించారని తెలుస్తుంది. డ్రైవర్లు పేకాట అడితే నేతల కార్లు ఎందుకు సంఘటన స్థలంలో ఉన్నాయో చెప్పటం విస్మరించారు. సదరు పోలీసు విచారణ అధికారులు, డ్రైవర్లు పేకాట ఆడిన అంశం మీడియాకు వివరాలు అందించేందుకు నాలుగైదు గంటల సమయం ఎందుకు పట్టింది? అందులోనూ విద్యుత్ సరఫరా నిలిపివేసి మరీ మీడియాకు లోపల ఎవరు ఉన్నారో తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఏం వచ్చిందో చెప్పడంలో ఎస్వోటి పోలీసులు లాజిక్ మిస్సయ్యారు.

డ్రైవర్లు అడుతుంటే నేతలెందుకొచ్చారో?

పర్వతాపూర్‌లో పేకాట స్థావరంలో పట్టుపడింది బడానేతల డ్రైవర్లే అయితే, మరి సంఘటన స్థలంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎందుకు వచ్చినట్లు? అరెస్టు చేస్తున్న ఘటనలను చిత్రీకరణ చేస్తుంటే మీడియా ప్రతినిధులపై ఎందుకు దాడి చేశారో ఎస్వోటి పోలీసులే సమాధానం చెప్పాలి. అంతే కాకుండా కేవలం డ్రైవర్ల దగ్గర పేకాట ఆడేంతగా లక్షల రూపాయల సొమ్ము ఎందుకు ఉంటుందో కూడా సెలవిస్తే బాగుంటుండే.



సరూర్‌నగర్ స్టేడియంలో ఫిబ్రవరి 11న జాబ్ మేళా



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఫిబ్రవరి 11న సరూర్‌నగర్ స్టేడియంలో అతి పెద్ద మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి తెలిపారు. జాబ్‌మేళా పోస్టర్‌ను మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కలిసి మంత్రి నివాసంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఫిబ్రవరి11న సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే అతి పెద్ద మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇది అతిపెద్ద జాబ్ మేళా అని తెలిపారు. దాదాపు 108 కంపెనీలు (టెక్నికల్, నాన్ టెక్నికల్, ఐ.టీ మరియు నాన్ ఐ.టీ) కంపెనీలు పాల్గొంటాయి అని తెలిపారు. దాదాపు 10,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగం దొరుకుతుంది అని తెలిపారు. ఉద్యోగం లేదని బెంగ అవసరం లేదని అన్నారు. ఏడో తరగతి నుండి పీజీ వరకు పాస్ అయిన వారు అందరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికలాంగులు, మూగ, చెవిటి, అంధులకు, బధిరులకు, ట్రాన్స్ జెండర్స్ కూడా తమ పేరు నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. జాబ్ మేళానందు ఉద్యోగం వచ్చినవారికి అదే రోజు సాయంత్రం అపాయింట్ మెంట్ లెటర్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి ఒక్క నిరుద్యోగి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు మేళా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఉద్యోగం లేదని చింత విడిచిపెట్టండి.

ఉద్యోగాన్ని బట్టి దాదాపు 15000 రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు జీతం లభిస్తుంది అని తెలిపారు. నిరుద్యోగులు అందరూ కూడా అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే దరఖాస్తు ఎక్కడ తీసుకుంటామో తదితర విషయాలు మరోసారి పత్రికా ముఖంగా తెలియజేయడం జరుగుతుంది అని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో జాబ్ మేళా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎండి వేణుగోపాల్ రావు, రమాకాంత్, రామ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో మహాత్మా గాంధీ వర్ధంతి

నవతెలంగాణ-ఎల్బీనగర్

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహని పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజక వర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, పున్న రమేష్ నేత, బండి మధుసూదన్‌రావు, మహేశ్వరం నియోజకవర్గం యూత్ నాయకులు జ్ఞానేశ్వర్ యాదవ్, శ్రీశైలం, బొడ్డుపల్లి మహేందర్, నగేష్, రాజు నాయక్, భాస్కర్ నాయక్, శేఖర్ ముదిరాజ్, సలీం, శ్రీకాంత్ రెడ్డి, ప్రేమ్ నాయక్, శ్రీశైలం, జంహాగిర్, హరి, బొడ్డుపల్లి నగేష్, మహేష్, అంజి, శ్రీశైలం, అనుదిప్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చెయ్యాలి



- మేడిపల్లిలో జర్నలిస్టుల ఆందోళన

నవతెలంగాణ-బోడుప్పల్

వార్త సేకరణ కోసం వెళ్ళిన మీడియా ప్రతినిధులపై దాడి చేసి చితకబాదిన సంఘటనలో దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మేడిపల్లి పీఎస్ ముందు జర్నలిస్టులు ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు జర్నలిస్టు సంఘం నేతలు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధిలో ఆదివారం రాత్రి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ మేయర్, మరికొందరు ప్రజాప్రతినిధుల భర్తలు పేకాట అడుతున్నారనే సమాచారం మేరకు వార్త కవరేజి కోసం వెళ్ళిన మీడియా ప్రతినిధులపై దాడులకు పాల్పడిన బీఆర్ఎస్ పార్టీ నేతల అనుచరులను తక్షణమే అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఆందోళనకు మద్దతుగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ సామాజిక బాధ్యతలు మరిచిన బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడమే కాకుండా, నిస్సిగ్గుగా అధికారం చేతిలో ఉంది కదా అనే ఉద్దేశంతో మీడియా ప్రతినిధులపై దాడులకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా జరిగిన సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి ప్రజలకు నిజాలను తెలియచేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి ఎస్.సృజన జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పీర్జాదిగూడ అధ్యక్షుడు ఎస్.అనీల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్‌రెడ్డి, ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ అన్వర్, ప్రెస్‌క్లబ్ సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు. అనంతరం మేడిపల్లి సీఐ గోవర్ధనగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకూరి మురళి, ప్రధాన కార్యదర్శి కల్యారి ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, బీజేపీ అధ్యక్షుడు ఎస్.అనిల్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్ రెడ్డి, ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగప్రణయ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ అన్వర్, ప్రెస్‌క్లబ్ సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

కార్పొరేటర్ అరుణ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్‌నగర్

విపత్కర సమయాల్లోనూ ప్రజారోగ్యం కోసం విధులు నిర్వహించే పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి జీఏ-2 కాలనీలో నాయకులతో సందర్శించారు. అనంతరం సైదాబాద్ డివిజన్లో విధులు నిర్వహించే పారిశుధ్య కార్మికులకు నూతన దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... కాలనీలు, బస్తీలవాసులు తమ ఇంటి ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తమ ప్రాంతాల్లో విధులు నిర్వహించే కార్మికులకు పారిశుధ్యం విషయంలో సహకరించాలని కోరారు. జీహెచ్‌ఎంసీ ఏఈ వెంకన్న, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణమురళి, రాజేశ్వరరావు, రమణమూర్తి, వై.ఎస్.ఎన్.మూర్తి, రామరాజు, వెంకట్ కులకర్ణి, ఈసీ నీరజ, మంజుల, వనజ, సంధ్య పెద్దలు, అభిమానులు వాటి శ్రేణులు పాల్గొన్నారు.

పేదింటి వధువుకి మంగళసూత్రం, మెట్టెలు పంపిణీ

నవతెలంగాణ-నాగోల్

నిరుపేద కుటుంబానికి చెందిన రేఖ వివాహానికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ మరియు ఉప్పల ఫౌండేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మంగళసూత్రం, మెట్టెలు, చీరలు, గాజులను అందించారు. రేఖ తల్లిదండ్రులైన శంకర్, శారద తమ కూతురు పెండ్లి నిశ్చయమైందని, సహాయ సహకారాలు అందించాలని, సోమవారం నాగోల్‌లోని శ్రీనివాసగుప్త క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిశారు. దీంతో వెంటనే స్పందించి వధువు రేఖ మరియు తల్లిదండ్రులకు మంగళసూత్రం, చీర, మెట్టెలను గాజులను అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో చందునాయక్, మహేందర్, ఫమీద సేవియా నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లాలంటేనే జంకుతున్న ప్రజలు

- వైద్యుల నిర్లక్ష్యం, ఎలుకల స్వైరవిహారం
- మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలి
- సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సాయిబాబా



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైటెక్ యుగంలోనూ ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులపై పేదలకు నమ్మకం పెరిగిందని, ఆరోగ్యంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమైందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వాస్తవ పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. కొద్ది రోజుల క్రితం మలక్‌పేట ప్రభుత్వాస్పత్రిలో ఒకే రోజున ఇద్దరు బాలింతలు మృతి చెందారని గుర్తుచేశారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే వారు మృతి చెందారని బాధితులు, వారి బంధువులు ఆందోళనకు దిగారన్నారు. అంతేకాకుండా ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు వికటించి నలుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇక పేట్లబుర్జు ప్రసూతి ఆస్పత్రిలో ఒక్కో కాన్పుకు రూ.2వేలు ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నారని స్వయంగా బాధితులే వైద్యశాఖ మంత్రికే ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఘటనతో ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లం చేస్తున్నదన్నారు. గతేడాది వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఎలుకల బీభత్సం సృష్టించాయని, ఇక హనుమకొండ జిల్లా బీమారానికి చెందిన కాడర్ల శ్రీనివాస్ ఆస్పత్రిలో చేరిన రోజే కుడిచేతి వేళ్లను ఎలుకలు కొరికే శాయని గుర్తుచేశారు. నిలోఫర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్ చేసిన తర్వాత కుట్లువేసేందుకు దారం లేక 100 కుపైగా ఆపరేషన్లను నిలిపివేశారని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో కోకొల్లలుగా వున్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రజలు ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్లి అప్పులపాలవుతున్నారన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం చేయించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలం టేనే ప్రజలు ఒకటికి పదిసార్లు ఆలోచిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లుతెరిచి రాష్ట్రంలో వైద్యఆరోగ్య పరిస్థితులపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ నల్లేల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పాదయాత్ర

నవతెలంగాణ-సంతోషనగర్



బస్తీల్లో మౌలికవసతులు కల్పించేలా దృష్టి సారించామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, హైదరాబాద్ ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశం మేరకు నియోజకవర్గంలో ప్రజల సహకారంతో అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే బలాల ప్రజలను కోరారు. ఉద్యోగస్తులు అన్ని శాఖల పరిధిలో ఎక్కడా లేనివిధంగా నియోజకవర్గంలో పనిచేస్తున్నారని, ప్రజలకు సమస్య తలెత్తకుండా చూడవలసిన బాధ్యత అధికారులదే అని ఆదేశించారు. దీర్ఘకాలిక సమస్యలనూ గుర్తించి వెంటనే పరిష్కరించేలా పాదయాత్రలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పలు బస్తీల్లోని ప్రజల సమస్యలు విని, వాటిని తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సోమవారం నియోజకవర్గం సిరిపురం ఉమెన్స్ అసోసియేషన్ పార్క్, సలీం నగర్ పార్క్ 2, సలీం నగర్ ఫస్ట్ అండ్ సెకండ్ లైన్ ఏరియా ముషీరాబాద్ డివిజన్ పరిధిలో డ్రైనేజీ, బల్దియా, జలమండలి, విద్యుత్తు అధికారులతో కలిసి ఆయన పాదయాత్ర చేశారు. అక్కడి ప్రజలు తమ ఇబ్బందులను ఎమ్మెల్యేకు ఏకరవు పెట్టారు. దీంతో ఆయా ప్రాంతాల్లో సీసీ రోడ్డు, పాతవి డ్రైనేజీ, నూతన రోడ్లు, తాగునీటి పైపులైన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అధికారులను కోరారు. ఆయన వెంట జలమండలి డీజీఎం షీలారాణి, వర్క్స్ ఇనస్పెక్టర్, బల్దియా ఏఈ కార్పొరేటర్లు అధికారులు ఎంఐఎం ఆక్టివ్ సభ్యులు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1కి కొత్త ఎస్ సిరీస్ని విడుదల చేస్తోన్న శాంసంగ్

నవతెలంగాణ- హైదరాబాద్

శాంసంగ్ కొత్త గెలాక్సీ ఎస్ సిరీస్ని ఫిబ్రవరి 1 కల్లా విడుదల చేస్తుంది. ఇది గెలాక్సీ ఇన్నోవేషన్లో కొత్త తరానికి దారి వేస్తుందని శాంసంగ్ ఎంఎక్స్ వ్యాపారానికి ప్రెసిడెంట్ అండ్ హెడ్ టీఎం రోహ్ తెలిపారు. సాంసంగ్ ఇతిహాసం అంటే ఏమిటో దానికి బార్ పెంచుతోం దని, కొత్త ప్రామాణికాలను సెట్ చేస్తోందని ఆయన అన్నారు. ఈ సంవత్సరం తమ మూలాధారాలను రెండింతలు చేయడం ద్వారా గెలాక్సీ ఎస్ సిరీస్ తమ ఇనోవేషన్ సాంప్రదాయాన్ని విస్తరించిందన్నారు.

ఇందువల్లే తమ ప్రొ-గ్రేడ్ కెమెరా, తమ గెలాక్సీ స్మార్ట్‌ఫోన్స్ అన్నింటిలోకి ఏ కాంతిలోనైనా ఉత్తమమైన ఫోటోలు, వీడియోలు అందిస్తూ మరింత స్మార్ట్ అవుతోందన్నారు. హార్డ్వేర్ అండ్ సాఫ్ట్వేర్ ఆప్టిమైజేషన్తో పాటుగా తమ సరికొత్త చిప్ సెట్, శాంసంగ్ ఓపెన్ భాగస్వామ్య ఫిలాసఫీ నుంచి పుట్టిందన్నారు. వేగవంతమైన, చాలా శక్తివంతమైన గెలాక్సీ పనితీరుకి సామర్థ్యానిస్తుందన్నారు. మునుపటికన్నా తమ పర్యావరణ వ్యవస్థ కనెక్టివిటీకూడా సులభంగా, మరమ్య అంతరాయం లేనిదిగా అవుతోందన్నారు.

శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్‌లోని ఆర్సీఐ రోడ్డు మధ్యలో ఉన్న శివాజీ చౌక్‌లో ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం చిన్నదిగా ఉన్నదని, ఆ శివాజీ విగ్రహం స్థానంలో నిలువెత్తు ఛత్రపతి విగ్రహం ఏర్పాటు చేయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు గుండు రఘునందనాచారి, బాలాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డికి ఆమె నివాసంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి కృషిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం ఎల్లారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు తిమ్మని గిరీష్, నాయకులు నితిన్ రెడ్డి, గోపాల్ నాయక్, తలారి యాదగిరి, గడ్డం అనిల్, కొప్పుల పండరినాథ్, శ్రీకాంత్, రంజిత్, కేదారినాథ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా చెత్తచెదారం

- డంపింగ్ యార్డుగా మారుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-సంతోష్‌నగర్

చంపాపేట్ డివిజన్ పరిధిలోని సుల్తాన్ హల్వా ఉర్దూ మీడియం పాఠశాల లక్ష్మారెడ్డి గార్డెన్ ఆవరణ వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన చెట్లు కొమ్మలు తీసి, వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నారు. గత కొంత కాలంగా రహదారుల పక్కన ఇలా డంపింగ్ చేస్తూ వాహనదారులకు, స్థానికులకు ఇబ్బందులు సృష్టిస్తున్నారు. ప్రజా సంక్షేమం కోసం మెరుగైన రహదారులు నిర్మిస్తుంటే కొందరు వ్యక్తులు వాటిని డంపింగ్ యార్డులా వాడుకుంటున్నారు. రోడ్లకిరువైపులా వ్యర్థాల కుప్పలను వేస్తుండగా, కొన్నిసార్లు దర్జాగా జీహెచ్‌ఎంసి టిప్పర్లలో తీసుకువచ్చి పనికానిచ్చేస్తున్నారు. పరిసర ప్రాంతాలవాసులు కూడా పట్టించుకోవడంలేదు. దీన్ని అడ్డుకో వాల్సిన శాఖల అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఎవరూ పట్టించుకోవడంలేదని వాహనదారులు, పాదచారులు సమీపంలో ఉన్న ఇండ్లవాసులు దుర్గంధం వస్తుందని వాపోతున్నారు. గార్డెన్‌లో ఫంక్షన్ జరిగినప్పుడు వ్యర్థాలు అప్పటికప్పుడు తీసి బయటపడేయడం చేస్తున్నారు. పురాతనమైన పరిశ్రమ భవనాలను కూల్చివేసి కొందరు నిర్మాణ వ్యర్థాలను జన సంచారం లేని సమయంలో అర్థరాత్రి వేళల్లో వాటిని రోడ్ల పక్కన డంపింగ్ చేసుకున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ మురుగు దుర్గంతో తలనొప్పిగా మారుతుందని స్థానికులు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని, ఇటీవల పలుమార్లు సంబంధిత అధికారులపై స్థానికుల ఒత్తిడి వల్ల అక్కడి నుండి తరలిస్తున్నా సదరు నిర్మాణదారుల అలవాటు మారడంలేదు. నిర్మాణ వ్యర్థాలను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించాల్సి ఉన్నా తరలింపు ఖర్చులు మిగుల్చుకునేందుకు ఇలా రహదారుల పక్కన నింపేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తు న్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



కరాటే విద్యార్థులకు బెల్టులు ప్రదానం



నవతెలంగాణ-కాప్రా
చర్లపల్లి సీనియర్ సిటిజన్ ఆవరణలో జరిగిన విక్టరీ షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ నిర్వహించామని ఆర్గనైజర్ కరాటే మాస్టర్, రవికుమార్ గౌడ్ తెలిపారు. ఈ గ్రేడింగ్ టెస్ట్‌కు చీఫ్ ఎగ్జామినర్‌గా రంగు మల్లికార్జున గౌడ్ సారథ్యం నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు కిక్స్, కాటస్, పంచెస్ మిగతా విభాగాల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు రవికుమార్ గౌడ్, మహేష్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెంబర్స్ పాల్గొన్నారు.

నాచారంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా
నాచారంలో వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. రైతు బజార్ లోని బస్తీ దవాఖాన, శాంతి గార్డెన్స్ పక్కన వర్షపునీలు నిలవకుండా రెండు అడుగుల పైప్ లైన్ నిర్మాణం, ఇందిరానగర్ లో మిగిలిన అన్ని సిమెంటు రోడ్లు నిర్మాణం, రాఘవేంద్ర నగర్ పోచమ్మ టెంపుల్ వద్ద రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రకాష్, నాచారం డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి, సాయి జన్ శేకర్, అంజి, నాచారం ఇన్‌స్పెక్టర్ కిరణ్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, ఆదిలక్ష్మి, సువర్ణ, సుగుణాకర్‌రావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి' ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి
- కలెక్టరేట్‌లో ప్రజావాణి.. 65 వినతితుల స్వీకరణ

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్
జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చే వినతులు, విజ్ఞప్తులు, ఆర్జీలకు సంబంధించి ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వాటిని వెంటవెంటనే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలనీ, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం శామీర్‌పేటలోని కలెక్టరేట్‌లో ప్రజావాణి హాల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపుకలెక్టర్ నర్సింహారెడ్డి,



జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ జిల్లాలోని ఆయా ప్రాంతాల ప్రజలు తీసుకొచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో తమ వినతులు, అర్జీలు, సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో దూర ప్రాంతాల నుంచి వస్తారనీ, సంబంధిత శాఖల అధికారులు వీలైనంత వరకు అప్పటికప్పుడు వెంటనే పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజావాణిలో ఆర్జీలు, విజ్ఞప్తులు ఏమాత్రం పెండింగ్‌లో ఉంచకుండా త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయా శాఖల వారికి వాటిని అందజేసి వెంటనే పరిష్కరించాలనీ, ప్రజల ఇబ్బందులు తీర్చాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 65 వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- బన్సీలాల్‌పేటలో అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-బేగంపేట్
ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం బన్సీలాల్ పేట డివిజన్ లో రూ.46.5 లక్షలతో నిర్మించనున్న కమ్యునిటీ హాల్ నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తమ ప్రాంతంలో రాత్రివేళల్లో ఇండ్ల మధ్యలో, ఖాళీ స్థలాల్లో గంజాయి, మద్యం సేవిస్తున్నారనీ, తాము బయటకు వెళ్ళాలంటే భయంగా ఉందని స్థానిక మహిళలు మంత్రికి విన్నవించారు. స్పందించిన మంత్రి వెంటనే అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలనీ, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. గాంధీనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు డ్రయినేజీ, తాగునీటి సమస్య ఉన్నదని మంత్రికి విన్నవించగా, వెంటనే డ్రయినేజీ, వాటర్ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలనీ, తదనంతరం రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బన్సీలాల్ పేట సేవా సంఘం కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. బన్సీలాల్ పేట సేవాసంఘం కార్యాలయం వెనుక ఉన్న మట్టి ఇతర నిర్మాణ వ్యర్థాలను వెంటనే తొలగించి ఆ స్థలాన్ని కూడా కాలనీ ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసి ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కాలనీ విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఈ భవనంలో ఈ లైబ్రరీ ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని వారం రోజుల్లో ఇక్కడే ఏర్పాటు చేస్తామనీ, కాలనీ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కాలనీల అభివృద్ధిలో స్థానిక యువత కీలక బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక కార్యక్రమాల గురించి కాలనీలోని అనేకమందికి తెలియకపోవడం వల్ల వినియోగించుకోలేకపోతున్నారని తెలిపారు. యువత వారికి అండగా ఉండి పథకాలను ఏ విధంగా పొందాలో వివరించి వారికి మేలు జరిగే విధంగా కృషి చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని లబ్ధిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, ముకుంద రెడ్డి, సుదర్శన్, ఎలెక్ట్రికల్ కృష్ణ, తహసిల్దార్ శైలజ, వాటర్‌వర్క్స్ రమణారెడ్డి, టౌన్ ప్లానింగ్ క్రిస్టోఫర్, నాయకులు రాజు, లక్ష్మీపతి, ప్రేం, కుమార్ యాదవ్, మోహన్ రావు, రంగారావు, నర్సింగరావు, చాంద్, కళ్యాణ్, సుధాకర్, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెలించాలని కలెక్టరేట్ ఎదుట జీపీ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్
వేతనాలు చెల్లించాలని కోరుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల నాలుగో నెల జీతాలు ఆపడం సిగ్గుచేటన్నారు. కార్మికులు జీతాలు లేకుండా ఎలా బతకాలని ప్రశ్నించారు. సీఎం, మంత్రు లు, జిల్ల అధికారులు నాలుగు నెలల జీతం లేకుండా ఉండగలుగుతారా అని ప్రశ్నించారు. వెంటనే బకాయి జీతం ఇవ్వాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ, గ్రామపంచాయతీ నాయకులు సుధాకర్, సుగుణ, ఎల్లయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో
బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఏసీపీ జి.శంకర్ రాజు నేతృత్వంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మెహదీపట్నంలోని 'సేయింట్ ఆనస్ మహిళా కళాశాలలో' రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా కార్యమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ శంకర్‌రాజుతోపాటు ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి.రామ్ ప్రసాద్, వెంకటప్రసాద్, ఖధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోపాటు మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలపై నిర్లక్ష్యం వహించడంతో అమాయకులు సైతం ప్రమాదానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అవగాహనా కార్యక్రమంలో పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అమృత, మహితతోపాటు దాదాపు 600 మంది విద్యార్థులు, కాలేజీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నాచారంలో ఫిబ్రవరి 4వ తేదీన జరిగే షరీఫ్ ఉత్సవానికి రావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డిని ఆహ్వానిస్తున్న వక్ఫ్ బోర్డు మేనేజింగ్, కమిటీ దర్గా కమిటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ గౌస్.
నవతెలంగాణ-కాప్రా

కీసరగుట్ట జాతర ఏర్పట్ల పనులను త్వరగా పూర్తి చేయాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య.. ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్
కీసరగుట్ట జాతర ఏర్పట్ల పనులను త్వరగా పూర్తి చేయాలి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 16 నుంచి ప్రారంభం కానుండటంతో జాతర ఏర్పాట్లను అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉన్నందున్న ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. పార్కింగ్, మంచినీటి వసతి, ఎగ్జిబిషన్ గ్రౌండ్, మూత్రశాలాల ఏర్పాట్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రమాదేవి, మండల పంచాయతీ అధికారి మంగతాయారు, సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్, ఉప సర్పంచ్ తటకం లక్ష్మణ్ శర్మ, జెడ్పీ ఏఈ జగపతిబాబు, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్ గుప్తా పాల్గొన్నారు.

బేగంపేటలో కోడ్ ఆక్యూటీ కంపెనీ ప్రారంభం



నవతెలంగాణ-బేగంపేట్
కోడ్ ఆక్యూటీ కంపెనీని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం బేగంపేటలోని క్యూన్స్ ప్లాజాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఈ కంపెనీ భారతదేశం, అమెరికాలో పని చేస్తున్నట్టు తెలిపారు. ఇది కృత్రిమ మేధస్సు, స్టాఫింగ్, మేనేజ్డ్ సర్వీస్ ప్రొవైడర్, ఇతర అంశాలపై దృష్టి పెడుతుందని తెలిపారు. యువత రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనీ, ఇలాంటి సంస్థల స్థాపించి దేశ, రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. ఈ రంగంలో ముందుకెళ్లే యువతకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, కేటీఆర్ ఐటీ రంగాన్ని అభివృద్ధి పరచడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే ఐటీ పరిశ్రమ హైదరాబాద్‌లో ముందు వరుసలో ఉందన్నారు. యువత రాష్ట్ర ప్రభుత్వం అందించే ఐటీ రంగ ప్రోత్సాహకాలు అందుకుని ఈ రంగం అభివృద్ధిలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఐటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ జైయేష్ రంజన్, ఐటీ డైరెక్టర్ కొనతం దిలీప్, కోడ్ ఆక్యూటీ సీఈవో అనుదీప్ కాటన్ గోరి, చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ రాజీవ్ పోరండ్ల, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ శివదీప్ కాటన్ గురి, చీఫ్ స్టాఫ్ రాజశేఖర్, అభిషేక్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు అందగట్ల స్వామి, ఎల్.కార్తీక్, గుండేటి శ్రీధర్, వినయ్, తెలంగాణ పద్మశాలి మహిళా విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు పోరండ్ల శారద, గుంటక రూప, చిలువేరు సునీత, తదితరులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగింపు పనుల పరిశీలన



నవతెలంగాణ-కాప్రా
పటేల్ కుంట చెరువులోని గుర్రపు డెక్క తొలగింపు పనులను నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ప్రారంభించారు. కొద్ది రోజులుగా నాచారంలో విపరీతంగా దోమలు పెరిగాయనీ, దీనికి ప్రధాన కారణం పటేల్ కుంట చెరువులోని గుర్రపు డెక్క ఈ గుర్రపు డెక్క తొలగించడానికి పలుమార్లు టెండర్లు పెట్టిన ఎవరూ రాకపోవడంతో ఆలస్యంగా పనులను ప్రారంభించారు. పది రోజుల్లో గుర్రపు డెక్కను పూర్తిగా తొలగిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో పటేల్ కుంట చెరువులోకి గుర్రపు డెక్క రాకుండా పెరగకుండా మురుగునీటిని చెరువులోకి చేరకుండా ప్రత్యేకమైన 1200 పైప్ లైన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పనులు దాదాపు పూర్తి కావచ్చాయనీ, పూర్తయిన వెంటనే చెరువులోకి నీరు చేరకుండా పైప్లైన్ ద్వారా చెరువు బయటకి పంపియనున్నామని తెలిపారు. ఆ తర్వాత చెరువులో ఉన్న పూడిక తొలగించి కేవలం ఎస్‌టిపి ద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే, అలాగే వర్షపు నీటిని మాత్రమే చెరువులోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోనున్నామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యంరెడ్డి, సాయి జన శేఖర్, శ్రీరామ్, సత్యనారాయణ, దాసరి కర్ణ, శివకుమార్, కట్ట బుచ్చన్న గౌడ్, శ్రీనివాస్, రఫీక్, అశోక్, రమేష్, లడ్డు, శివ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ ఉప కమిషనర్ నాగమణికి సన్మానం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్
విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందిస్తున్న అల్వాల్ సర్కిల్ ఉప కమిషనర్ నాగమణిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానించారు. సోమవారం కాంగ్రెస్ నాయకులు నాగమణిని అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాగమణి ఇటీవల మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకున్న విషయం తెలిసిందే అన్నారు. ఆమె సేవలకు గుర్తింపుగా పురస్కారం దక్కడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ తరుపున తాము చిరు సత్కారం చేసినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శ్రీనివాస్, సంజీవ్ కుమార్, రాజు, వీనస్, మేరీ, విమల, పద్మ పాల్గొన్నారు.

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు మార్కులు కలపడం పట్ల హర్షం



నవతెలంగాణ-కాప్రా
ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష రాసిన అభ్యర్థులకు అదనపు మార్కులు కలపాలని తెలంగాణ రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని అఖిల భారత యువజన సమాఖ్య మేడ్చల్ జిల్లా సమితి స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేసినట్టు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్య ప్రసాద్ తెలిపారు. పోలీసు రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించిన ప్రాథమిక పరీక్షా ప్రశ్నపత్రాల్లో తప్పుగా వచ్చిన 7 ప్రశ్నలకు మార్కులను కలపాలని అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయిస్తే, ప్రిలిమినరీ రాత పరీక్ష రాసిన వారందరికీ మార్కులు కలపాలన్న హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని బోర్డు నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి ఆధ్వర్యంలో యువజన, విద్యార్థి సంఘాల నేతృత్వంలో గత నెలలో చేపట్టిన నిర్విరామ పోరాట ఫలితంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వారు తెలిపారు. దేహదారుఢ్య పరీక్షా విభాగాల్లో జరిగిన సమస్యలపై కూడా బోర్డు ఉదాసీనంగా వ్యవహరించాలనీ, పరుగు పందెం విభాగంలో ఉతీర్ణత సాధించిన అభ్యర్థులందరికీ మెయిన్స్ అవకాశాన్ని కల్పించాలని కోరారు. పోలీసు యూనిఫామ్ ధరించి రాష్ట్రానికి సేవ చేయాలనే తపన ఉన్న అభ్యర్థుల డిమాండ్లను బోర్డు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. భవిష్యత్‌లో పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించే ఇతర పరీక్షలలో అయినా తప్పిదాలు జరగకుండా, నిరుద్యోగ యువత నష్టపోకుండా ఉండే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

మహాత్మాగాంధీ వర్ధంతి



నవతెలంగాణ-బేగంపేట
మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన రామ్ గోపాల్‌పేట కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, ఆకుల ప్రతాప్ దయానంద్. అనంతరం నివాళులర్పించారు.

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్..
గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని ఎంజీ రోడ్డులో గాంధీ విగ్రహానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పూలమాలవేసి నివాళ్లర్పించారు.

కాప్రా : తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గాంధీ విగ్రహానికి ప్రముఖ సంఘ సేవకులు స్ఫూర్తి గ్రూప్ సభ్యులు



ఎస్ఏ రహీం పూలమాల వేశారు. అనంతరం సభ నిర్వమించారు. ఈ సభకు స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. హాజరైన వారందరూ పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్నం సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి బిజి నరసింహారావు, ప్రముఖ రచయిత పి.బిచారి, ప్రముఖ మానవ హక్కుల నాయకులు గగన్ కుమార్, ఎన్టాక్ సంస్థాపకులు సీహెచ్ నాగేశ్వరరావు, శ్రీమన్నారాయణ, సమ్మయ్య, రాజమల్లు, బ్యాగరి వెంకటేష్, సంతోష్, పిఎస్ఎన్ మూర్తి, కోమటి రవి, పాష, ఆదినారాయణ, చందన్ రాజు, వెంకట్, ప్రసాద్ బాబు, జి.శివరామకృష్ణ, బంగారు నర్సింగరావు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్‌లో..
మహాత్మాగాంధీ నమ్మిన సిద్ధాంతాలను ఆచరించినపుడే ఆయనకు మనమంతా ఇచ్చే ఘననివాళి అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం గాంధీ వర్ధంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం వెల్ఫేర్ అసోసియేషన్ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమురి మహేష్ గౌడ్, చక్రిపురం కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి, టీచర్స్ కాలనీ అధ్యక్షులు మహేందర్, మేడ్చల్ జిల్లా లంబాడి ఐక్యవేదిక అధ్యక్షులు హనుమంతు నాయక్, ఉపాధ్యక్షులు డిఎం కొండారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మురళి, వేణుగోపాల్ రెడ్డి, సంతోష్ సెట్, వెంకటేష్ గుప్తా, సత్యనారాయణ గుప్తా, మైపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, వెంకటేష్, రమణ, సుధాకర్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.







మల్లాపూర్ ఓల్డ్ విలేజ్ లో..
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ ఓల్డ్ విలేజ్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డివిజన్ నాయకులు వాసుదేవ్ గౌడ్, మల్లేష్, వై.మల్లేష్, సీతాల వీరాస్వామి, ప్రకాష్, నర్సింగ్‌రావు, పీరు నాయక్, సీతాల విజయ్, శివ, నాగరాజు, రాజు, శ్రవణ్, రఘువరన్, శ్రీహరి, జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట హెచ్‌బీ కాలనీలో..
మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్‌బీ కాలనీ ప్రధాన కూడలిలో గల గాంధీ విగ్రహానికి కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి గుప్తా, ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ సభ్యులు శ్రీనివాస్, వై.సుధాకర్, కె.అనిల్, జి.రాజేష్, ఎ.గౌతమ్, బి.సూర్య ప్రకాష్, డి.ఉమారాణి, ఎం.జ్యోతి, శ్రీనివాస్, సి.లక్ష్మీపతి, జి.వెంకటేష్, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

హెచ్‌బీ కాలనీ వద్ద..
మహాత్మాగాంధీ వర్ధంతిని లౌకిక పరిరక్షణ దినంగా కాంక్షించాలని సీపీఐ జాతీయ సమితి పులుపులో భాగంగా సీపీఐ ఉప్పల్ మండల సమితి ఆధ్వర్యంలో హెచ్‌బీ కాలనీ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి.దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు, కె.ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు టి.సత్య ప్రసాద్, సీపీఐ ఉప్పల్ మండల సమితి సభ్యులు స్వామి దాస్, జాన్, కుమార్, కొండయ్య, యాకూబ్, సుధాకర్, మోహన్, రాములు పాల్గొన్నారు.



కాప్రా మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో
కాప్రా మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాప్రా మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్, కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డిపాల్గొన్నారు.

మల్కాజిగిరి : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలోని గాంధీ పార్క్‌లో కార్పొరేటర్లు సీనియర్ నాయకులు నివాళులర్పించారు. గౌతమ్ నగర్ డివిజన్లలో ఏక లవ్య నగర్‌లో గాంధీజీకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు



సునీత రాముయాదవ్, మీనా ఉపేందర్‌రెడ్డి, వై.ప్రేమకుమార్, మల్కాజ్‌గిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, రాముయాదవ్, ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి, సత్యనారాయణ, సూరి, సత్తయ్య సంతోష్ రాందాస్, మోహన్‌రెడ్డి, ఉపేందర్, బాలకృష్ణ గుప్తా, అనిల్ బైరు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..
మహాత్మా గాంధీ వర్ధంతి మల్కాజ్గిరిలోని గాంధీ పార్క్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ కి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు జీడి శ్రీనివాస్ గౌడ్, పొల్కం వెంకటేష్, వెంకటేష్‌యాదవ్, గుత్తి రామచందర్, వి.శ్రీనివాస్ గౌడ్, సిరిగిరి నర్సింగరావు, కె.రాములు అలీ, గౌస్ భాయ్, శ్రీనివాస్, ఉమేష్‌సింగ్, శ్రీనివాస్ యాదవ్, సానాది పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్ : దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహాత్మా గాంధీ కీలకపాత్ర పోషించారని నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ వర్ధంతి సందర్భంగా నేరెడ్‌మెట్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, నాయకులు



శ్రీనివాస్ రెడ్డి, చెన్నా రెడ్డి, శివ, మహేష్, రాజు, రమేష్, నారాయణ రెడ్డి, సాయి గౌడ్, నవీన్, కిషోర్, రమణ, అవినాష్, గోపి, సాయి నరేష్, శోభ, నవనీత, ప్రమీల, రమాదేవి, కోటేశ్వరి, ఆర్తి, విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 8
హైదరాబాద్
మంగళవారం 31 జనవరి 2023

దర్గాలో షార్ట్ సర్క్యూట్.. వృక్షం దగ్ధం

- పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్‌లోని దర్గాలో షార్ట్ సర్క్యూట్ జరిగి భారీ వృక్షం కాలిపోవడంతో స్థానిక కార్పొరేటర్ విజయ రెడ్డి మాజీ కార్పొరేటర్ ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా కరెంటు తీగలు, ఇతర సామాగ్రిని భద్రంగా ఉంచేటట్టు చూసుకోవాలని.. దీని వల్ల ప్రజలకు హాని పొంచి ఉందని అన్నారు.

కరాటే పోటీల్లో మెరిసిన శ్రీ కష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నేషనల్ కరాటే డో ఛాంపియన్ షిప్-2023 8వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో శ్రీ కష్ణవేణి టాలెంట్ స్కూల్ (రహీంపుర బ్రాంచ్) విద్యార్థులు ప్రీతిసింగ్ (8వ తరగతి), సంజన (9వ తరగతి), వేదిక (4 తరగతి) విజయం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్‌ఎం జీ బెన్నీ విద్యార్థులను అభినందించారు. రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి, నేషనల్ స్థాయి పోటీల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిందే

- బీసీ రాజ్యాధికార సమితి నాయకులు
- 'బీసీల ఛలో ఢిల్లీ' సన్నాహక రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-బంజారాహిల్స్

చట్ట సభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలు, ఉద్యమ సంఘాలు , సామాజిక సంఘాలు ముకుమ్మడిగా నినదించాయి. బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో చట్టసభల్లో బీసీ రిజర్వేషన్‌ల సాధనకు చేపట్టనున్న 'బీసీ ల ఛలో ఢిల్లీ' సన్నాహక రౌండ్ టేబుల్ సమావేశంలో సోమవారం పలు రాజకీయ పార్టీల ప్రముఖులు ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బీసీల రాజ్యాధికారం జన్మ హక్కు అని నినదించారు. పూలే దంపతులు, అంబేద్కర్ చిత్రపటాలకు వివిధ పార్టీల నాయకులు పూల మాలలు సమర్పించారు. తదనంతరం బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లలు అందేలా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అవసరమైన రాజ్యాంగ సవరణకు వెంటనే చేపట్టాలన్నారు. నేటికి ఈ దేశంలో బీసీలు చట్ట సభల్లో అంటరానివారుగా పరిగణింపబడటం దేశానికి అవమానకరం అన్నారు. మన దేశంలో అంతర్లీనంగా ఉన్న బీసీల నాయకత్వాన్ని పెంపొందించినప్పుడే దేశం సర్వతోముకాభివద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగ సవరణ కోసం ఢిల్లీ వేదికగా తమ పోరాటాలను తీవ్రతరం చేయనున్నామని తెలిపారు. మొదటి దశగా దేశ వ్యాప్త ఉద్యమాలను బలోపేతం చేయనున్నామన్నారు. ద్వితీయ దశలో 27 శాతం చట్టసభల ద్వారా అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలలో తమ ప్రాతినిద్యాన్ని పెంపొందించుకొని తదనంతరం తమ జనాభ శాతానికి సమమైన రిజర్వేషన్‌లను న్యాయబద్ధంగా సాదించుకుంటామన్నారు.

ఆప్ రాష్ట్ర అధ్యక్షులు ఇందిరా శోభన్ మాట్లాడుతూ మన దేశ సంతతి బిడ్డలు అమెరికా, ఇంగ్లండ్ లాంటి దేశాల్లో రాజ్యాంగ పరంగా ఉన్నత పదవులు అనుభవించగలుగుతున్నా, మన దేశంలో మాత్రం బీసీలు, అణగారిన వర్గాలు అణచివేతకు గురవుతుండటం అత్యంత దయనీయం అన్నారు. తదనంతరం కోర్ కమిటి సభ్యులు దొంత ఆనందం మాట్లాడుతూ బీసీ వర్గాలకు సంక్షేమ పథకాల అమలుకు కావలన్నా, బడ్జెట్ సానుకూలంగా ఉండాలన్నా, జనాభా ప్రకారం విద్యలో, ఉద్యోగాలలో, చట్టసభలలో రిజర్వేషన్‌లు కావాలన్నా రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు. దానికి బీసీలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు చాపర్తి కుమార్ గాడ్గే, యువజన విభాగం రాష్ట్ర సెక్రటరీ ఊరుగొండ శివ, బీసీ సేన నాయకులు బూర్గులపల్లి కృష్ణ యాదవ్ , తెలంగాణ ప్రజా సమితి నాయకులు కూర విజయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ ముఖ్య కార్యదర్శులు బొమ్మ నరేందర్, తలకొక్కుల శ్రీశైలం, బీసీ సీనియర్ నాయకులు పంజాల జైం హింద్ గౌడ్, ఆర్టీసీ సీనియర్ నాయకులు బి సంతోష్, లింగాల హరీష్ గౌడ్, రైల్వే నాయకులు కామేశ్వర రావు చేపూరి ఓదెలు యాదవ్, కొలను నిర్మల, పల్లెల జయంతి, వనం లలిత, తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- కేజీబీవీ నాన్ టీచింగ్ ప్రగతిశీల వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మ, ప్రధాన కార్యదర్శి అరవింద్
- విద్యా కమిషనరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-బంజారాహిల్స్

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేజీబీవీ నాన్ టీచింగ్ ప్రగతిశీల వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మ, ప్రధాన కార్యదర్శి అరవిందులు డిమాండ్ చేశారు. కేజీబీవీ నాన్ టీచింగ్ ప్రగతిశీల వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 నుంచి పనిచేస్తున్న తమకు సమాన పనికి సమాన వేతనం దక్కకపోవడంతో పాటు ప్రభుత్వం ఇచ్చే వివిధ రకాల లబ్ధిలు కూడా లభించడం లేదన్నారు. అందులో ముఖ్యంగా ఆరోగ్య భద్రత ఇన్సూరెన్స్ పెన్షన్ విధానం తమకు వర్తించడం లేదని చెప్పారు. బండెడు చాకిరీ చేసి పది గంటల నుంచి 12 గంటలు పని చేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఉత్తమమైన సేవలందిస్తున్న కేజీబీవీలో ఆ దిశగా వేతనాలు, పనిగంటలు ప్రభుత్వ నిబంధనలు ఎందుకు పాటించడం లేదో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం కార్మికుల పొట్ట కొట్టి పెద్దలను పెంచే సూక్తిని అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ రూ. 9000 పై చిలుక వేతనాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 18 వేల వేతనాలు ఉండేలా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతీ యువకులకు ఆశాదీపం 'సెట్విన్'

- చార్మినార్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్



నవతెలంగాణ-ధూల్ పేట్

నిరుద్యోగ యువతీ, యువకులకు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ ఆశాదీపంగా నిలుస్తోందని చార్మినార్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్ అన్నారు. సెట్విన్‌ను అన్ని రంగాల్లో అభివద్ధి చేయడానికి తన వంతు కషి చేసానన్నారు. సోమవారం సెట్విన్ మోతి గల్లి శిక్షణ కేంద్రంలో వివిధ వత్తి విద్యా కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువతీ యువకులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమం ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే వేణుగోపాలరావు ఆధ్వర్యంలో స్థానిక చౌహల్లా ప్యాలెస్ ఆవరణలో ఉన్న ఉర్దూ మస్కాన్‌లో జరిగింది. సర్టిఫికెట్లను ప్రదానం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులకు సెట్విన్ లో అందిస్తున్న ఉపాధి, విద్యా కోర్సులు యువతకు మేలు చేస్తున్నాయని ముఖ్యంగా స్వయం ఉపాధిలో ఆ సంస్థ నిరుద్యోగులకు మంచి అవకాశం కల్పిస్తుందని అన్నారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కె వేణుగోపాలరావు మాట్లాడుతూ.. సెట్విన్ ను అన్ని రంగాల్లో అభివద్ధి చేయడానికి తమ వంతు కషి చేస్తున్నామని, శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడా జాబ్ మేళాల ద్వారా తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. అంతకు ముందు సంస్థ ద్వారా అందిస్తున్న కోర్సులను నిర్వహిస్తున్న కార్యకలాపాలను ఎమ్మెల్యేకు మేనేజింగ్ డైరెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా వివిధ వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ పొందిన వారికి మెరిట్ ప్రాతిపదికన జ్ఞాపికలను, సర్టిఫికెట్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎకౌంట్స్ ఆఫీసర్, పీ. ఓం ప్రకాష్, మేనేజర్ ఎం ఏ. మోయిజ్, సూపరింటెండెంట్ పీబీఎస్ ప్రసాద్, మోతిగల్లి శిక్షణా కేంద్రం ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంబర్‌పేట సమగ్రాభివృద్ధి నా లక్ష్యం

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పష్టం చేశారు.నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. అంబర్ పేట డివిజన్ హైమద్‌నగర్‌లో రూ. 17 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ,కార్పొరేటర్‌లు హైమద్‌నగర్‌లో పర్యటించి స్థానిక బస్తీ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైమద్‌నగర్‌లో ఇప్పటికే కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పాడైపోయిన బోర్లని బాగు చేయించామని, 11 కేవీ విద్యుత్ వైర్లు, నూతన డ్రయినేజీలు, సీసీ రోడ్లు, తాగునీటి పైపులైన్లు, హై మస్ట్ వీధి దీపాలు తదితర పనులు చేయించామని తెలియజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, కార్యక ర్తలు, స్థానిక బస్తీ నాయకులు మోసిన్, అజార్, శంషుద్దీన్, షకీల్, యూనిస్, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

పీపీపీ విధానంలో అభివృద్ధి చేయనున్న దీన్ దయాళ్ పోర్ట్ అథారిటీ

నవతెలంగాణ- హైదరాబాద్

దేశంలో నెంబర్ 1 అగ్రగామి పోర్ట్ దీనదయాళ్ పోర్ట్ అథారిటీ, అంతర్జాతీయ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా 30 సంవత్సరాల రాయితీ కాలానికి అత్యాధునిక మెగా కంటెయినర్ టర్మినల్ను టునా టెక్రా, కాండ్లా వద్ద పీపీపీ విధానంలో అభివృద్ధి చేయనుంది. ఏకెబీటీపీఎల్ చేత ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రస్తుత డ్రై బల్క్ టర్మినల్ పక్కన తూర్పు వైపున ఈ అభివృద్ధి జరుగనుంది. హిందుస్తాన్ ఇన్ఫ్రా లాగ్ ప్రైవేట్ లిమిటెడ్ (డీపీ వరల్డ్) ప్రతి టీఈయుకి 6500 రూపాయల రాయల్టీ అందించడం ద్వారా పేర్కొనబడిన ప్రాజెక్టు, కన్సెషనీర్గా అవతరించింది. ఓ పీపీపీ ప్రాజెక్ట్ లో ఇప్పటివరకూ లభించిన అత్యధిక బిడ్ ఇదే. ఈ ప్రాజెక్టో భాగంగా 4500 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టను న్నారు. భారతదేశంలో ప్రధాన నౌకాశ్రయాలలో పీపీపీ ప్రాజెక్టులలో పెట్టిన పెట్టుబడి ఇది. ఈ మెగా కంటెయినర్ టర్మినల్ ప్రాజెక్ట్ నిర్వహణ సామర్థం సంవత్సరానికి 2.19 మిలియన్ టీఈయు. కన్సెషనీరు ప్రాజెక్టు వ్యయం 4243.64 కోట్ల రూపాయలు కాగా అథారిటీకి 296.20 కోట్ల రూపా యలుగా ఉండవచ్చు. సాగర్ మాలా, పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ లో భాగంగా ఈ ప్రాజెక్టు అమలు చేయడంతో పాటుగా పీఎంఓ నేరుగా దీనిని పర్యవేక్షించనుంది.



భాషలు వేరైనా భావాలు ఒక్కటే..

- కవి సమ్మేళనంలో వెల్లివిరిసిన సద్భావనా సౌరభాలు

నవతెలంగాణ-ధూల్‌పేట్

'నఫ్రత్ ఛోడో.. భారత్ జోడో.. అంటూ నాయకుడు భారత్ జోడో యాత్రను చేపట్టారు. మరోవైపు విద్వేషం దేశ అభివృద్ధికి ఆటంకం. తీవ్ర అవరోధం. దేశాన్ని తిరోగమనంలోకి నెట్టేసే విద్వేషాన్ని ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాల్సిందే. దేశాన్ని ముప్పు వైపునకు తీసుకెళ్లే నేటి పాలకుల విధానాలను ప్రతీ ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ప్రతీ ఒక్కరూ తిప్పికొట్టాల్సిందే! ఇలాంటి వాతావరణంలో విద్వేషాన్ని ఓడించి, ప్రేమను, సద్భావనను, సౌభ్రాతత్వాన్ని ప్రమోట్ చేయడం బాధ్యత గల పౌరులందరూ చేయాలి! సమాజానికి నిర్దేశులైన కవులు, రచయితల బాధ్యత రెండింతలుంటుంది' అంటూ విద్వేషాన్ని కడిగేసి, సద్భావన పరిమళాలను వెదజల్లేందుకు కవులంతా ఒక్కటయ్యారు. హైదరాబాద్ రవీంద్ర భారతి వనంలో సద్భావన కుసుమాలను విరబూయించారు. 'గణతంత్ర దేశంలో సద్భావన స్ఫూర్తి' అంశంపై ఈ కవిసమ్మేళనం నిర్వహించారు. తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో జరిగిన ఈ సమ్మేళనంలో భాషలు వేరైనా తమ భావం ఒక్కటేనని... సద్భావనే తమ ఊపిరి అని అంతా ఒక్కటై స్వరం కలిపారు. ధార్మిక జనమోర్చా స్టేట్ కన్వీనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షురాలు, మంత్రి శ్రీదేవి, భాషా సాంస్కతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, తెల అనువాదకులు, రచయిత అబ్దుర్రషీద్ కన్వీనర్‌గా వ్యవహరించారు.

విద్యారంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

- పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్, శ్రీను



నవతెలంగాణ-అడిక్ మెట్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం శ్యామ్ , కంచనపల్లి శ్రీను డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మార్క్స్ భవన్ లో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య తన కల అన్న కేసీఆర్ నేడు నిధులు కేటాయించకుండా ప్రభుత్వ విద్యను నీరుగాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రంగానికి 9, 10 శాతం నిధులు కేటాయిస్తే ప్రత్యేక రాష్ట్రం లో 5,6 శాతం నిధులకు పరిమితమైందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి మూఢ విశ్వాసాల కోసం వేలకోట్లు ప్రజాధనం ఖర్చుపెట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలకు కనీసం టాయిలెట్స్ లేని దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయిం చకపోవడంతో రూ. 3500 కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో ప్రయి వేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయని తెలిపారు. తక్షణమే బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌతం, రాకేష్ ,సాయి, గణేష్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరుగుతూ డిప్యూటీ స్పీకర్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ఓయూ

డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ సోమవారం తార్నాక, అడ్డగుట్ట డివిజన్‌ల పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందచేశారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, అధికారులు, నేతలు పాల్గొన్నారు. తార్నాక డివిజన్ పరిధిలో బిగ్ బజార్, చింతల్, లాలాపేట, వినోభా నగర్, లక్ష్మి నగర్, సిరిపురి కాలని, అడ్డగుట్ట డివిజన్ పరిధిలో శాంతి నగర్, ఇందిరానగర్ కాలని, తుకారాం గేటు, అడ్డగుట్ట సీ సెక్షన్, డీ సెక్షన్ తదితర ప్రాంతాల్లో పద్మారావు ఈ సందర్భంగా పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చింతల్ నాలా పై రూ.72 లక్షల ఖర్చుతో స్లాబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని పద్మారావు గౌడ్ తెలిపారు. అడ్డగుట్టలో కొత్తగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు. రూ.2.25 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పేదలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అడ్డగుట్టలో రెండు గుళ్ల బస్తీ ప్రాంతంలో మంచి నీటి ఎద్దడి నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను డిప్యూటీ స్పీకర్ ఆదేశించారు.

టెక్నాలజీకి అనుగుణంగా యువకులు అప్డేట్ కావాలి

- రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ క్రిశాంక్ మనె
- ఘనంగా జోష్ నేషనల్ యూత్ ఫెస్టివల్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రపంచంలో పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువకులు అప్డేట్ కావాలని, పట్టుదలతో శ్రమిస్తే అనుకున్న రంగంలో విజేతలు కావడం కష్టం కాదని రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ క్రిశాంక్ మన్నె అన్నారు. కింగ్ కోఠిలో సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల స్థాపించి 25 ఏండ్లు పూర్తైన సందర్భంగా సోమవారం సిల్వర్ జూబ్లి వేడుకల్లో యువత కోసం జాతీయ యూత్ ఫెస్టివల్ -2023 ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ మర్రెడ్డి, ప్రిన్సిపాల్ డి.సుందర్ రెడ్డితో కలిసి ఆయన అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రిశాంక్ మాట్లాడుతూ.. యువత టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. మన దేశంలో 30 శాతం మంది యువకులే అని అన్నారు. యువతలో ఉన్న టాలెంట్‌ను వెలికి తేసేందుకు సెయింట్ జోసఫ్ యాజమాన్యం యువకుల కోసం భిన్నమైన వేదికలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కళాశాల నుంచే రాబోయే రోజుల్లో నాయకులు, యాక్టర్లు, రచయితలు, ఆఫీసర్లు, రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువకులు వివిధ రకాల పాటలు, డాన్సులతో యూత్ ఫెస్టివల్‌ను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థినిలు తదితరలు పాల్గొన్నారు.



ఆరు నెలలకే పుట్టిన పాప

- చికిత్సకు రూ. 7 లక్షలు వసూలు చేసిన ఆస్పత్రి యజమాన్యం
- ఇంకా కట్టాలనడంతో బాధితుల ఆందోళన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నెలలు నిండకముందే.. అదీ ఆరు నెలల్లోనే పుట్టడం.. పసికందు తక్కువ బరువుతో ఉండడంతో ఐసీయూలో పెట్టి చికిత్స చేసిన ప్రయివేటు యజమాన్యం బాధిత కుటుంబం నుంచి రూ. 7 లక్షలు కట్టించుకుంది. ఇంకా వైద్యం అందాలి.. డబ్బులు కట్టాలంటూ తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఆందోళనకు దిగారు. చివరకు పాపను నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన హైదరాబాద్ ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సౌమ్య చిన్నపిల్లల ఆస్పత్రిలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..

మెహిదిపట్నంకు చెందిన ఓ గర్భిణి డిసెంబర్ 9న సౌమ్య ఆస్పత్రిలో చేరింది. అదే రోజు ఆమెకు డెలివరీ చేశారు. అయితే ఆమె అప్పటికి ఆరు నెలల గర్భవతి మాత్రమే. పాప ఆరు నెలలకే పుట్టినందున కేవలం 600 గ్రాముల బరువు మాత్రమే ఉందని, ఐసీయూలో ఉంచి వైద్యం చేయాలని వైద్యులు చెప్పడంతో బాధితులు అంగీకరించారు. డిసెంబర్ 9 నుంచి జనవరి 30(సోమవారం) వరకు వైద్యం చేస్తున్నామని, పాప రికవరీ అవుతుందని రూ. 7 లక్షలు బాధితుల వద్ద ఆస్పత్రి యాజమాన్యం వసూలు చేసింది. అయితే చిన్నారికి అవయవాలు సరిగా ఎదగలేదని, ఇంకా వైద్యం చేయుటకు మూడు లక్షల రూపాయలు చెల్లించాలని హాస్పిటల్ యాజమాన్యం సోమవారం పాప తల్లిదండ్రులకు చెప్పింది. దాంతో ఆస్పత్రిలో వైద్యం చేస్తున్న పద్ధతి నచ్చలేదని, నిర్లక్ష్య వైద్యం చేస్తున్నారని, 52 రోజులు వైద్యం చేసిన అనంతరం పాప కండిషన్ బాగా లేదని చెబుతున్నారని బాధితులు ఆగ్రహించారు. ఆస్పత్రి వద్ద ప్లకార్డులు పట్టుకుని పాపను డిశ్చార్జి చేయాలని డిమాండ్ చేస్తూ భారీగా నిరసన తెలిపారు. అదేవిధంగా మీడియాకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో మూడు లక్షలు చెల్లించవద్దని, పాపను తీసుకునివెళ్లవచ్చని ఆస్పత్రి యజమాన్యం పేర్కొంది. వెంటనే బాధితులు అంబులెన్స్‌లో నిలోఫర్ హాస్పిటల్‌కు పసికందును తరలించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. తమకు జరిగిన అన్యాయం ఇతర ఏ తల్లిదండ్రులకు కలగకూడదని, అన్నారు. ఇక్కడ చాలా నిర్లక్ష్యం వైద్యం చేస్తున్నారని, చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావులు జోక్యం చేసుకొని ఇలాంటి ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆస్పత్రి యాజమాన్యాన్ని మీడియా వివరణ కోరగా 'మీరు ఏమి రాసుకుంటారో, రాసుకోండి, మాకు ఎలాంటి భయం లేదు, ఇలాంటి పేషెంట్లు ఎంతోమంది వస్తుంటారు, వెళ్తుంటారు' అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పింది.

టీ-20 ఫ్రెండ్‌షిప్ కప్‌లో సత్తాచాటిన డీఎస్పీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో నిర్వహించిన 'టీ-20 ఫ్రెండ్‌షిప్ కప్' క్రికెట్ మ్యాచ్‌లో డీఎస్పీ సత్తా చాటారు. అంబర్‌పేట్‌లోని వాటర్‌వర్క్స్ గ్రౌండ్‌లో 'టీ-20ఫ్రెండ్‌షిప్ కప్' నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ సివిల్ సర్విస్(టీఎస్‌సీఎస్) వర్సెస్ విద్యుత్ సౌధా(వీఎస్‌ఆర్‌సీ) జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీఎస్-సీఎస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లను కోల్పోయి 151 పరుగులు చేసింది. ఓపెనర్‌గా దిగిన తెలంగాణ స్టేట్ సివిల్ సర్విస్ క్రికెట్ ప్లేయిర్ డీఎస్పీ సీ.వీ.వంశీమోహన్ రెడ్డి 59 బంతుల్లో 82 పరుగులు సాధించి సత్తా చాటారు. 11ఫోర్లతో రెచ్చిపోయారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విద్యుత్ సౌధా 18.5 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టపోయి 152 పరుగులు చేసి విజేతగా నిలిచింది. అయితే ఇరుజట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో వంశీ మోహన్ రెడ్డి చెలరేగి ఆడిన విధానం అందరిని ఆకట్టుకుంది.

ప్రొఫెసర్ పి.మాధవికి సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివ ర్సిటీ సైన్స్ కళాశాల జువాలజీ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొ. డా. పసుల మాధవిని సోమవారం అసోసియేట్ ప్రొఫెసర్ జె.వెంకటేశ్వర రావు, రీసెర్చ్ స్కాలర్ వెంకట్, వెల్పుకొండ రామకష్ణల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గతంలో నిజాం కళాశాలలో జంతుశాస్త్రం హెడ్ గా కళాశాల తొలి మహిళా కంట్రోలర్‌గా బాధ్యతలు నిర్వర్తించారని గుర్తు చేశారు. అదే విధంగా ప్రస్తుతం విద్యార్థులకు ఉపాధి బాటలు వేస్తూ వారి కలల సాకారానికి అధ్యాపకులు, ఉద్యోగుల సహాయ సహకారాలతో ముందుకు సాగుతూ. మునుముందు ఇలాగే ఉన్నత బాధ్యతలు చేపట్టి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెపల్లి సందీప్, బంటు సందీప్, వికాస్, శివారెడ్డి పాల్గొన్నారు.

యూనివర్సిటీల్లో నిధులు లేక కుంటుపడిన అభివృద్ధి

- పీహెచ్‌సీలల్లో కనీస సౌకర్యాలు కరువు
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
- టీపీఎస్‌వీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



నవతెలంగాణ-ఓయూ

విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించకపోవడంతో రాష్ట్రంలో యూనివర్సిటీల్లో నిధులు లేక అభివృద్ధి కుంటుపడిందని, అలాగే ఖాళీలు భర్తీ చేసే నాధుడు లేక బోధన కుంటుపడుతున్నదని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. 2023 -2024 బడ్జెట్‌లో విద్యారంగానికి 24 శాతం, వైద్య రంగానికి 12 శాతం నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం ఓయూలోని డా.బి.ఆర్.అంబేద్కర్ లైబ్రరీ ఎదుట తెలంగాణ పౌరస్పందన వేదిక (టీపీఎస్‌వీ) ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ అమెరికా లాంటి దేశాల్లో ఉచిత విద్యను అందిస్తున్నారని.. ఉచిత విద్యను అందిస్తే విజ్ఞాన భరితం గల సమాజం వస్తుందన్నారు. దాని ద్వారా దేశం పురోగతిని సాధిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీగా మార్చి ఫీజులు వసూల్ తప్ప వసతులు నిల్ అని.. నాణ్యత పరమైన విద్య కరువైందన్నారు. ఓయూకు 3 సంవత్సరాల పాటు రూ. 600 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా చేయాలని.. దాంతో విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. అలాగే పీహెచ్‌సీ, సీహెచ్‌సీలను అభివృద్ధి చేసి గాంధీ, ఉస్మానియా లాంటి ఆస్పత్రులలో భారం తగ్గించాలని కోరారు. అక్కడ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. విద్యార్థులకు బడ్జెట్‌లో ఉచిత వైద్య, విద్యా ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.రాధేశ్యాం, రాష్ట్ర సలహాదారు ఎంఏకే దత్, రాష్ట్ర కార్యదర్శి కె.లక్ష్మణ్ రావు, రాములు, మస్తాన్ రావు, నాగమణి, కావ్య పాల్గొన్నారు.



గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహాన్ని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి. ఆర్ ఏ వినోద్ కుమార్ తదితరులు పూల మాలవేసి నివాళులర్పించారు.
-సుల్తాన్‌బజార్



గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ ఎంపీ హనుమంత రావు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలినెని రాము మోహన్ రావు తదితరులు గాంధీకి నివాళ్లర్పించారు.

భ్రమరాంభ మల్లికార్జునస్వామి జాతరలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ లోని శ్రీభ్రమరాంభ మల్లికార్జున స్వామి జాతరలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి 50 మంది బీజేపీ నాయకులు

నవతెలంగాణ-దుండిగల్



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సమక్షంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్ పురి కాలనీకి చెందిన సుమారు 50 మంది బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్సీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, నాయకులు షౌకత్, గౌస్ పాషా, సంతోష్, కిరణ్, రవి, రాములు, దామోదర్, వెంకటేష్, శ్రీను, ఉపేందర్ రెడ్డి, రాము, శ్రీనివాస్ గౌడ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాంధీని కలిసిన కాలనీ నూతన కార్యవర్గం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని కమల ప్రసన్ననగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు, ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి, అభినదించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కమల ప్రసన్న నగర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాననీ, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయనీ, ఏ చిన్న సమస్య తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికీ ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యలపై స్పందిస్తూ, ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాననీ, మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తాననీ, కమల ప్రసన్న నగర్ కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాఘవులు, కమల ప్రసన్న నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు తిరుపతి, జనరల్ సెక్రెటరీ శ్రీశైలం, జాయింట్ సెక్రెటరీ బండప్ప, ట్రెజరర్ శివ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేష్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ నగర్‌లోని సమస్యల పరిశీలన

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మాగాంధీ నగర్ కాలనీలోని రోడ్లు, డ్రయినేజీ సమస్యలను బస్తీ ప్రజలు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కార్పొరేటర్ మహాత్మాగాంధీ నగర్‌లో సోమవారం పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ నగర్ లో అభివృద్ధి పనులన్నీ దాదాపు పూర్తయ్యాయనీ, పెండింగ్ లో ఉన్న డ్రయినేజీ, సీసీ రోడ్ల పనులను సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పూర్తయ్యే విధంగా కృషి చేస్తానని బస్తీవాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి, గుడ్ల శ్రీనివాస్, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, నాగభూషణం, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, రాములుగౌడ్, మౌలానా, ప్రదీప్ రెడ్డి, వాలి నాగేశ్వరరావు, పుట్టం దేవి, తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్ పల్లిలోని సంఘమిత్ర డిగ్రీ కాలేజ్ ఫ్రెషర్స్ డే కూకట్ పల్లి నైనా గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్ రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్తుపై ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలన్నారు. ఇంగ్లాండ్ 200 ఏండ్లు ప్రపంచంలో అగ్రగామిగా ఉంటే, అమెరికా 75 ఏండ్లు అగ్రగామిగా కొనసాగిందనీ, భారతదేశం సుమారు 1000 ఏండ్లు అగ్రగామిగా కొనసాగిందని తెలిపారు. ఉన్నత విద్య కోసం మంచి యూనివర్సిటీలలో విద్యార్థులు ఎన్నుకోవాలనీ, ఏ యూనివర్సిటీకి అయినా యూజీసీ రికగ్నిషన్ ఉండాలన్నారు. యుజీసీ గుర్తింపు లేని యూనివర్సిటీలు చాలా వచ్చాయనీ, అలాంటి విశ్వవిద్యాలయంలో చదివిన విద్యార్థులకు తమ భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందనీ, ఆ యూనివర్సిటీ డిగ్రీ ఇతర దేశాలు గుర్తించవనీ, ఈ విషయం గ్రహించాలని సూచించారు. చైర్మన్ డాక్టర్ కొరదాల నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ కావాలనీ, ఉన్నత పదవులకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ కెవి లావణ్య, డీన్ మౌనిక, డైరెక్టర్ హరికృష్ణ, ప్రిన్సిపాల్ మీరావలి, వైస్ ప్రిన్సిపాల్ నరేష్ లావన్య, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు వైద్య శిబిరంలో మెరుగైన సేవలు

నవతెలంగాణ-దుండిగల్



కంటి వెలుగు కార్యక్రమంలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడంలో వెనకడుగు వేసేదే లేదని చేయలేదని మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధి ఎన్టీఆర్ పార్క్‌లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక స్వతంత్ర కార్పొరేటర్ లక్ష్మి కుమారితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ ఏమైనా సదుపాయ లోపాలు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ లక్ష్మి సుబ్బారావు, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరి వెంగయ్య చౌదరీ, శ్రీనివాస్ యాదవ్, ఎన్ఎంబీ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ రాములు నాయక్, మెడికల్ ఆఫీసర్ అజీజ్, అధికారులు, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు, డాక్టర్లు మంజుల, కమల, చంద్రిక, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగిసిన ఇనార్బిట్ - దుర్గం చెరువు రన్

నవతెలంగాణ- హైదరాబాద్

మూడవ ఎడిషన్ ఇనార్బిట్ నుంచి దుర్గం చెరువు వరకు నిర్వహించిన రన్ (ఐడీసీఆర్) 2023 పవర్డ్ బై ఆల్ట్ లైఫ్ (షాపర్స్టాప్) విజయవంతంగా ముగిసింది. ఈ సంవత్సరం ఆరు వేల మందికి పైగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. తద్వారా గత సంవత్సరంతో పోలిస్తే 100శాతం వృద్ధి నమోదైంది. హాఫ్ మారథాన్ పోటీలో జేమ్స్ కిప్లేటింగ్ కోరిర్, హెత్ రామ్, రమావత్ రమేష్ చంద్రలు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. 10 కిలోమీటర్ల పరుగులో హుకమ్ హుకమ్, దీపక్ సుహాగ్, లక్ష్మీషా సీఎస్ లు వేగవంతమైన రన్నర్లుగా నిలిచారు. ఈ రన్ ఇనార్బిట్ మాల్ వద్ద ఆదివారం ఉదయం ప్రారంభమైంది. 21 కిలోమీటర్ల రన్ ను తెలంగాణా రాష్ట్ర ఆర్థిక, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీస్ కార్యదర్శి రోనాల్డ్ రోస్, కే. రహేజా కార్పొరేషన్ తెలంగాణా-ఏపీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రావణ్ గోనెలు ప్రారంభించారు. 10కే రన్‌ను తెలంగాణా ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖల ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శంకరయ్య, తెలంగాణా ఐటీ చీఫ్ రిలేషన్స్ ఆఫీసర్ అమర్ నాథ్ రెడ్డి, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ శ్రావణ్ కుమార్‌లు ప్రారంభిం చారు. ఈ రన్‌ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.స్టీఫెన్ రవీంద్ర, సైబరా బాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ కే.నారాయణ్ నాయక్, సైబరాబాద్ లా అండ్ ఆర్డర్ డీసీపీ శిల్పవల్లి, సైబరా బాద్ పోలీస్, ఎస్సీఎస్సీ సెక్రటరీ కృష్ణ యెదుల ప్రారంభించారు.

డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఫిబ్రవరి 1న వకాండా ఫరెవర్

నవతెలంగాణ- హైదరాబాద్

బ్లాక్ పాంథ ర్లో వకాండ తదుపరి అధ్యాయాన్ని అక్కున చేర్చు కోండి. డిస్నీ ప్లస్ హాట్గార్ ఫిబ్రవరి 1న వకాండా ఫరెవర్ ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు, మల యాళంలో అందుబాటులోకి వస్తోంది. నాయకుడు లేని దేశం, కొడుకు లేని కుటుంబం, క్లాసిక్ మార్వెల్ స్టోరీ టెల్లింగ్ ఎక్సలెన్స్, బ్లాక్ పాంథర్ వకాండ ఫరెవర్ అనే ఉల్లాసకరమైన కథను డిస్నీప్లస్ హాట్స్టార్లో ఫిబ్రవరి 1నుంచి మీ ముందుకు తీసుకువస్తోంది. ఇది ఇంగ్లీష్, హిందీ, మలయాళం, తమిళం, తెలుగు భాషల్లో ప్రసారం కానుంది. నామోర్ పాత్రలో అల్లు అర్జున్ నటించాలని ఎప్పుడైనా అనుకున్నారా? టాలీవుడ్ నటీ నటుల ప్రత్యేక ఆకర్షణ, భావ వ్యక్తీకరణ సంభాషణలు చిత్రానికి కొత్త కోణాన్ని తీసుకువస్తాయి. ఇందులో దృఢమైన, చక్కని అభినయం చేసే తారాగణం. లెటిషియా రైట్, లుపిటా న్యోంగో, ఏంజెలా బాసెట్, టెవిన్సన్ తదితరులున్నారు. బ్లాక్ పాంథర్: వకాండ ఫరెవర్ టాలీవుడ్ వెర్షన్ కావాలా? దీనికి సరిపోతారని తాము భావిస్తున్న తారాగణం, నటీనటులు కొంతమంది ఇక్కడ ఉన్నారు. క్వీన్ రమోండా (ఏంజెలా బాసెట్)గా రమ్య కృష్ణన్, షురి (లెటిషియా రైట్)గా రష్మిక మందన్న, ఒకోయ్ (దానై గురిరా)గా రెజీనా కసాండ్రా, నాకియా (లుపిటా న్యోంగో)గా సమంతా రూత్ ప్రభు, నామోర్ (టెనోచ్ హుర్టా)గా అల్లు అర్జున్, ఎం బాకు (విన్స్టన్ డ్యూక్)గా ఎన్టీఆర్ జూనియర్, రిరి (డొమినిక్ థోర్న్)గా నయనతార లు అయితే సరిపోతారని భావిస్తున్నారు.

మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని, సోమవారం బస్తీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉట్ల చంద్రారెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం రాజిరెడ్డి, అధ్యక్షుడు ధర్మారావు, ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, అనంత రాములు, కె.వి.రాజు, తాటి కిరణ్, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కనకా రెడ్డి సాంబశివుడు, నర్సిరెడ్డి, ప్రేమ్ కుమార్, ముత్యం వెంకట్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, శరత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అల్విన్ కాలనీలో..



మహాత్మా గాంధీ 74వ వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో గల మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి, గుడ్ల శ్రీనివాస్, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, రాములుగౌడ్, మౌలానా, ప్రదీప్‌రెడ్డి, నాగేశ్వర రావు, పుట్టం దేవి, కరుణాకర్, నాగభూషణం, కూర్మయ్య, ఇంతియాజ్, రవీందర్, దనుంజయ్, వెంకటేష్, సంపత్ పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట : గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం వచ్చినప్పుడే శాంతి సమాజం నెలకొంటుందని బాపూజీ హైస్కూల్ చైర్మన్ కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట పరిధి వెంకటేశ్వర నగర్‌లోని బాపూజీ హైస్కూల్లో గల గాంధీజీ విగ్రహానికి



విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద..

మహాత్మా గాంధీ గొప్ప మహనీయులు అని కుత్బుల్లాపూర్ మండల సీపీఐ కార్యదర్శి ఈ.ఉమామహేష్ అన్నారు. సోమవారం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్‌లో గల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు ప్రవీణ్ ఆకుబత్తిని, ఏఐటీయూసీ అధ్యక్షులు ఉజ్జిని హరినాథ్‌రావు, నాయ



కులు చర్లపల్లి రాములు, వంగాల శ్రీనివాస్, సీపీఐ గుట్ట శాఖ కార్యదర్శి సహదేవ్‌రెడ్డి, నాయకులు కొమురయ్య శివ పాల్గొన్నారు.

రంగారెడ్డి డివిజన్ పరిధిలో..

మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జల్దా రాఘవులు అన్నారు. సోమవారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి డివిజన్ పరిధి గాంధీనగర్ గాంధీ గ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖాజా మియా, చింతయ్య, అబ్దుల్ ఖాదర్, జల్ద లక్ష్మినాథ్, నరసింహులు,



పెద్ద తిమ్మయ్య, రాములు, వాజీద్, శ్రీనివాస్, సాయి గౌడ్, బిక్షపతి, తిమ్మయ్య విజయ్, పర్వతాలు, జగన్, దత్తు గౌడ్, శ్రీను, రాంచందర్, మురళి, రాందాస్, సందీప్, సాయి పాల్గొన్నారు.

బాలానగర్ : చింతల్ పరిధిలోని హెచ్ఎంటీ గ్రౌండ్స్‌లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బాపు స్మారక కార్యక్రమంలో భాగంగా ఇందిరాగాంధీ స్మారక మండల స్థాయి ఎన్ఎస్‌యుఐ స్కూల్ స్పోర్ట్స్ మీట్ -2023 ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథిగా హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కందాడి జ్యోత్స్న శివారెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, తెలంగాణ రాష్ట్ర స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ కుత్బుల్లాపూర్ కోశాధికారి కె.నర్సిరెడ్డి తదితర అతిథులు వివిధ స్కూల్ కరెస్పాండెంట్స్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్, రాష్ట్ర కార్యదర్శులు పథ్వీ రాజ్, రాకేష్ ముధిరాజ్ మరియు మేడ్చల్ జిల్లా కార్యదర్శులు సాయి కిరణ్, అనూప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం మేడ్చల్ మండల వ్యాప్తంగా ఆయనకు పలు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు నివాళులు అర్పించారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ వి.రాములు, కౌన్సిలర్లు దొడ్ల మల్లిఖార్జున్ ముదిరాజ్, బేరి బాలరాజు, అమరం హేమంత్ రెడ్డి గాంధీ



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అమరం మోహన్ రెడ్డి, మేనేజర్ కిరణ్, నర్సింహ రెడ్డి, రజిత, హరికృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంపీడీవో జె.పద్మావతి, ఎంపివో వినూత్నరెడ్డి, రాజబొల్లారం తాండ సర్పంచ్ మంగ్య నాయక్, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొని పుష్పాంజలి ఘటించారు.



ఇదేం పిచ్?

షాక్‌కు గురిచేసిన లక్నో పిచ్ ● హార్దిక్, గంభీర్, నీషమ్ విమర్శలు

పొట్టి ఫార్మాట్ అనగానే ఫోర్లు, సిక్సర్ల జాతర. ఆటగాళ్లతో పాటు అభిమానులు సైతం అదే అంచనా వేసి, ఆశించి మైదానంలోకి అడుగుపెడతారు. కానీ లక్నో పిచ్ అటు క్రికెటర్లకు, ఇటు అభిమానులకు ఊహించని షాకింగ్ అనుభవం మిగిల్చింది. స్పిన్ స్వర్గధామం ది ఏక్నా స్టేడియంలో 40 ఓవర్లలో ఒక్కటంటే ఒక్క సిక్సర్ కూడా నమోదు కాలేదు. లక్నో పిచ్‌పై హార్దిక్ పాండ్య, గౌతం గంభీర్, జేమ్స్ నీషమ్ విమర్శలు గుప్పించారు!.

నవతెలంగాణ క్రీడావిభాగం



రెండో టీ20 మ్యాచ్‌కు ముందు లక్నో పిచ్‌ను పరిశీలిస్తూ శాంట్నర్, సూర్యకుమార్, హార్దిక్ పాండ్య

షాక్‌కు గురి చేసింది

'ఈ పిచ్ షాకింగ్‌కు గురిచేసింది'.. భారత్, న్యూజిలాండ్ రెండో టీ20 మ్యాచ్‌కు వేదికైన 'ది ఎక్నా స్టేడియం' పిచ్‌పై టీమ్ ఇండియా కెప్టెన్ హార్దిక్ పాండ్య స్పందన ఇది. నిజాయితీగా చెబుతున్నా, ఈ పిచ్ ఎంతో షాక్‌కు గురిచేసింది. రెండు మ్యాచులు.. సవాల్‌తో కూడిన పిచ్‌లు ఎదురయ్యాయి. కఠినతర పిచ్‌లపై ఆడటాన్ని స్వాగతిస్తాను. కానీ, ఈ పిచ్‌లు టీ20 క్రికెట్ కోసం తయారు చేసినవి కావు. అది పక్కనపెడితే, భారత్ విజయం సాధించటంతో సంతోషంగా ఉన్నానని హార్దిక్ పాండ్య పేర్కొన్నాడు. రాంచి తొలి టీ20లో బ్యాట్‌కు, బంతికి సరసమైన పోటీ కనిపించింది. రాంచిలో సైతం బ్యాటింగ్‌కు కష్టసాధ్యమైన పిచ్‌నే సిద్ధం చేశారు. కానీ లక్నోలో ఇది ఎవరూ ఊహించలేదు. ఇక్కడ స్పిన్నర్లు రాజ్యమేలారు. మ్యాచ్‌లో 40 ఓవర్లలో ఏకంగా 30 ఓవర్లను స్పిన్నర్లు సంధించారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఒక్క సిక్సర్ కూడా నమోదు కాలేదు. ఇది మరో రికార్డు అని చెప్పాలి.

స్పిన్నర్ల కోసం వేట

భారత స్పిన్నర్లను కాచుకుని 99 పరుగులు చేసిన న్యూజిలాండ్.. హార్దిక్‌సేన 100 చేరుకోకుండా ఉండేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వాడుకుంది. కివీస్ కెప్టెన్, స్పిన్నర్ మిచెల్ శాంట్నర్ సహచరుల్లో స్పిన్నర్‌ను అన్వేషించాడు. పేసర్ లాకీ ఫెర్గుసన్‌ను సైతం స్పిన్ వేయగలవా? అని శాంట్నర్ అడుగటం పరిస్థితికి అద్దం పడుతుంది. వికెట్ కీపర్ గ్లెన్ ఫిలిప్స్ ఏకంగా పార్ట్ టైమ్ స్పిన్నర్ అవతారం ఎత్తాడు. నాలుగు ఓవర్లు విజయవంతంగా సంధించాడు. 'లక్ష్యాన్ని కాపాడుకునేందుకు మా ప్రయత్నం మంచిగా అనిపించింది. ఇంకో 10-15 పరుగులు అధికంగా చేసివుంటే, ఫలితంలో వ్యత్యాసం కనిపించేది. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య తెలివైన బ్యాటింగ్ ఇరు జట్ల నడుమ వ్యత్యాసంగా నిలిచింది. నేను జట్టులో ప్రతి చోట స్పిన్నర్‌ను వెతికే పనిలో పడ్డాను. ఆఫ్ స్పిన్ వేయగలవా అని లాకీ ఫెర్గుసన్‌ను సైతం అడిగాను. మ్యాచ్‌లో 12 ఓవర్లకు మించి స్పిన్ వేయటం అరుదు. ఈ ఇన్నింగ్స్‌లో 16-17 ఓవర్లు స్పిన్ వేశాం. ఇది కచ్చితంగా భిన్నమైన అనుభవమని' మిచెల్ శాంట్నర్ అన్నాడు.

ఇదీ ఓ అవమానమే!?

రెండు నాణ్యమైన జట్లు తలపడుతున్నాయి. చూసేందుకు విశేష సంఖ్యలో అభిమానులు వచ్చారు. క్రికెట్ మ్యాచ్‌తో వినోదం ఆశించారు. కానీ పిచ్ కారణంగా అది లభించలేదు. ఇదీ ఓ విధమైన అవమానమేనని న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ జేమ్స్ నీషమ్ అభిప్రాయపడ్డాడు. భారత మాజీ క్రికెటర్ గౌతం గంభీర్‌తో కలిసి స్టార్‌స్పోర్ట్స్‌లో నీషమ్ లక్నో పిచ్‌పై అభిప్రాయం పంచుకున్నాడు. ' పిచ్ నుంచి కివీస్ బ్యాటర్లు ఆశించినది అందుకున్నారని అనుకోను. గౌతం గంభీర్ చెప్పినట్టు.. ఇది నాసిరకం పిచ్. రెండు వైపులా ఎవరూ మంచి ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. రెండు జట్ల నుంచి నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. గణనీయ సంఖ్యలో మ్యాచ్‌ను చూసి వినోదించేందుకు అభిమానులు స్టేడియానికి వచ్చినప్పుడు ఇలా జరిగితే.. అది కాస్త అవమానంగానే భావించాలి. కానీ ఇది స్వల్ప స్కోర్ల థ్రిల్లర్‌గా మారటం కాస్త ఊరట కలిగించింది' అని జేమ్స్ నీషమ్ అన్నాడు.

అతడినే అడగాలి

లక్నో పిచ్‌పై ఎదురైన సవాళ్ల గురించి మాట్లాడిన భారత బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రె.. పిచ్ ఎందుకు అలా స్పందించిందనే అంశాన్ని క్యూరేటర్‌నే అడిగి తెలుసుకోవాలని అన్నాడు. ' తొలుత పిచ్‌ను చూడగానే ఏమాత్రం తడి లేకుండా కనిపించింది. పిచ్ నడుమ కాస్త పచ్చిక ఉండగా, వికెట్‌కు రెండు వైపులా ఏమాత్రం పచ్చిక లేదు. బంతి తిరుగుతూ, బ్యాటర్లకు సవాల్ విసురుతుందని భావించాం. పిచ్ మరీ అలా ఎలా స్పందించింది అనే విషయం తెలియాలంటే.. కచ్చితంగా పిచ్ క్యూరేటర్‌నే అడగాలి. ఈ పిచ్‌పై భారత్ 100 పరుగులు ఛేదించి గెలుపొందటం సంతోషం. కివీస్ 120-130 పరుగులు చేసివుంటే.. ఛేదనలో భారత్ మరింత కష్టాలు ఎదుర్కొనేది. భారత స్పిన్నర్లు కివీస్‌ను 99 పరుగులకు కట్టడి చేయటం మంచిదైంది' అని పరాస్ తెలిపాడు.

కొత్తదనం లోపిస్తే ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నం అవుతాయి. అలాగని, ఆ కొత్తదనం వెగటు పుట్టించేలా ఉండకూడదు. భారత్, కివీస్ టీ20 మ్యాచ్‌కు లక్నో పిచ్ ఆ కోవలోకే వస్తుంది. స్వల్ప స్కోర్ల థ్రిల్లర్లు అభిమానులను అలరిస్తాయి. భారీ స్కోర్లు చూసిన అభిమానులు.. బ్యాటర్లకు బౌలర్లు చుక్కలు చూపించడాన్ని సైతం ఆస్వాదిస్తారు. కానీ, లక్నో పిచ్‌లో బౌలర్లు మెరిసినా అది వినోదభరితంగా లేదు. టెస్టు మ్యాచ్ ఆఖరు రోజు చివరి సెషన్ తరహాలో సాగిన టీ20 ఇన్నింగ్స్ ఎవరు ఆస్వాదిస్తారు?!.

మురళీ విజయ్ వీడ్కోలు



చెన్నై : అంతర్జాతీయ క్రికెట్‌కు మురళీ విజయ్ వీడ్కోలు పలికాడు. భారత్ తరఫున 61 టెస్టులు, 17 వన్డేలు, 9 టీ20లు ఆడిన మురళీ విజయ్ ఇంటర్నేషనల్ కెరీర్‌ను ముగిస్తున్నట్టు సోమవారం ప్రకటించాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో (2008) నాగ్‌పూర్ టెస్టుకు గౌతం గంభీర్ స్థానంలో తుది జట్టులోకి వచ్చిన మురళీ విజయ్ అక్కడ్నుంచి కెరీర్‌ను మొదలుపెట్టాడు. చివరగా 2018 డిసెంబర్ పెర్త్ టెస్టులో భారత్ తరపున ఆడిన మురళీ విజయ్.. ఫస్ట్ క్లాస్ క్రికెట్ మ్యాచ్‌ను సైతం చివరగా 2019లో ఆడాడు. సంప్రదాయ టెస్టు ఓపెనర్‌గా మురళీ విజయ్ తనదైన ముద్ర వేశాడు. టెస్టుల్లో 12 శతకాలు, 15 అర్థ సెంచరీలు సహా 3982 పరుగులు చేశాడు. వన్డేల్లో 339 పరుగులు, టీ20ల్లో 169 పరుగులు సాధించాడు. దృష్టి సారించనున్నాడు.

ఐదేండ్లలో రూ.12.5 కోట్లు

ఖేలో ఇండియా స్పాన్సర్‌గా స్పోర్ట్స్ ఫర్ ఆల్ పెట్టుబడి

న్యూఢిల్లీ : క్షేత్రస్థాయిలో క్రీడాభివృద్ధికి పని చేస్తున్న స్పోర్ట్స్ ఫర్ ఆల్ సంస్థ రానున్న ఐదేండ్లలో రూ.12.5 కోట్లు క్రీడాభివృద్ధికి ఖర్చు చేయనుంది. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ భాగస్వామిగా ఒప్పందం కుదుర్చుకున్న స్పోర్ట్స్ ఫర్ ఆల్ అందులో భాగంగా ఈ నిధులను వెచ్చించనుంది. ఈ మేరకు భారత క్రీడాప్రాధికార సంస్థ (సాయ్), స్పోర్ట్స్ ఫర్ ఆల్ వ్యవస్థాపకులు రిషికేశ్ జోషి ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. గ్రామీణ ప్రాంత యువతలో ప్రతిభాన్వేషణతో ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాల సాధన లక్ష్యం దిశగా స్పోర్ట్స్ ఫర్ ఆల్ పని చేస్తుంది. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లక్ష్యం సైతం అదే కావటంతో వచ్చే ఐదేండ్లు ఉమ్మడిగా పని చేసేందుకు నిర్ణయం తీసుకున్నాయి.

జూన్‌లో హ్యాండ్‌బాల్ ప్రీమియర్ లీగ్


కామన్‌వెల్త్ ప్రతినిధులకు జగన్‌మోహన్ రావు ఆహ్వానం



స్టాక్‌హోమ్ (స్వీడన్) : ప్రపంచ హ్యాండ్‌బాల్ చాంపియన్ షిప్‌కు ఆతిథ్యమిస్తున్న స్వీడన్ రాజధాని స్టాక్ హోమ్‌లో కామన్‌వెల్త్ హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ (సీహెచ్ ఎఫ్) సదస్సు జరిగింది. ఈ సద స్సుకు హాజరైన జాతీయ హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు భారత్‌లో హ్యాండ్‌బాల్ అభివృద్ధిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ఏడాది జూన్‌లో స్వదేశీ, విదేశీ ఆటగాళ్ల మేళవింపుతో హ్యాండ్‌బాల్ ప్రీమియర్ లీగ్ నిర్వహణకు రంగం సిద్ధమైనట్టు సదస్సులో జగన్‌మోహన్ రావు తెలిపారు. 8 జట్లతో తొలిసారి నిర్వహిస్తున్న హ్యాండ్‌బాల్ ప్రీమియర్ లీగ్‌కు ప్రపంచ, ఆసియా సహా కామన్‌వెల్త్ ప్రతినిధులను జగన్‌మోహన్ రావు ఆహ్వానించారు. ఈ సదస్సులో జాతీయ హ్యాండ్‌బాల్ సంఘం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనందీశ్వర్ పాండే కూడా పాల్గొన్నారు.

హాకీ కోచ్ రాజీనామా

ప్రపంచకప్ వైఫల్యానికి నైతిక బాధ్యత



న్యూఢిల్లీ : భారత హాకీ సీనియర్ మెన్స్ జట్టు చీఫ్ కోచ్ పదవికి గ్రాహమ్ రీడ్ రాజీనామా చేశారు. ఒడిశా వేదికగా ఎఫ్ఐహెచ్ మెన్స్ హాకీ ప్రపంచకప్ ముగిసిన ఓ రోజు వ్యవధిలోనే గ్రాహమ్ రీడ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పతకంపై కన్నేసి బరిలోకి దిగిన ఆతిథ్య జట్టు అత్యంత నిరాశజనక ప్రదర్శన చేసింది. ప్రపంచకప్‌లో తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకుంది. హాకీ ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ చీఫ్ కోచ్ గ్రాహమ్ రీడ్ (ఆస్ట్రేలియా), అనలిటికల్ కోచ్ గ్రెగ్ క్లార్క్, సైంటిఫిక్ అడ్వైజర్ మిచెల్ పెంబర్టన్ అధికారికంగా రాజీనామా పత్రాలను హాకీ ఇండియా అధ్యక్షుడు దిలిప్ టర్కీకి అందించారు. ఫిబ్రవరి 12 నుంచి బెంగళూర్‌లో జాతీయ శిక్షణ శిబిరం నేపథ్యంలో ముగ్గురు విదేశీ కోచ్‌లు నోటీసు పీరియడ్‌తో జట్టుతో పని చేయనున్నారు.



మెల్‌బోర్న్ మొనగాడు


ఇటీవల కాలంలో బాధ, నిరుత్సాహమే ప్రేరణగా విజయాలు సాధించిన ఆటగాడిగా నొవాక్ జకోవిచ్ (సెర్బియా) మినహా మరొకరు లేరు. సరిగ్గా ఏడాది క్రితం, ఆస్ట్రేలియాలో నొవాక్ జకోవిచ్‌కు దారుణ భంగపాటు ఎదురైంది. మూడుసార్లు డిఫెండింగ్ చాంపియన్‌గా మెల్‌బోర్న్‌లో అడుగుపెట్టిన జకోవిచ్‌ను ఆసీస్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కోవిడ్-19 వ్యాక్సిన్ తీసుకోలేదనే కారణంతో ప్రపంచ స్టార్ స్పోర్ట్స్‌మన్‌ను క్వారంటైన్ కేంద్రంలో ఉంచారు. రాకెట్ పట్టకుండానే నిరుడు ఆస్ట్రేలియాను విడిచివెళ్లిన నొవాక్ జకోవిచ్.. గత చేదు జ్ఞాపకాలు చెరిగిపోయేలా ఆదివారం అదరగొట్టే ప్రదర్శన చేశాడు. మెన్స్ సింగిల్స్ ఫైనల్లో గ్రీసు కుర్రాడు స్టెఫానోస్ సిట్సిపాస్‌ను వరుస సెట్లలో ఓడించాడు. రికార్డు స్థాయిలో ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను పదోసారి ముద్దాడాడు. ఓపెన్ శకంలో నొవాక్ జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిళ్ల ఘనత ఓ రికార్డు.

2022లో జకోవిచ్‌ను రెండు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆడనివ్వలేదు. నాలుగు ఏటీపీ మాస్టర్స్ టోర్నీల్లో బరిలోకి దిగనివ్వలేదు. వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ విజయం సాధించినా, ఏటీపీ ర్యాంకింగ్స్‌లో ఆ పాయింట్లను జత చేయలేదు. అయినా, 2022 ఏడాదిని జకోవిచ్ ఏటీపీ ర్యాంకింగ్స్‌లో టాప్-5లో నిలిచాడు. తొలుత ఆడిలైడ్‌లో, ఆ తర్వాత మెల్‌బోర్న్‌లో ఎదురులేని విజయాలు నమోదు చేసిన సెర్బియా యోధుడు ప్రపంచ నం.1 ర్యాంక్ తిరిగి సొంతం చేసుకున్నాడు. 36 ఏండ్ల జకోవిచ్ వయసుకు సరికొత్త నిర్వచనం ఇస్తున్నాడు. టెన్నిస్ కోర్టులో పాతికేళ్ల కుర్రాళ్లతో పోటీపడుతూ ఫిట్‌నెస్ పరంగా సైతం ఓటమికి గురి చేస్తున్నాడు. అటు ఆట పరంగా, ఇటు ఫిట్‌నెస్ పరంగా నొవాక్ జకోవిచ్ సరికొత్త ప్రమాణాలను నెలకొల్పాడు.

టెన్నిస్ ఓపెన్ శకంలో ఆల్‌టైమ్ గ్రేట్ ఎవరనే చర్చ నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ చర్చ తెరపైకి వచ్చిన ప్రతిసారి ఒక కొత్త అంశం జతకూడుతుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌ను రికార్డు స్థాయిలో 10వ సారి సొంతం చేసుకున్న జకోవిచ్.. గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల సంఖ్యను 22కు పెంచాడు. స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్‌తో సమవుజ్జీగా నిలిచాడు. స్విస్ యోధుడు రోజర్ ఫెదరర్ వీడ్కోలుతో టైటిళ్ల పరంగా అతడు రేసును ముగించాడు. కానీ గాయాలతో కెరీర్‌కు దూరమయ్యే ప్రమాదంలో పడినా.. ఊహకందని రీతిలో కండ్లుచెదిరే ఫిట్‌నెస్‌తో దూసుకొచ్చారు రఫెల్ నాదల్, జకోవిచ్. ఈ ఏడాది తొలి గ్రాండ్‌స్లామ్ విజయంతో జకోవిచ్ టైటిళ్ల పరంగా నాదల్ సరసన నిలిచాడు. ఫ్రెంచ్, వింబుల్డన్, యుఎస్ ఓపెన్ ముగిసేలోపు గ్రాండ్‌స్లామ్ రేసులో విజేత ఎవరనే సంగతి తేలిపోనుంది. పారిస్‌లో మట్టికోర్టును స్పెయిన్ బుల్‌కు వదిలేసినా.. వింబుల్డన్, యుఎస్ ఓపెన్‌లో జకోవిచ్ దూకుడు ముందు నిలిచేదెవరు?!

- నవతెలంగాణ క్రీడావిభాగం

పవర్‌స్టార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ సినిమా



డి.వి.వి.దానయ్య, పవన్‌కళ్యాన్, సుజీత్

పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజీత్ కాంబినేషన్‌లో ఓ భారీ యాక్షన్ డ్రామా చిత్రాన్ని నిర్మాత డీవీవీ దానయ్య నిర్మిస్తున్నట్టు ఇటీవల ప్రకటించిన సంగతి విదితమే.

2022లో విడుదలై ప్రపంచ వ్యాప్తంగా ప్రజాదరణ పొంది, ప్రతిష్టాత్మక ఆస్కార్స్‌కి సైతం నామినేట్ అయిన 'ఆర్ఆర్ఆర్' వంటి సంచలన విజయం తర్వాత డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ఆయన నిర్మిస్తున్న చిత్రమిది.

ఈ ప్రతిష్టాత్మక చిత్ర పూజా కార్యక్రమం అన్నపూర్ణ స్టూడియోస్‌లో సోమవారం ఘనంగా జరిగింది.

ఈచిత్ర ముహూర్తపు షాట్‌కి అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, సురేష్ బాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అల్లు అరవింద్, దిల్ రాజు చేతుల మీదుగా చిత్ర దర్శక,నిర్మాతలకు స్క్రిప్ట్ అందజేశారు. "రన్ రాజా రన్', 'సాహో' చిత్రాలతో ప్రతిభగల దర్శకుడిగా సుజీత్ పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్‌తో కలిసి పవర్ ఫుల్ యాక్షన్ డ్రామాను అందించడానికి సిద్ధమవుతున్నారు. భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని పవన్ కళ్యాణ్ ఇమేజ్‌కి సరిగ్గా సరిపోయే కథతో యాక్షన్ డ్రామాగా సుజీత్ రెడీ చేశారు. థమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం, అద్భుతమైన ఇతర సాంకేతిక వర్గం ప్రతిభ తోడై అటు యాక్షన్ ప్రియులకు, ఇటు పవన్ కళ్యాణ్ అభిమానులకు పండుగలా ఈ సినిమా ఉంటుందని నిర్మాత డీవీవీ దానయ్య తెలిపారు.

చిత్రానికి సంబంధించిన ఇతర తారాగణం, సాంకేతిక వర్గం వివరాలను చిత్ర బృందం త్వరలోనే తెలియజేయనుంది. ఈ చిత్రానికి నిర్మాత: డీవీవీ దానయ్య, దర్శకత్వం: సుజీత్, సంగీతం: ఎస్.తమన్, సినిమాటోగ్రాఫర్: రవి కె చంద్రన్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్.

ఘనంగా రెబెల్స్ ఆఫ్ తుపాకుల గూడెం ప్రీ రిలీజ్



'రెబెల్స్ ఆఫ్ తుపాకుల గూడెం' చిత్ర బృందం

ప్రవీణ్ కండెలా, శ్రీకాంత్ రాథోడ్, జయెత్రి మకానా, శివరామ్ రెడ్డి ఇలా నలభై మంది కొత్త నటీనటులతో రాబోతున్న చిత్రం 'రెబెల్స్ ఆఫ్ తుపాకులగూడెం'.

వారధి క్రియేషన్స్ ప్రై.లి. బ్యానర్ పై జైదీప్ విష్ణు దర్శకత్వం వహిస్తుండగా, సంతోష్ మురారికర్ కథ అందించడమే కాకుండా కో డైరెక్టర్‌గానూ పని చేశారు. ఈ చిత్రం ఫిబ్రవరి 3న రాబోతోంది.

ఈ నేపథ్యంలో ఆదివారం చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జైదీప్ విష్ణు మాట్లాడుతూ, 'ఈ సినిమా జనాలకు నచ్చుతుందని, వారికి రీచ్ అవుతుందని అనుకుంటున్నాను. మా ఊరోడు సినిమా తీస్తున్నాడని, మాకు ఊరు ఊరంతా సాయం చేసింది. తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ కూడా మాకు ఎంతో సహకారం అందించింది. కాసర్ల శ్యామ్ లేకపోతే మాకు మణిశర్మ దొరికేవారు కాదు' అని తెలిపారు. 'ఈ సినిమా అంతా అయిపోయిన తరువాత నాకు ఒక విషయం అర్థమైంది. దర్శకుడు కనిపించినంత సాఫ్ట్ ఏం కాదు. మేం అంతా కలిసి కొత్తగా ట్రై చేశాం. ఆడియెన్స్ సినిమాను చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను' అని సంగీత దర్శకుడు మణిశర్మ అన్నారు.

ప్రవీణ్ కండేలా మాట్లాడుతూ, 'ఈ చిత్రంలో రాజన్న పాత్రను పోషించాను. మేం ఇంతకు ముందు 'చోర్ బజార్' అనే షార్ట్ ఫిల్మ్ చేశాం. ఆ తరువాత ఇండిపెండెంట్ సినిమా చేద్దాం అనుకున్నాం. అది చివరకు పెద్ద సినిమాగా మారింది. విలన్‌గా చేశానా? లీడ్‌గా చేశానా? అన్నది సినిమా చూశాకే అర్థం అవుతుంది' అని తెలిపారు. 'నాకు అవకాశం ఇచ్చిన దర్శకుడికి థ్యాంక్స్. ఈ సినిమాను పూర్తిగా అటవీ ప్రాంతంలో షూట్ చేశాం' అని శ్రీకాంత్ రాథోడ్ అన్నారు.

కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ, 'అనుకున్నది చేసే వరకు పట్టుబట్టే ఈ టీం.. తమను తాము చూసుకునే 'రెబెల్స్ ఆఫ్ తుపాకులగూడెం' అని టైటిల్‌ను పెట్టుకున్నట్టున్నారు. మణిశర్మ సినిమాను ఒప్పుకోవడంతో వీరి మొదటి కల నెరవేరినట్టు అయింది. ఇందులో మూడు పాటలు రాశాను. ఈ సినిమాను పెద్ద హిట్ చేస్తారని కోరుకుంటున్నాను' అని చెప్పారు.

నవచిత్రం

మరో బ్లాక్‌బస్టర్ కోసం..



విజయ్, లోకేష్ కనగరాజ్

విజయ్, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో రూపొందిన 'మాస్టర్' ఎంత పెద్ద సక్సెస్ సాధించిందో వేరే చెప్పక్కర్లేదు. తాజాగా ఈ కాంబినేషన్ మరో బ్లాక్‌బస్టర్ కోసం రెడీ అవుతోంది. పైగా ఇది విజయ్ నటించబోయే 75వ సినిమా కావడం విశేషం. ఈ సినిమా గురించి మేకర్స్ సోమవారం అధికారికంగా ప్రకటించారు.

'7 స్క్రీన్ స్టూడియో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ మీకు అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. 'మాస్టర్, వారిసు' బ్లాక్‌బస్టర్ విజయాల్ని అందుకున్న తర్వాత 3వసారి విజయ్ సర్‌తో కలిసి పని చేయడం మాకు సంతోషంగా, గర్వంగా ఉంది. 'దళపతి 67' అనే వర్కింగ్ టైటిల్ పెట్టిన ఈ ప్రాజెక్ట్‌కి 'మాస్టర్' క్రాఫ్ట్‌మ్యాన్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ ఎస్ లలిత్ కుమార్ నిర్మించగా, జగదీష్ పళనిసామి సహ నిర్మాత. ఈనెల 2న ప్రారంభమైన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 'మాస్టర్'తో మాసీవ్ సక్సెస్ అందుకున్న దళపతి విజయ్, లోకేష్ కనగరాజ్ కలయికలో వస్తున్న రెండో ప్రాజెక్ట్ ఇది. 'కత్తి, మాస్టర్, బీస్ట్' చిత్రాలతో చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌లను అందించిన రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్.. ఈ సినిమా కోసం 4వసారి విజయ్‌తో కలసి పని చేస్తున్నారు' అని మేకర్స్ తెలిపారు.

ఈ చిత్రానికి డిఓపి - మనోజ్ పరమహంస, యాక్షన్ - అన్బరివ్, ఎడిటింగ్ - ఫిలోమిన్ రాజ్, ఆర్ట్ - ఎన్. సతీస్ కుమార్, కొరియోగ్రఫీ - దినేష్, డైలాగ్ రైటర్స్ - లోకేష్ కనగరాజ్, రత్న కుమార్, దీరజ్ వైది, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - రాంకుమార్ బాలసుబ్రమణియన్.

టీజర్ జస్ట్ శాంపిల్ మాత్రమే : నాని



నాని

యూనివర్సల్ అప్పీల్‌తో రూపొందిన నాని నయా చిత్రం 'దసరా'. ఈ చిత్ర టీజర్‌ను దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి లాంచ్ చేశారు.

చెడుపై మంచి సాధించిన విజయాన్ని చూపించే సినిమా 'దసరా'. టీజర్‌ను బట్టి చూస్తే కంటెంట్ ఒరిజినల్, దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చెప్పకనే చెబుతోంది.

టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నాని మాట్లాడుతూ,"దసరా' నాకు చాలా స్పెషల్ మూవీ. మార్చి 30న అందరూ ఈ సినిమా గురించి మాట్లాడుకుంటారు. తెలుగు సినిమా గురించి నా కాంట్రిబ్యూషన్ ఏమిటని చాలా సార్లు ఆలోచించేవాడిని. చాలా గర్వంగా ఒక మాట చెబుతున్నాను. తెలుగు, ఇండియన్ సినిమాకి ఈ ఏడాది నా తరపున నుండి బిగ్గెస్ట్ ట్రిబ్యూషన్. శ్రీకాంత్ ఓదెల అది ఎందుకో, ఎలాంటి సినిమా తీశాడో మార్చి 30న తెలుస్తుంది. టీజర్ జస్ట్ శాంపిల్ మాత్రమే. సినిమా అదిరిపోతుంది.. నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. గత ఏడాది తెలుగు నుంచి ఆర్ఆర్ఆర్, కన్నడ నుండి కేజీఎఫ్ వచ్చింది. చాలా నమ్మకంగా, గర్వంగా చెబుతున్నా ఈ ఏడాది 'దసరా' వస్తోంది' అని తెలిపారు. 'ఈ సినిమా ఒక పెద్ద పండగలా ఉంటుంది. నాని నుంచి ఇలాంటి సినిమాని గతంలో ఎప్పుడూ చూసి ఉండరు. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ చిత్రాన్ని మార్చి 30న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేస్తున్నాం' అని నిర్మాత శ్రీకాంత్ చెప్పారు. 'ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నందుకు ఆనందంగా ఉంది' అని దర్శకుడు శ్రీకాంత్ ఓదెల అన్నారు.

ఆద్యంతం ఉత్కంఠభరితం



హన్సిక

వరల్డ్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే తొలి ప్రయత్నంగా సింగిల్ షాట్‌లో సింగిల్ క్యారెక్టర్‌తో హన్సిక ప్రధాన, ఒకే పాత్ర పోషించిన చిత్రం '105 మినిట్స్'. రాజు దుస్సా రచన, దర్శకత్వంలో ఎడ్జ్ ఆఫ్ ద సీట్ థ్రిల్లర్‌గా రుద్రాన్ష్ సెల్యూలాయిడ్స్ పతాకం పై బొమ్మక్ శివ నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫస్ట్ కాపీ రెడీ అయిన ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకి రానుంది. అతి త్వరలో ట్రైలర్ విడుదల కానుంది.

'1.45 నిమిషాల పాటు ఉత్కంఠతరేపే కథను సింగిల్ షాట్‌లో అంతే ఎంగేజింగ్‌గా తెరకెక్కించడం సాహసమే. హాలీవుడ్‌లో సింగిల్ షాట్ టెక్నిక్‌లో తెరకెక్కిన 'బర్డ్ మన్, 1917' చిత్రాల తరహాలో ఈ చిత్రం రూపొందించబడింది. రీల్ టైం, రియల్ టైం ఒకేలా ఉండి మనం ఆ సన్నివేశంలో ప్రత్యక్షంగా ఉన్నట్లు అనుభూతి చెందుతాం. డైలాగులు కూడా చాలా తక్కువగా, పరిమితమై గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తోనే సినిమా జరుగుతుంది. ఇది డైరెక్టర్ విజన్‌కు, డిఓపి ప్రతిభకు తార్కాణం. ఈ చిత్రానికి స్టంట్ మాస్టర్ : మల్లి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, స్క్రిప్ట్ చీఫ్ అసోసియేట్ : రూప కిరణ్ గంజి, ఎడిటర్ : శ్యామ్ వడవల్లి, ప్రొడక్షన్ డిజైనర్ : బ్రహ్మ కడలి, డి ఓ పి : కిషోర్ బోయిదాపు, మ్యూజిక్ : సామ్ సి ఎస్, కో ప్రొడ్యూసర్ : బొమ్మక్ యషిత.

పైరసీ నేపథ్యంలో మాయగాడు



నవీన్ చంద్ర, గాయత్రీ సురేష్

నవీన్ చంద్ర, గాయత్రీ సురేష్, పూజా జవేరి హీరో, హీరోయిన్స్‌గా, 'అడ్డా' ఫేమ్ జీ.ఎస్.కార్తీక్ రెడ్డి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'మాయగాడు'. స్వాతి పిక్చర్స్ బ్యానర్‌పై భార్గవ్ మన్నె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం రిలీజ్ చేసింది. పైరసీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న లవ్ స్టోరీ ఇది.

ఈ సినిమాలో హీరో కొత్త సినిమాలను పైరసీ చేస్తుంటాడు. పైరసీ వల్ల సినీ పరిశ్రమకు ఏర్పడే నష్టాలను ఈ సినిమాలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను త్వరలో రిలీజ్ చేయనున్నారు.

"వీరసింహారెడ్డి' సినిమాలో కీలక పాత్రను పోషించి మంచి హిట్ అందుకున్న నవీన్ చంద్ర 'అందాల రాక్షసి'తో సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత 'నేను లోకల్, దేవదాస్, అరవింద సమేత' మూవీస్‌లో ఆయన చేసిన ఇంపార్టెంట్ రోల్స్‌తో ఆడియన్స్‌ని ఆకట్టుకున్నాడు. అలాగే 'నేను లేని నా ప్రేమకథ, జమ్నా ప్యార్, కళా విప్లవం, ప్రణయం' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ గాయత్రీ సురేష్. వీరిద్దరి కెమిస్ట్రీ ఈ సినిమాలో అందర్నీ మెస్మరైజ్ చేస్తుంది. అలాగే వీరిద్దరి పాత్రలు చాలా వైవిధ్యంగా ఉంటాయి. అన్ని వర్గాల ప్రేక్షకులకు కావాల్సిన అంశాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ చిత్ర టీజర్‌కి విశేష స్పందన రావడంతో, సినిమాపై అంచనాలు పెరిగాయి అని మేకర్స్ తెలిపారు.

అభిమన్యు సింగ్, కబీర్ సింగ్, జయప్రకాష్ రెడ్డి, సారిక రామచంద్రరావు నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు - జీఎస్ కార్తీక్ రెడ్డి, సంగీతం - అనూప్ రూబెన్స్, ఎడిటర్ - జునైద్ సిద్ధికీ, కెమెరా - వెంకట్ గంగాధరీ, ఫైట్స్ : రియల్ సతీష్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

డబుల్ రోడ్డు వేసే వరకు పోరాడుతాం

ప్రజల సౌకర్యార్థం బీటి రోడ్డు వేయాల్సిందే..

- చివరి బడ్జెట్లోనైనా నిధులు కేటాయించాలి: సీపీఐ(ఎం) నేతలు జూలకంటి, ముదిరెడ్డి డిమాండ్
- పాములపాడు నుంచి మాడుగులపల్లి వరకు పాదయాత్ర





నవతెలంగాణ-మిర్యాలగూడ

పాములపాడు నుంచి మాడుగులపల్లి వరకు డబుల్ బీటీ రోడ్డు వేసే వరకు పోరాడుతామని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. బీటీ రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామం నుంచి పాదయాత్రను వారు ప్రారంభించారు. అక్కడి నుంచి పాదయాత్ర పోరెడ్డిగూడెం, చిరుమర్తి, అగామోత్కూర్, గుర్రపుగూడెం శివారు, ఇందుగుల, మడుగులపల్లి వరకు 18 కిలోమీటర్ల వరకు సాగింది. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు ఎదురెళ్లి పాదయాత్ర నాయకులకు తిలకం దిద్ది స్వాగతం పలికారు. 'ఇన్నాండ్లు మా సమస్యలు ఎవరూ పట్టించుకోలేదు.. మీరు మా సమస్యపై పాదయాత్ర చేయడం సంతోషకరం' అని ఆయా గ్రామాల ప్రజలు పాదయాత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపి పాదయాత్రలో నడిచారు. సాయంత్రం వరకు పాదయాత్ర మాడుగులపల్లికి చేరుకుంది. డప్పు వాయిద్యాల నడుమ ప్రజల మద్దతుతో పాదయాత్ర ఉత్సాహభరితంగా సాగింది. చిరుమర్తి గ్రామంలో సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం పాదయాత్ర బృందానికి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. గ్రామ శివారు వరకు ఆయన పాదయాత్రతో నడిచి మద్దతు తెలిపారు. ఇందుగుల గ్రామస్తులు పెద్దఎత్తున పాదయాత్రలో కలిసి నడిచారు.

ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మాడుగులపల్లి నుంచి పాములపాడు వరకు 18 కిలోమీటర్లు, అదనంగా మరో నాలుగు కిలోమీటర్లు భీమారం వరకు డబుల్ బీటీ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. వామపక్ష నాయకులు ప్రాతినిధ్యమున్న సమయంలో సింగిల్ రోడ్డు వేశారని, ఇప్పటివరకు డబుల్ రోడ్డుకు నోచుకోలేదన్నారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ, నకిరేకల్ నియోజకవర్గాలకు ఈ రోడ్డు ప్రధానమైందని చెప్పారు. డబుల్ రోడ్డు వేయడం వల్ల పది నుంచి 12 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. ప్రస్తుతం బస్సులు, లారీలు, ఆటోలు ఇతర వాహనాలు పెద్దఎత్తున రాకపోకలు సాగిస్తున్నాయని, దీనివల్ల రద్దీ పెరిగి రోడ్డు సరిపోవడం లేదన్నారు. ఎదురెదురుగా రెండు వాహనాలు వస్తే ఆగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. రోడ్డు చిన్నగా ఉండటం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు.

దానికితోడు రోడ్డు అంతా గుంతలమయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ రోడ్డు కోసం అనేకసార్లు ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి వివరించామని, అయినా స్పందించకపోవడంతోనే పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు. తమది ఉద్యమాల పార్టీ అని, ప్రజాసమస్యల ఎజెండాగా ఉద్యమాలు చేస్తామని, ఓట్లు సీట్లు లెక్క కావని స్పష్టం చేశారు.

ప్రజల పక్షాన పోరాడేందుకు తమ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఇది ఎన్నికల సంవత్సరమని, రాష్ట్ర ప్రభుత్వం చివరిగా ప్రవేశపెట్టే బడ్జెట్లో ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దీనికోసం మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. డబుల్ రోడ్డు వేసే వరకు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, చౌగాని సీతారాములు, వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రొంది శ్రీనివాస్, సహాయ కార్యదర్శి శ్రీకర్, నాయకులు అశోక్‌రెడ్డి, పాల్వాయి రామిరెడ్డి, తంగేళ్ల నాగమణి, రేమిడల బిక్షం, బొంగర్ల వెంకటయ్య, ఇందిరా, మంగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సబ్జెక్టుపైనా అవగాహన ఉండాలి

ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీ ఫ్యాకల్టీ

- పోటీ పరీక్షలపై టీఏవీఎస్ ఆధ్వర్యంలో సదస్సు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు, యువకులు ఆయా పరీక్షలకు సంబంధించి ప్రతి సబ్జెక్టుపైనా అవగాహన కలిగి ఉండాలని ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీ ఫ్యాకల్టీ జనార్ధన్ దండు, ప్రభాకర్ చౌటి అన్నారు. సోమవారం తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం (టీఏవీఎస్) ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని జడ్పీ సమావేశ మందిరం, ఉట్నూర్ పీఎంఆర్‌సీలో యూపీఎస్‌సీ, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వివిధ కళాశాలల విద్యార్థులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన్ దండు, ప్రభాకర్ చౌటి అవగాహన కల్పించారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధానం.. స్టడీ మెటీరియల్, ప్రణాళిక తదితర వాటి గురించి క్లుప్తంగా వివరించారు. పోటీ పరీక్షల్లో ప్రతి సబ్జెక్టుపైనా అవగాహన పెంచుకొని రివిజన్ చేస్తూ చదవాలని సూచించారు. భయపడకుండా ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీ పరిపాలన అధికారి కోట సతీష్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రమేష్, టీఏవీఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్, జిల్లా కార్యదర్శి బైరి సోమేశ్, ఉట్నూర్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేస్రం రాజు, జిల్లా అధ్యక్షులు తుమ్రం ఈశ్వర్, నాయకులు తనూష్, ఉయిక విష్ణు, కుంరం దీపక్, కొట్నాక్ సక్కు పాల్గొన్నారు.

వేధిస్తున్న టీచర్ మాకొద్దు

- ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల రాస్తారోకో
- ఐటీడీఏకు ఉపాధ్యాయురాలు సరెండర్



నవతెలంగాణ -వెంకటాపురం

తమను మానసికంగా వేధింపులకు గురిచేస్తూ తమ తల్లిదండ్రులకు తప్పుడు సందేశాలు పంపిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న ఉపాధ్యాయురాలు తమకు వద్దని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా వెంకటాపురం మండలం చిరుతపల్లి-2 బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సోమవారం పేరూరు-వెంకటాపురం ప్రధాన రహదారిపై బైటాయించి ఆందోళన చేపట్టారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలను సెల్‌ఫోన్‌లో అసభ్యకరంగా చిత్రీకరిస్తూ.. తమ తల్లిదండ్రులకు తప్పుడు సమాచారం అందిస్తూ మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ఉపాధ్యాయురాలు రాజేశ్వరి వద్దని, డిప్యూటేషన్‌పై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు నాగరాజును తిరిగి నియమించాలని డిమాండ్ చేశారు. రెండు గంటలకు పైగా విద్యార్థులు ఆందోళన చేపట్టడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న బర్లగూడెం సర్పంచ్ కొర్సా నర్సింహమూర్తి, పోలీసులు విద్యార్థులకు నచ్చచెప్పేందుకు ప్రయత్నించారు. ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీనివ్వడంతో ఆందోళన విరమించారు. కాగా ఘటనపై ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయురాలిపై వెంటనే విచారణ చేపట్టాలని డిప్యూటీ డీఈఓ సారయ్య, ఏటీడీఓ దేశీరాం, ఏసీ ఎంఓ రవిందర్‌ను ఆదేశించారు. ఈమేరకు చిరుతపల్లి-2 ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో సంఘటనపై విచారణ జరిపారు. ఉపాధ్యాయురాలు రాజేశ్వరిని ఐటీడీఏకు సరెండర్ చేస్తున్నట్టు తెలిపారు. డిప్యూటేషన్‌పై వెళ్లిన నాగరాజును నియమించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడుతామని అధికారులు హామీ ఇచ్చారు.

పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సహకారం

- తక్కువ సమయంలో దేశంలోనే పెద్ద ప్రాజెక్ట్ కాళేశ్వరం పూర్తి
- పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు: ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్, మనోహరాబాద్

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత అతి స్వల్ప వ్యవధిలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసి అద్భుత విజయాలు సాధించామన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో రూ.450 కోట్లతో 59 ఎకరాల విస్తీర్ణంలో 16.5 లక్షల చదరపు అడుగుల బిల్ట్ ఏరియాలో నిర్మించిన ఐటీసీ అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ లాజిస్టిక్స్ ఫెసిలిటీని మంత్రి కేటీఆర్ ఐటీసీ లిమిటెడ్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్‌పురి సమక్షంలో సోమవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో ఇంత పెద్ద పరిశ్రమ రావడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరో రూ.350 కోట్లతో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచనుందన్నారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు కంపెనీ తయారు చేసే చిప్స్, బిస్కెట్స్ కోసం ఆలుగడ్డలు, గోధుమలు ఇక్కడే కొనాలని, దాంతో ఇక్కడి రైతులకు ఆర్థిక అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. సమాజంలో మెరుగైన విద్యా, వైద్య తదితర రంగాల్లో సహకార మందించడానికి ఐటీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎస్ఆర్ నిధులను కేటాయించాలని సూచించారు. కంపెనీ కోసం భూములు కోల్పోయిన వారిని ఆదుకునే బాధ్యత మనపై ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని తక్కువ సమయంలో పూర్తి చేసి నీటి వనరుల్లో విప్లవం సాధించామన్నారు. పరిశ్రమలకు కాళేశ్వరం ద్వారా 10 టీఎంసీల నీటిని అందిస్తున్నామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ కోసం స్పెషల్ సెజ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 68 లక్షల నుంచి మూడున్నర కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించే స్థాయికి ఎదిగామన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలు అభివృద్ధి చెందాలని, ఆ దిశగా దృష్టి పెట్టామని తెలిపారు. వంట నూనెల పంటలను ప్రోత్సహిస్తూ వచ్చే ఐదేండ్లలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయడం ద్వారా ఇతర దేశాల నుంచి వంట నూనెల దిగుమతిని తగ్గించడంపై దృష్టి సారించామన్నారు. కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ఐటీసీ పరిశ్రమ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా ఆమోదం



నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించిన భోగ శ్రావణి రాజీనామాకు సోమవారం కలెక్టర్ ఆమోదముద్ర వేశారు. అంతకు ముందు ఉదయమే రాజీనామా విషయంలో భోగ శ్రావణి నుంచి క్లారిటీ తీసుకున్న కలెక్టర్ రవి రాజీనామాను ఆమోదిస్తూ.. కొత్త చైర్మెన్ ఎన్నిక అయ్యే వరకు వైస్ చైర్మెన్‌గా ఉన్న గోలి శ్రీనివాస్‌కు తాత్కాలిక చైర్మెన్ బాధ్యతలు ఇస్తున్నట్టు అధికారక ఉత్తర్వులు జారీ చేశారు.

అప్పులకు మిత్తి కట్టలేకపోతున్నం

- బిల్లులు రావడం లేదని సర్పంచ్ ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అప్పులు తెచ్చి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టామని, వాటి బిల్లులు రాకపోవడంతో తీసుకొచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేకపోతున్నామని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట సోమవారం నందిపేట్ సర్పంచ్ సాంబారు వాణి ఆమె భర్తతో కలిసి పెట్రోల్‌పోసుకొని ఆత్మహత్యకు యత్నించారు. అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై అడ్డుకొని వారిని అధికారుల వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలో చేసిన అభివృద్ధి పనులు, పారిశుధ్య పనులకు ఎంబీ రికార్డులు చేసిన బిల్లులను ఉపసర్పంచ్ మాద రవి సంతకాలు చేయకుండా ఆపివేశారని ఆరోపించారు. బిల్లులపై సంతకాలు పెట్టకుండా వేధింపులకు గురి చేస్తు న్నాడని ఆరోపించారు. సుమారు కోటిన్నర రూపాయలు నందిపేట్ మండల అభివృద్ధికి వెచ్చించామని, బిల్లులు మంజూరు చేయడంలో సహ కరించడం లేదని సర్పంచ్ సాంబారు వాణి, తిరుపతి ఆరోపించారు. కోటి న్నరకు మిత్తితో కలిపి రూ.3 కోట్లకు పైగా అప్పు అయిందని, అప్పుల బాధ భరించలేక కలెక్టరేట్ ఎదుట ఆత్మహత్య చేసుకుందామని వచ్చినట్టు తెలిపారు.

ప్రజాపంథా నాయకున్ని పరామర్శించిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నిజామాబాద్ జిల్లా నాయకులు సురేష్‌ను సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని వారికి సూచించారు. సురేష్‌కు మంత్రి మనోధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షించారు. మంత్రి వెంట సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, సహాయ కార్యదర్శి దేవారామ్, నిమ్స్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, రమేష్ తదితరులు ఉన్నారు.

గజ్వేల్ అభివృద్ధి దేశానికే ఆదర్శం

- నేషనల్ డిఫెన్స్ అకాడమీ అధికారుల బృందం



నవతెలంగాణ -గజ్వేల్

నేషనల్ సెక్యూరిటీ అండ్ స్టేటస్టిక్ స్టడీస్ అంశంపై న్యూఢిల్లీకి చెందిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ అధికారులు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ అభివృద్ధిని పరిశీలించారు. అంతకుముందు ఆ బృందం సభ్యులకు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ స్వాగతం పలికారు. దగ్గరుండీ అభివృద్ధి పనులను వారికి వివరించారు. ఈ సందర్భంగా నేషనల్ డిఫెన్స్ అకాడమీ అధికారుల బృందం సభ్యులు మాట్లాడుతూ.. గజ్వేల్ అభివృద్ధి అబ్బురపరిచిందన్నారు. మహతి ఆడిటోరియం, సమీకృత మార్కెట్, ప్రభుత్వ ఆస్పత్రి, హెర్బల్ పార్క్, అర్బన్ పార్క్, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించడం, విద్యార్థుల కోసం అతిపెద్ద ఎడ్యుకేషన్ హబ్ నిర్మించడం గొప్ప విషయమని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా నిర్మించారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గమైన గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది దేశానికి దిక్సూచిగా నిలబడిందన్నారు. ముందస్తు ప్రణాళికతో వెళ్లడంతో ఇలాంటి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం గజ్వేల్ సమీకృత భవనంలో సమీక్షించారు. వారి వెంట గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ ఉన్నారు.

పలు నోటిఫికేషన్ల రాతపరీక్షల తేదీలు ఖరారు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వివిధ నోటిఫికేషన్ల రాతపరీక్షల నిర్వహణ తేదీలను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఖరారు చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 148 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్ష (సీబీఆర్‌టీ) విధానంలో ఏప్రిల్ 25న పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. 18 డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ కోసం సీబీఆర్ విధానంలో మే ఏడో తేదీన పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. 247 ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్ల నియామకం కోసం ఓఎంఆర్ విధానంలో మే 13న రాతపరీక్ష ఉంటుందని వివరించారు. 128 ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల భర్తీ కోసం సీబీఆర్‌టీ విధానంలో మే 17న పరీక్ష ఉంటుందని తెలిపారు. 71 లైబ్రరియన్ పోస్టుల భర్తీ కోసం మే 17న పరీక్షను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆయా పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

గుడిసెవాసుల పోరాటానికి అండగా ఉంటాం

ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య



నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన నిరుపేదల పోరాటానికి సీపీఐ(ఎం) అండగా ఉంటుందని ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్. వీరయ్య తెలిపారు. గుడిసె వాసుల పోరాటానికి మద్దతు తెలుపుతూ సోమవారం ఆ ప్రాంతాన్ని సందర్శించిన వీరయ్య వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఇక్కడి భూమి ఏ భూస్వామికి చెందినది కాదని, 40 ఏండ్లుగా కాస్తు కబ్జాలో లేరని 2022 జూన్‌లో ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ తీర్పు ఇచ్చినా భూస్వాముల ఆగడాలు ఎక్కువయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే గుడిసె వాసుల కమిటీలపై, తమ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి బెదిరిస్తున్నారని అన్నారు. సర్వే నెంబర్-109లో 20 ఏండ్లుగా పార్టీ అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిందని, భూస్వాములను తరిమికొట్టైనా ఈ భూమి మీదకు రాకుండా ఐక్యంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా జక్కులుద్దిలో గుడిసెలేసుకున్న వారిపై తెల్లవారుజామున 3 గంటలకు దాడి చేశారని, గర్భిణులను సైతం కొట్టారని, అయినా అన్ని దాడులను ఎదుర్కొంటూ గుడిసె వాసులు పోరాడుతున్నారని, వారి పోరాటానికి సీపీఐ(ఎం) అండగా ఉందని గుర్తుచేశారు. పస్రాలో పోరాటానికి రాష్ట్ర ప్రజా సంఘాల ఐక్యవేదిక అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో 60 కేంద్రాల్లో పేదలు ఇండస్థలాల కోసం పోరాటం నిర్వహిస్తున్నారని, వారందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీ మేరకు అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గానీ, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు గానీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుడిసె వాసులకు పట్టాలు వచ్చేవరకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి, వ్యకాస రాష్ట్ర నాయకులు బి రెడ్డి సాంబశివ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు, తీగల ఆదిరెడ్డి, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 2 నుంచి 12వ వరకు సమతా కుంభ్- 2023

- ప్రత్యేక ఆహ్వానం అంటూ ఏమీ లేదు
- రాజకీయ నాయకులు పరస్పర దూషణలకు ప్రాధాన్యం : చిన్న జీయర్ స్వామి


మాట్లాడుతున్న చిన్న జీయర్ స్వామి

నవతెలంగాణ-శంషాబాద్

ఫిబ్రవరి రెండో తేదీ నుంచి 12వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని సమతా మూర్తి కేంద్రంలో త్రిదండి రామానుజాచార్యుల విగ్రహావిష్కరణ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా సమతా కుంభ్ - 2023 ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని త్రిదండి చిన్న జీయర్ స్వామి తెలిపారు. ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న సమతా కుంభ్ -2023 కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సోమవారం సమతా మూర్తి కేంద్రంలో ఆయన వివరించారు. సమతా కుంభ్ పది రోజులపాటు కొనసాగుతుందని, ఆగమన శాస్త్ర పద్ధతి ప్రకారం ఐదారు వేల మంది రుత్విక్‌లతో హెూమ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. 108 దివ్య దేశాల నిత్య హెూమాల కార్యక్రమానికి వచ్చే ప్రజలకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. ప్రథమ వార్షికోత్సవానికి ప్రత్యేకంగా ఎవర్ని ఆహ్వానించడం లేదని, అందరికీ సాధారణ ఇన్విటేషన్ పంపించినట్టు తెలిపారు. సామూహికంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా ఆయన రాజకీయాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక రాజకీయ పార్టీ ఒక్కొక్క సిద్ధాంతంతో ప్రజల ముందుకు వచ్చి పరిపాలన సాగించడం సాధారణంగా వస్తుందని చిన్న జీయర్ స్వామి అన్నారు. రాజకీయాలు చేయడమే పరిపాటుగా మారిన నాయకులు ఒకరిపై ఒకరు నిందలు, దూషణలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దాంతో ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల అవసరం ఉన్న సమయంలో రాజకీయాలు మాట్లాడి, ఆ తర్వాత అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవడం కోసం పరస్పరం సహకరించుకోవడం వల్ల మంచి జరుగుతుందన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితులు ఆ విధంగా కానరావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

మతోన్మాదాన్ని వ్యతిరేకించినందుకే గాంధీ హత్య : అజీజ్‌పాషా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మతోన్మాదాన్ని వ్యతిరేకించినందుకే అత్యంత దుర్మార్గంగామహాత్మాగాంధీని మతోన్మాదులు హత్యచేశారని సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ అజీజ్‌పాషా చెప్పారు.సోమవారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో గాంధీ వర్ధంతి సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, పశ్య పద్మ, ఇటి.నర్సింహలతో కలిసి అజీజ్‌పాషా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జీవిత కాలం మతోన్మాదానికి వ్యతిరేకంగా నిలబడ్డారన్నారు. ఆయన మీద ఢిల్లీ బిర్లాహౌజ్‌లో హత్యా యత్నం జరిగిందనీ, హత్యకు పాల్పడిన వ్యక్తిని ఆరెస్టు చేయకుండా ఆపిన మహనీయుడు గాంధీ అని గుర్తుచేశారు. గాంధీ వర్ధంతి రోజున సీపీఐ జాతీయ సమితి లౌకికవాద పరిరక్షణ దినంగా పాటించాలని పిలుపునిచ్చిందన్నారు. దేశంలో మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తుల ఆగడాలు పెరిగిపోయాయనీ, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారని తెలిపారు.

కేబుల్ ఆపరేటర్ల సమస్యపై సీఎం దృష్టికి తీసుకెళ్తాం..

ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- రాష్ట్ర మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-అడిక్‌మెట్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేబుల్ ఆపరేటర్‌ల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా న్యూటారిఫ్ ఆర్డర్ 3ను వ్యతిరేకిస్తూ సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద రాష్ట్ర మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ధర్నాకు హాజరైన మంత్రి మాట్లాడుతూ.. కేబుల్ రంగంలో పంపిణీదారుల దాష్టీకాన్ని నిలువరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేసిన చరిత్ర కేబుల్ ఆపరేటర్ వ్యవస్థదన్నారు. కేబుల్ ఆపరేటర్ వ్యవస్థ దేశంలో ఒక గొప్ప మార్పు తీసుకొచ్చిందని తెలిపారు. కస్టమర్‌లపై కేబుల్ టీవీ వినోదపు భారం మునుపటి కంటే తగ్గే విధంగా కొత్త టారిఫ్ ఆర్డర్‌ను ప్రజల ముందుకు తీసుకొచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను మోడీ ప్రభుత్వం ప్రయివేటుపరం చేస్తున్నదన్నారు. ట్రాయ్ అసంబద్ధ విధానాలతో ధరలను పెంచుతున్నారన్నారు. కేబుల్ ఆపరేటర్లకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీ ఫైబర్ ప్రాజెక్టులో కేబుల్ ఆపరేటర్లకు భాగస్వామ్యం కల్పించి గ్రామాల్లో చివరి ఇంటి వరకు సేవలను అందించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 25 వేల మందికి పైగా ఉన్న కేబుల్ ఆపరేటర్ కుటుంబాలను ఆదుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ సంక్షేమ సంఘం కన్వీనర్ పామ్మి సురేష్, సుభాష్ రెడ్డి, కిషోర్, కోటి, ఉపేందర్, అంజిరెడ్డి, రమేష్, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి అటవీ కాలేజీ ప్రొఫెసర్ల ఇంటర్వ్యూ

- వెబ్‌సైట్‌లో ఎంపికైన అభ్యర్థుల జాబితా : టీఎస్‌పీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ములుగులోని అటవీ కాలేజీ, పరిశోధన కేంద్రంలో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఇంటర్వ్యూల ప్రక్రియ వచ్చేనెల ఆరు నుంచి ఎనిమిదో తేదీ వరకు నిర్వహించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. అందుకోసం ఎంపికైన అభ్యర్థుల వివరాల జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరిచామని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి షెడ్యూల్‌తోపాటు ఇంటర్వ్యూల కోసం ఎంపికైన అభ్యర్థుల వివరాల కోసం https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

బాపుఘాట్‌లో గవర్నర్ నివాళులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం హదరాబాద్‌లోని బాపూఘాట్‌లో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వలసవాద బ్రిటిష్ పాలకుల నుంచి అహింస, సత్యాగ్రహల ద్వారా గాంధీనీ స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టారన్నారు. అనంతరం గవర్నర్ తో పాటు ఇతరులు అతిథులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

గాంధీని హత్య చేయడం నీచమైన చర్య

- అసెంబ్లీలో గాంధీ విగ్రహానికి స్పీకర్, మండలి చైర్మెన్ ఘన నివాళి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహాత్మాగాంధీ మత సామరస్యం కోసం పోరాటం చేశారనీ, ఆయన్ను హత్య చేయడం నీచమైన చర్య అని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద మండలి చైర్మెన్‌తో కలిసి పోచారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు గంగాధర్‌గౌడ్, ఫరూక్‌హుస్సేన్, బండ ప్రకాశ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి నరసింహాచార్యులు ఉన్నారు.

బదిలీల దరఖాస్తు గడువు రేపటివరకు పొడిగింపు

- 56,977 దరఖాస్తుల స్వీకరణ
- పరిశీలకుల నియామకం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే గడువును ప్రభుత్వం వచ్చేనెల ఒకటో తేదీ వరకు పొడిగించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ)లు, జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవో) ఉపాధ్యాయుల బదిలీల కోసం దరఖాస్తులను వచ్చేనెల ఒకటో తేదీ వరకుయ స్వీకరించాలని ఆదేశించారు. గతంలో దరఖాస్తు చేసిన ఉపాధ్యాయులకు సవరణ చేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్టు వివరించారు. ఆర్జేడీలు, డీఈవోలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకే పాఠశాలలో ఎనిమిదేండ్ల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయులు, ఐదేండ్లు పూర్తి చేసిన ప్రధానోపాధ్యాయులు (హెచ్‌ఎం) తప్పనిసరిగా బదిలీ కానున్న విషయం తెలిసిందే. అయితే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల కౌన్సెలింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఉన్నతాధికారులను పరిశీలకులుగా నియమించామని తెలిపారు. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్‌కు ఎం రాధారెడ్డి, హైదరాబాద్, మెదక్, సంగారెడ్డికి ఎ కృష్ణారావు, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, ఖమ్మంకు సిహెచ్ రమణకుమార్, నిజామాబాద్, కామారెడ్డికి జి ఉషారాణి, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జనగామకు ఎస్ విజయలక్ష్మి బాయి, ఆదిలాబాద్, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్‌కు ఎస్ శ్రీనివాసాచారి, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాలకు పి రాజీవ్, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, కరీంనగర్‌కు ఎం సోమిరెడ్డి, ములుగు, భూపాలపల్లికి పి మదన్‌మోహన్, మహబూబ్‌నగర్, నారాయణపేటకు బి వెంకట నర్సమ్మ, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాలకు ఎ ఉషారాణిని నియమించామని వివరించారు.ఉపాధ్యాయ బదిలీల కోసం సోమవారం నాటికి 56,977 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

క్రీడారంగానికి అధిక నిధులు కేటాయించాలి

- శాట్స్ చైర్మెన్‌కు డీవైఎఫ్‌ఐ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో క్రీడా రంగానికి అధిక నిధులు కేటాయించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌ఐ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్) చైర్మెన్ ఈడిగ ఆంజనేయులుగౌడ్‌ను సోమవారం డీవైఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జావీద్ కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో అధిక నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం క్రీడాకారుల పట్ల కుల, మత, ప్రాంతం వివక్ష చూపుతున్నదని విమర్శించారు. ఖేలో ఇండియా పేరుతో వేల కోట్ల రూపాయలు గుజరాత్, బీజేపీ పాలిత రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తూ, వేరే రాష్ట్రాలపైన వివక్ష చూపుతున్నదని పేర్కొన్నారు. రాష్టంలో యువతను ప్రోత్సహించి క్రీడాకారులుగా తయారు చేస్తామని ఆంజనేయులుగౌడ్ హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం డీవైఎఫ్‌ఐ హైదరాబాద్ జిల్లా క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శ్రీమాన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4 దరఖాస్తు గడువు 3 వరకు పొడిగింపు

- రికార్డు స్థాయిలో 8.47 లక్షల దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-4 పోస్టులకు సంబంధించి దరఖాస్తుల గడువును వచ్చేనెల మూడో తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) పొడిగించింది. షెడ్యూల్ ప్రకారం దరఖాస్తు గడువు సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగియనున్న విషయం తెలిసిందే. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు వచ్చేనెల మూడో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు పొడిగించామని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు రికార్డుస్థాయిలో 8,47,277 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. సోమవారం 34,247, ఆదివారం 49,893 దరఖాస్తులను అభ్యర్థులు సమర్పించారని పేర్కొన్నారు. 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీకి గతనెల 30న నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన విషయం విదితమే. ఇతర వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపీపీ, సర్పంచ్, మాజీ సర్పంచ్, ఇతర సీనియర్ నాయకులు, యువజన నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం హైదరాబాద్‌లో మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. సీఎం కేసీఆర్ విధానాలు నచ్చి పార్టీలో చేరుతున్నామనీ, దేశానికి కేసీఆర్ నాయకత్వం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో గీసుకొండ వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్, రాంపూర్ సర్పంచ్ గాజర్ల గోపి, మచ్చాపూర్ మాజీ సర్పంచ్ నమిండ్ల మానస, సీనియర్ కాంగ్రెస్ నాయకులున్నారు.

లేని ఆత్మహత్యలున్నట్టు చిత్రీకరణ

- పరస్పర భిన్నంగా కేంద్రమంత్రి, బండి సంజయ్ వ్యాఖ్యలు
- ఎన్‌సీఆర్‌బీ లెక్కలు వక్రీకరణ : ఎమ్మెల్సీ పల్లా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లేని రైతు ఆత్మహత్యలున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చిత్రీకరిస్తున్నారని రైతు బంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. సాక్షాత్తూ కేంద్ర మంత్రి తోమర్ రైతు ఆత్మహత్యలు తగ్గాయని చెబుతుంటే,, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పెరిగాయని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డు లెక్కలను కూడా వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2014 నుంచి, రాష్ట్రంలో 400 శాతం ఆత్మహత్యలు తగ్గాయని చెప్పారు. వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ అని నిటిఅయోగ్, ఇండియా టుడే నివేదికలు స్పష్టం చేశాయని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఆత్మహత్యలను ప్రోత్సహించేలా మాట్లాడొద్దని బీజేపీ నేతలకు హితవు పలికారు. బడ్జెట్ సమావేశాలు కచ్చితంగా జరుగుతాయనీ, నిబంధనల ప్రకారమే బడ్జెట్ ప్రవేశపెడతామని స్పష్టం చేశారు.

బీజేపీకి లొంగిన మాయావతి

తన అక్రమ సంపాదనపై విచారణ జరుగుతుందని భయపడిన మాయావతి యూపీలో కాన్షీరాం సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి బీజేపీ లొంగిపోయారనే బీయస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ వ్యవహార శైలి ఉందని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు విమర్శించారు. విద్యావ్యవస్థను బాగు చేయాలని పదవినిస్తే రాజకీయం కోసం వాడుకున్న ప్రవీణ్ నిధులను దుర్వినియోగం చేసి స్వేరో వ్యవస్థను సృష్టించి భవిష్యత్ రాజకీయాల కోసం డబ్బులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రవీణ్ కుమార్ ఎవరికి వత్తాసు పలికారనే విషయం అందరికీ తెలుసన్నారు. దళితుల అభ్యున్నతి కోసం పని చేస్తున్న సీఎం కేసీఆర్‌ను విమర్శించే హక్కు ఆయనకు లేదన్నారు.ప్రభుత్వ విప్ ఎం.ఎస్.ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రతిపక్షాల మాదిరిగానే రాష్ట్ర గవర్నర్ కూడా నిరాధార ఆరోపణలు చేస్తున్నారనీ, రాజకీయాలు చేయాలనుకుంటే సొంత రాష్ట్రానికి వెళ్లి చేసుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్సీ వి.గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, కనీసం బీజేపీ తన చివరి బడ్జెట్ లోనైనా సరే బీసీలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

గాంధీజీ హత్య నేటి తరానికి తెలియాలి

- ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జాతిపిత మహాత్మా గాంధీ హత్య ఉదంతంపై వాస్తవాలు నేటి తరానికి తెలియాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మహాత్మా గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా మంత్రుల నివాస ప్రాంగణంలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన గాంధీజీకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ హంతకుడు నాథూరాం గాడ్సేను పొగుడుతూ బీజేపీ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ, వాస్తవ చరిత్రను వక్రీకరిస్తున్నదని అన్నారు. ఇలాంటి శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వాస్తవాలు వెల్లడి కాకుంటే చెప్పుకున్నోడిదే చరిత్ర అవు తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ హత్య తో మతోన్మాద ఉగ్రవాదానికి బీజం పడిందని అన్నారు. ఈ ఉన్మాదాన్ని యువత తుదముట్టించాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని 9 ఏండ్లు జైలు జీవితాన్ని అనుభవించిన జవహర్‌లాల్ నెహ్రూను కించపరుస్తూ బీజేపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నా రన్నారు. స్వాతంత్ర్యోద్యమంతోనే సంబంధం లేని బీజేపీ తామే గొప్ప దేశభక్తులమని చెప్పుకోవడం విచారకరమని చెప్పారు. కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, భూదాన్ యజ్ఞ సంస్థ రాష్ట్ర నాయకులు యానాల ప్రభాకర్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అక్బర్ పాల్గొన్నారు.

12 కోట్ల పనిదినాలు కల్పించండి

- 10.50 కోట్ల పనిదినాలు పూర్తి చేశాం :కేంద్రానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో రానున్న ఆర్థిక సంవత్సరానికిగానూ ఉపాధి హామీ చట్టం కింద 12 కోట్ల పనిదినాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ రోడ్ల నిర్వహణ, రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల పనుల పురోగతిపై, ఉపాధి హామీ చట్టం కింద కల్పించే పనిదినాలు, మెటీరియల్ కాంపోనెంట్ పనులు, నిధులపై సోమవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలోని మంత్రి చాంబర్‌లో సమీక్ష చేపట్టారు. అందులో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, కమిషనర్ హన్మంతరావు, ఉపాధి, హామీ చట్టం స్పెషల్ కమిషనర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...పంచాయతీరాజ్ కింద మంజూరు చేసిన సీసీ రోడ్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ రోడ్ల మరమ్మత్తుల పనులకు టెండర్లు పిలవని జిల్లాల్లో వెంటనే పిలిచే ఏర్పాట్లు చేయాలన్నారు. మొదటిసారి టెండర్ కాల్ ఫర్ చేసిన చోట్ల స్పందన లేకపోతే వెంటనే రెండోసారి పిలవాలన్నారు. ఉపాధి హామీ చట్టం కింద ఈ ఏడాది 10.5 కోట్ల పనిదినాలు పూర్తి చేశామనీ, వీటిని 12 కోట్ల పనిదినాలకు పెంచాలని కేంద్రానికి పంపిన ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు దాదాపు 800 కోట్ల రూపాయలు కేంద్రం ఇంకా విడుదల చేయలేదనీ, ముఖ్య కార్యదర్శి, అధికారులు ఢిల్లీకి వెళ్లి ఈ నిధుల విడుదల కోసం కషి చేయాలన్నారు.

పెషావర్ మసీదులో ఆత్మాహుతి దాడి

- 61 మంది మృతి, 150మందికి గాయాలు

పెషావర్ : వాయవ్య పాకిస్తాన్‌లోని పెషావర్ నగరంలో మసీదు లోపల సోమవారం ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో 61మంది మరణించగా, 150మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. మరణించిన వారిలో ఎక్కువమంది పోలీసులు, పోలీసు అధికారులే వున్నారు. దాడికి లక్ష్యంగా పెట్టుకున్న మసీదు విశాలమైన కాంపౌండ్‌లో వుంది. ఆ కాంపౌండ్‌లోనే నగర పోలీసు ప్రధాన కార్యాలయం కూడా వుంది. ఈ దాడి నేపథ్యంలో దేశమంతా అప్రమత్తతను ప్రభుత్వం ప్రకటించింది. మధ్యాహ్న ప్రార్ధనలు ముగిసిన తర్వాత ఈ దాడి జరిగింది. పేలుడు ధాటికి మసీదు గోడ మొత్తంగా, పైన కప్పు కొంత భాగం లేచిపోయాయి. అనేకమంది పోలీసులు శిధిలాల్లో చిక్కుకుపోయారని, వారిని వెలికితీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పెషావర్ పోలీసు చీఫ్ మహ్మద్ ఇజాజ్ ఖాన్ తెలిపారు. సాధారణంగా మసీదులో ఈ ప్రార్ధనలకు 300నుండి 400మంది అధికారులు హాజరవుతూ వుంటారని చెప్పారు. ఇదొక అత్యవసర పరిస్థితి అని పెషావర్‌లోని ప్రధాన ఆస్పత్రి ప్రతినిధి మహ్మద్ ఆసిం ఖాన్ వ్యాఖ్యానించారు. పెషావర్‌లోని పోలీసు ప్రధాన కార్యాలయం అత్యంత సున్నితమైన, గట్టి బందోబస్తు గల ప్రాంతాల్లో ఒకటి. ఈ కాంపౌండ్‌లో ఇంటెలిజెన్స్, తీవ్రవాద నిరోధక దళం కార్యాలయాలు వున్నాయి. పాకిస్తాన్‌కు రక్షణగా విధులను నిర్వరిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని తీవ్రవాదులు భయోత్పాతాన్ని సృష్టించాలనుకున్నారని పాక్ ప్రధాని వ్యాఖ్యానించారు. ప్రార్ధన జరుపుతున్న వారిలో రెండవ వరుస నుండి దాడి జరిగిందని, బహుశా ఆత్మాహతి దాడి అని అనుమానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇమామ్ ప్రార్ధనలు ప్రారంభించిన సెకన్లలోనే ఈ దాడి జరిగింది. వెంటనే అరుపులు, కేకలు, ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా తయారైంది.

ఇండ్ల స్థలాల సాధనకై..9న చలో హైదరాబాద్

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-కంఠేశ్వర్

పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధనకు ఫిబ్రవరి 9న జరిగే చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదలందరికీ, అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని టీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని, నేటికీ లక్షల సంఖ్యలో పేదలు ఇల్లు లేక పూరిగుడిసెలో నివాసం ఉంటున్నారని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులందరికీ అందేలా ఈ బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి స్థలం ఉన్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని లేదా నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల ఇండ్ల సమస్య పరిష్కరించలేని పక్షంలో ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వెంటనే పేదలకు అందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 9న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి పేదలందరూ పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక జిల్లా నాయకులు పెద్దివెంకట్‌రావు, నూర్జహాన్, శంకర్‌గౌడ్, వెంకటేష్, సబ్బని లత , అనిల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు దేహదారుఢ్య పరీక్షలకు మరో 90 వేల మంది క్వాలిఫై

- 15 నుంచి పీఎంటీ, పీఈటీ పరీక్షలు

నవతెలంగాణ - ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు సాగుతున్న దేహదారుఢ్య పరీక్షలకు మరో 90 వేల మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. కోర్టు ఆదేశాల మేరకు ప్రాథమిక పరీక్షా ప్రశ్నాపత్రంలో దొర్లిన తప్పులకు గానూ ఏడు మార్కులను కలిపిన కారణంగా ఇటు ఎస్సై, అటు కానిస్టేబుల్ అభ్యర్థులలో దాదాపు 90 వేల మంది ప్రిలిమినరీ పరీక్షలు పాసైనట్టు టీఎస్-ఎల్‌పీఆర్‌బీ గుర్తించింది. ఇందులో దాదాపు 65 వేల మంది వరకు కానిస్టేబుల్ అభ్యర్థులు కాగా.. 25 వేల మంది ఎస్సై అభ్యర్థులున్నట్టు బోర్డు అంచనా వేసింది. ఈ ప్రాథమిక పరీక్షలో పాసైన ఈ అభ్యర్థులకు ఫిబ్రవరి 15 నుంచి పీఎంటీ, పీఈటీ పరీక్షలను బోర్డు నిర్వహించనున్నది. దాదాపు పది రోజుల పాటు ప్రభుత్వ పని దినాల్లో ఈ పరీక్షలను పూర్తి చేయాలని బోర్డు నిర్ణయించింది. ఇందుకు అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 8వ తేదీ నుంచి టీఎస్‌ఎల్‌పీఆర్‌బీ అధికారిక వెబ్‌సైట్ నుంచి తమ పాస్‌వర్డులను ఉపయోగించి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని బోర్డు చైర్మెన్ వి. వి శ్రీనివాసరావు తెలిపారు. ప్రాథమిక పరీక్ష పాసైనవారిలో గర్భిణీ అభ్యర్థులు బోర్డు ఇచ్చిన ఆదేశాల మేరకు తమ మెడికల్ సర్టిఫికెట్లను సోమవారం రోజు దాదాపుగా సమర్పించినట్టు బోర్డు వర్గాలు తెలిపాయి. కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు గర్భిణీ అభ్యర్థులకు పీఎంటీ, పీఈటీ పరీక్షల నుంచి మినహాయింపునిచ్చిన విషయం తెలిసిందే. అయితే, తుది పరీక్షకు వీరిని అర్హులుగా చేసిన బోర్డు ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఫలితాలు వెల్లడైన నెల లోపలో వీరికి పీఎంటీ, పీఈటీ పరీక్షలను నిర్వహించనున్నది.

వచ్చే నెల మొదటి వారంలో పోడు భూములకు పట్టాలు

- మంత్రి సత్యవతి రాథోడ్




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పోడు భూములకు ఫిబ్రవరి మొదటి వారంలో పట్టాలివ్వాలనీ, అందుకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసి సిద్ధంగా ఉంచుకోవాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సోమవారం తెలిపారు. ఇప్పటికే వందశాతం సర్వేను గ్రామ సభల ద్వారా పూర్తి చేశామన్నారు. పోడు భూములకు సంబంధించి ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను ఫారెస్ట్ రైట్స్ కమిటీలు, జిల్లా స్థాయి కమిటీల ద్వారా పరిశీలించి లబ్దిదారులను గుర్తించే ప్రక్రియ గతేడాది నుంచి కొనసాగుతుందని తెలిపారు. పోడు భూములకు సంబంధించిన పత్రాలు జారీ చేసే అంశంపై జిల్లా కలెక్టర్లతో సోమవారం హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్‌నుంచి రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలతో కలసి మంత్రి సత్యవతి రాథోడ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతీ ఒక్కరికీ పోడు భూములకు పట్టాలివ్వడంతోపాటుగా అడవుల సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు. ఏ జిల్లాల్లోనైతే పోడు భూములకు అధికంగా దరఖాస్తులు అందాయో వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ, పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో స్థానిక ప్రజా ప్రతినిధులందరినీ భాగస్వాములను చేయాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అటవీ శాఖ, రెవెన్యూ సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలన్నారు. శాంతి కుమారి మాట్లాడుతూ, అన్ని స్థాయిల్లో ఈ ప్రక్రియను పూర్తిచేసుకొని పట్టా పాస్ పుస్తకాన్ని ప్రింట్ చేసి, ఫిబ్రవరి మొదటి వారానికల్లా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పీసీసీఎఫ్ డోబ్రియాల్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు తదితర అధికారులు పాల్గొన్నారు.

అదానీ గ్రూపును ప్రశ్నిస్తాం..!

- ఎల్ఐసి ఎండి కుమార్ వెల్లడి



న్యూఢిల్లీ: అదానీ గ్రూపు కంపెనీల షేర్లు భారీగా పతనం అవుతోన్న నేపథ్యంలో వాటిలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) తాజాగా స్పందించింది. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బకు అదానీ కంపెనీల షేర్ల పతనంతో ఎల్ఐసి కూడా వేల కోట్ల నష్టాలు చవి చూస్తోంది. ఈ విషయమై అదానీ గ్రూపును ప్రశ్నించే హక్కు తమకు ఉందని ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ కుమార్ రాయిటర్స్‌తో పేర్కొన్నారు. దీనిపై త్వరలోనే స్పష్టత తీసుకుంటామన్నారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలపై అదానీ గ్రూపు ఇచ్చిన స్పందనను విశ్లేషిస్తున్నామన్నారు. వచ్చే కొన్ని రోజుల్లో అదానీ గ్రూపు ప్రతినిధులతో సమావేశమై పూర్తి సమాచారం కోరుతామన్నారు. తమ సంస్థ ఆందోళన చెందుతున్న అంశాలపై అదానీ గ్రూపు నుంచి ఏ విధమైన సమాధానం వస్తుందో చూస్తామన్నారు. ఒకవేళ సరైన సమాచారం రాకుంటే మరింత స్పష్టత కోరతామని వెల్లడించారు. ప్రస్తుతం పరిస్థితులు వేగంగా మారుతున్నాయన్నారు. భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టిన సంస్థగా ఈ వ్యవహారానికి సంబంధించిన ప్రశ్నలు అడిగే హక్కు తమకు ఉందన్నారు. ప్రస్తుతం కొంత చెడు పరిణామాలు చోటు చేసుకుంటున్నప్పటికీ.. తాము దీర్ఘకాల దృష్టితో వ్యవహరిస్తామన్నారు. కాగా తమ మొత్తం రూ.41.66 లక్షల కోట్ల ఆస్తుల్లో 0.975 శాతం మాత్రమే అదానీ గ్రూపులో పెట్టుబడులుగా పెట్టినట్లు ఎల్ఐసి మరో ప్రకటనలో తెలిపింది. అదానీ గ్రూపులో 2022 డిసెంబర్ 31 నాటికి వివిధ దశల్లో మొత్తంగా ఈక్విటీ, రుణాల రూపంలో రూ.35,917.31 కోట్లు పెట్టుబడి చేయగా.. జనవరి 27 నాటికి మార్కెట్ విలువ ప్రకారం రూ.56,142 కోట్ల విలువ ఉందని పేర్కొంది.

మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ ఆకర్షణీయ ఫలితాలు

- మెకానికల్ విభాగం ఉత్తమ ప్రదర్శన

MOLD-TEK
Technologies Limited

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, డిజైనింగ్ సేవల్లో ఉన్న మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సివిల్, మెకానికల్ విభాగాల ప్రధాన మద్దతుతో 452.5 శాతం వద్ధితో రూ.9.2 కోట్ల నికర లాభాలు సాధించింది. అంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.1.67 కోట్ల లాభాలను నమోదు చేసింది. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ టర్నోవర్ 71 శాతం అధికమై రూ.40.7 కోట్లుగా ఉంది. ఏప్రిల్-డిసెంబర్ కాలంలో రూ.104 కోట్ల టర్నోవర్‌తో రూ.19 కోట్ల నికరలాభం సాధించింది. సివిల్, మెకానికల్ విభాగాలు రెండూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచాయని మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ సిఎండి జె.లక్ష్మణ రావు తెలిపారు. 'మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన కంపెనీల మోడళ్లకు 3డి, 2డి, రోబోటిక్స్ సేవలను అందిస్తోంది. ఇటువంటి సర్వీసులను ఆఫర్ చేస్తున్న అతికొద్ది భారతీయ కంపెనీల్లో మోల్డ్‌టెక్ ఒకటి. యూరప్, ఉత్తర అమెరికాలోని ఆటోమొబైల్ కంపెనీలకు అనుభవం కలిగిన డిజైన్ హౌస్‌గా ఈ ప్రస్థానం సహాయకారిగా ఉంది. రాబోయే రోజుల్లో ఆటోమొబైల్ సంస్థల నుంచి డిజైన్ సేవల కోసం పెద్ద ఎత్తున డిమాండ్ ఉండబోతోంది. యూరప్, మెక్సికో నుంచి ఆర్డర్లు వెల్లువెత్తుతున్నాయి. ఇవిలపై ఇప్పుడు దష్టిసారించాం. అక్కడి మార్కెట్లో విస్తరణ కోసం కనెక్షన్ డిజైన్, స్ట్రక్చరల్ డిజైనింగ్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ రంగ కంపెనీలను కొనుగోలు చేస్తాం. ఇవి కంపెనీలతో ఉన్న భాగస్వామ్యం మెకానికల్ విభాగం వద్ధికి దోహదం చేసింది. ఆర్డర్ బుక్ ఎన్నో రెట్లు పెరిగింది. రానున్న త్రైమాసికాల్లో ఈ వృద్ధి కొనసాగుతుంది' అని లక్ష్మణ రావు ధీమా వ్యక్తం చేశారు.

కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన

- సీఎస్ శాంతి కుమారి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమలో భాగంగా ఇప్పటి వరకు 507 గ్రామ పంచాయితీలు, 205 మున్సిపల్ వార్డుల్లో కంటి వెలుగు శిబిరాలు పూర్తి చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. 12.29 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 2,94,462 మందికి రీడింగ్ గ్లాసులను అందచేయడంతోపాటు 2,05,334 మందికి కొత్తగా కండ్లద్దాల తయారీకి ప్రతిపాదనలు అందాయని చెప్పారు. సోమవారం హైదరాబాద్ బీఆర్‌కే భవన్ నుంచి జిల్లా కలెక్టర్లతో కంటి వెలుగు, ఉపాధ్యాయుల బదిలీలు, మన ఊరు-మన బడి, ఆయిల్ పామ్, కొత్తగా ప్రారంభించిన కలెక్టరేట్లలో కార్యాలయాల నిర్వహణ తదితర అంశాలపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

రాష్ట్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తుండడం పట్ల జిల్లా కలెక్టర్లను సీఎస్ అభినందించారు. కంటి వెలుగులో ప్రతి రోజూ సుమారుగా 2 లక్షల మందికి పరీక్ష చేసి, 50 వేల కండ్లద్దాలను ఉచితంగా అందించామని వెల్లడించారు. కంటి వెలుగు క్యాంపులలో నిర్వహించే పరీక్షల వివరాలను మెడికల్ రికార్డులలో ఏ విధమైన పొరపాట్లు లేకుండా నింపాలని సూచించారు.

అత్యంత పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలను చేపట్టాలి

సుదీర్ఘ కాలం తర్వాత చేపట్టే ఉపాధ్యాయ బదిలీలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో పూర్తి చేయాలని శాంతి కుమారి స్పష్టం చేశారు. ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు చేపట్టిన ఈ బదిలీల ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. పూర్తిగా ఆన్‌లైన్ విధానం ద్వారా జరిపే ఈ బదిలీల ప్రక్రియపై ఉపాధ్యాయుల నుంచి అందే ఫిర్యాదులు, దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా గ్రీవియన్స్ రిడ్రెసల్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ఇప్పటివరకు 53 వేల దారఖాస్తులు అందాయనీ, ఇవి 75 వేల వరకు చేరే అవకాశం ఉందని తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ప్రతి రోజూ జిల్లా విద్యా శాఖాధికారులతో సమీక్షించాలని సీఎస్ కోరారు.

ఫిబ్రవరి 1 నుంచి మన ఊరు-మన బడి ప్రారంభోత్సవాలు

రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివద్ధి, బోధనేతర పరికరాల ఏర్పాటు తదితర సదుపాయాలు, మౌలిక సదుపాయాల కల్పనపై చేపట్టిన మన ఊరు - మనబడి కార్యక్రమంలో భాగంగా పూర్తయిన పాఠశాలలను ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి ప్రారంభించాలని ఆదేశించారు. ఈ మన ఊరు - మన బడి కార్యక్రమం ప్రారంభోత్సవాలు పండుగ వాతావరణంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పేరెంట్స్ లను పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో అగ్రగామిగా తెలంగాణ

ఆయిల్ పామ్ ప్లాంటేషన్ భాగంగా ప్రస్తుత సంవత్సరం రాష్ట్రంలో ఇప్పటి వరకు 57 వేల ఎకరాలలో ప్లాంటేషన్ ను చేపట్టడం ద్వారా దేశంలోనే ముందంజలో ఉన్నామని సీఎస్ వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటికే 57 వేల ఎకరాలలో ప్లాంటేషన్ పూర్తికాగా మరో 60 వేల ఎకరాలలో ప్లాంటేషన్ జరుగుతోందనీ, మార్చి నాటికి మొత్తం లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్లను ఆదేశించారు.

అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తరలించాలి

రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించుకున్న 17 నూతన సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ లకు వారంలోగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తరలించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, విద్యా శాఖ కమీషనర్ దేవసేన, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం.రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్వేతా మహంతి, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఉద్యానవన శాఖ ఇంచార్జ్ కమీషనర్ హనుమంత రావు, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.